G.S.P (C) 1301—5-1-1963—709

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
OFFICIAL REPORT

Twenty-third day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 30th June, 1962.

The House met at Half Past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

COLLECTION OF ARREARS OF LAND REVENUE IN VISAKHAPATNAM DISTRICT

221—

*122 (H) Q.—*Sri K. Govinda Rao* (Anakapalli) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether the Government received any memorandum by the Members of the State Legislature coming from Visakhapatnam district expressing concern over the forcible collection of all arrears of land revenue, etc., at one stroke in Visakhapatnam district , and

(*b*) if so, what steps do the Government propose to take in this regard ?

The Minister for Revenue (*Sri N. Ramachandra Reddy*) :—

(*a*) Yes, Sir.

(*b*) Orders were already issued postponing till the end of November 1962, collection of land revenue arrears and loan arrears due to be collected in F. 1371 in respect of such lands as are affected by drought conditions in F. 1371 and for which remission of wet assessment or water rate was granted.

శ్రీ పి వి రమణ (చయ్యేరు) —ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లు మెట్టప్రాంతానికి వర్తిస్తాయా; లేక పల్లపుప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి —మెట్టప్రాంతాలకు వర్తించదని చెప్పాను

శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ) —అనంతపురంజిల్లాలో నానియోజకవర్గంలో అయిదుసంవత్సరాల కరువు కారణంగా land assessment collection postpone చేశామని అన్నారు నిన్నటిదినం ఎర్రకొండనుంచి రివెన్యూబోర్డుకు తంతులు ఇచ్చారు ఎక్కువ pressure చేసి collections చేస్తున్నారని

"Village Officers—Oppressing Ryots—Collecting four years Land Cess and Commercial Taxes—five continuous famine years—no grain—no money—Dry—Postponement till harvest season and collection in two instalments—mahazar posted"

Collection stop చేసినట్లు మంత్రిగారు కలెక్టరుకు ఉత్తర్వులు ఇచ్చారా, లేక వసూలుచేస్తున్నారా? సమాధానము చెబుతారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి .—ఇక్కడ ప్రశ్నకు గౌరవసభ్యులు అడిగినదానికి సంబంధంలేదు అయినా సమాధానంచెబుతాను అనంతపురంజిల్లాలో కొన్నిగ్రామాలుమాత్రమే affect అయినాయని ఇదివరకు స్టేటుమెంటు ఇచ్చాను ఆగ్రామాలుకాక మిగతావి సుమారు 6,900 ఉన్నాయి

Out of 900 villages or so, I do not remember exactly the figure, about 800 villages are affected and in those affected villages collections are not being made. In the rest of the villages collections are being made.

శ్రీ కె. గోవిందరావు —రాయలసీమలో రిమిషన్ మెట్టప్రాంతాలకుకూడా వర్తింపచేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఆదేరకంగా విశాఖపట్టణంజిల్లా కలెక్టరునుంచి కూడా ప్రపోజల్ వచ్చింది కనుక ఆలోచిస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—విశాఖపట్టణం జిల్లాలోని పరిస్థితులకు అనంతపురం జిల్లాలోని పరిస్థితులకు భేదం ఉంది. విశాఖపట్టణం జిల్లా కలెక్టరు dry lands కు కూడా రిమిషన్ ఉండాలని మొదట రికమెండేషన్ చేయలేదు. దానివిబట్టి dry lands కు రిమిషన్ విషయం మొదట ఆలోచనచేయలేదు ఈమధ్య మరల dry lands విషయం ఆలోచించాలని బోర్డుకు ప్రపోజల్ పంపారు అది ఆలోచనలో ఉన్నది. That is under consideration.

శ్రీ జి. దావనయ్య: (నిడుమోలు) .—సాధారణముగా మెట్టప్రాంతాలకంటె మాగాణిప్రాంతాలు ఎక్కువ ఫలితాన్ని ఇస్తాయి. ఎక్కువ ఫలితాన్ని ఇచ్చేవాటికి రిమిషన్ ఇచ్చి ఏమీ ఎండనివాటికి వసూలు చేయడం న్యాయమా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—పరిస్థితులనుబట్టి ఉంటుంది. నీటిసప్లై, వర్షాభావం నీటున్నిటిబట్టి ఉంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) —మెట్ట ప్రాంతాలకు రెమిషన్ ఇచ్చేటప్పుడు కూడా ప్రభుత్వం మెట్ట ప్రాంతాలలో విశాఖపట్నంజిల్లాలో commercial crops వున్నాయనే అభిప్రాయంలో వున్నారేమో, మామెట్టప్రాంతాలలో commercial crops అంటే గంటెలు, రాగులు, జొన్నలు, వంటివి తప్ప ఏమీ ఉండవు. వారికి తిండికి ఏవిధంగాను ఆధారంలేదు. చెరువులో నీరులేదు. మూడునాలుగు సంవత్సరాలలో వర్షాభావం ఉంది. అక్కడ కూడా ప్రత్యేకంగా రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. అది ఏమైనా ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి —ప్రభుత్వానికి తెలుసు ఏఏప్రాంతాలలో ఏపంటలు పండుతున్నాయో ఎంతవర్షంవస్తుందో. ప్రభుత్వానికి రిపోర్టులు వస్తున్నాయి. వాటిని అనుసరించే మాగాణిప్రాంతాలకు రెమిషన్ ఇవ్వడం జరిగింది. మొదటిరిపోర్టు ప్రకారం మెట్టప్రాంతాలకు drought conditions వున్నాయని లేనందువల్ల రెమిషన్ ఇవ్వలేదు. Subsequent గా కలెక్టరునుంచి రిపోర్టువచ్చింది.

It is under examination of the Government and Government will take sympathetic attitude and do the needful.

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) — రెమిషన్ ఇచ్చేందుకు ఇంతకుపూర్వం ఎప్పుడో నిర్ణయించిన రూల్సు ఉన్నాయి. రెండు అణాలలోపు పంటవుంటే రెమిషన్ఇవ్వరు. ప్రత్యేకమైన ఆర్డర్సు గవర్నమెంటు పంపితేనే ఇస్తున్నారు. ఇప్పటిపరిస్థితులకు అనుగుణంగా రూల్సు మార్చడానికి పూనుకుంటారా ?

That is too a general question, Sir ; but even then in the case of Vizag district, Government issued orders that wherever the crop is four annas and less full remission be given and wherever the crop is below six annas half remission be given.

శ్రీ కె. గోవిందరావు —విశాఖపట్నం జిల్లాలో మెట్టతాలూకాలకు సంబంధించి ఆలోచిస్తున్నాం అన్నారు. సంతోషము. రాయలసీమలోనేకాకుండా సర్కారుజిల్లాల్లో కొన్ని మెట్టతాలూకాల్లోకూడా రెమిషన్ ఇవ్వడం జరిగింది అని తమదృష్టికి తెస్తున్నాను. అందుచేత విశాఖపట్నం మెట్టతాలూకాల విషయం sympathetic గా consider చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి — అదేమనవిచేసాను. Wherever the Collector's reports are favourable, Government will proceed on those reports.

LOANS FOR PURCHASING OF BULLS AND CARTS IN VIJAYANAGARAM TALUQ

222—

*236 Q.—*Sri G. Suryanarayana (Ramathirtham)* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) the number of persons to whom loans have been sanctioned for purchasing bulls and carts in Vijayanagaram taluq during 1960-61 ;

(*b*) the number of applications received from the ryots :

(*c*) the number of applications pending ; and

(*d*) the total amount of loan sanctioned in the said taluq ?

Sri N. Ramachandra Reddy :—

(*a*) 128 (One hundred and twenty eight)

(*b*) 1,126 (One thousand and one hundred twenty six).

(*c*) 509 (Five hundred and nine).

(*d*) 1,04,000 (One lakh and four thousand only)

(ఎ) 128, (బి) 1,126, (సి) 509, (డి) లక్షానాలుగువేలు

శ్రీ జి సూర్యనారాయణ —విజయనగరం తాలూకాలో మూడు సంవత్సరాలనుంచి పంటలుపోయాయి పశువులను అమ్మివేసికూడా రైతులు శిస్తులను కట్టారు సరియైన పశువులుకూడా ఇప్పుడులేవు ఈసంవత్సర మైనా extra ఇవ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి .—ప్రతిజిల్లాకువుండే ప్రొవిజన్‌నుబట్టి distribute చేయడం జరుగుతుంది.

LAND IRRIGATED UNDER GANDIVARI TANK, MADHAVARAM

223—

*258 Q.—*Sri V. Visweswara Rao* [*Put by Sri K. Ramachandra Reddy* (*Ramannapet*)] .—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) how many acres of land were irrigated under Gandivari Tank, Madhavaram, Vijayawada taluq, Krishna district ,

(*b*) whether the Betterment Tax was levied on these lands ; and

(*c*) whether water is being supplied to the lands ?

Sri N. Ramachandra Reddy :—

(*a*) 78 acres were irrigated last year with seepage water of the tank ;

(*b*) Government have exempted the owners of the ayacut lands from the collection of betterment levy till the end of 1963 ;

(c) There is no proper supply owing to certain defects in the tank. The defects are being rectified by the Public Works Department.

శ్రీ జి బాపనయ్య —ఎంత ఆయకట్టు వుంటే చెరువుకు కూడా betterment tax వేస్తారు?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఆయకట్టునుబట్టి వుండదు ఖర్చునుబట్టి ఉంటుంది, ఈసందర్భంలో 150 ఎకరాలు చెరువుక్రింద ఉన్నట్లు సమాచారం ఉన్నది రు 150 లు per acre ఈ సందర్భంలో levy చేస్తున్నారు

శ్రీ ఎస్ వేమయ్య —డిపార్టుమెంటువారు అక్కడవున్న defects ఎప్పుడు rectify చేస్తారు? ఎప్పుడు నీటి పారుదల వసతి ఏర్పడింది?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఇంతవరకులేదు ఇప్పుడే ప్రయత్నంచేస్తున్నారు Defects rectify అయిన తర్వాతనే betterment levy వేస్తారు 1963 వరకు వసూలుచేయకూడదని ఉత్తర్వులు జారీచేయబడ్డాయి And the P.W.D. is taking necessary action for repairs of the defects.

Sri S. Vemayya :—May I know the nature of the defects, Sir.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి —తూము చాలా మిట్టపైన కట్టారు దానినుండి నీరు బయటకు పోవడంలేదు

శ్రీ కె ఎల్. నరసింహారావు (ఎల్లందు) —బెటర్‌మెంట్‌లెవీ మేజరు, మీడియం ప్రాజెక్టుల క్రింద ప్రత్యేకముగా అభివృద్ధిచెందిన భూములకు మాత్రమే వసూలు చేయబడుతుందని ఇదివరకు ఒకసారి చెప్పారు అయితే ఆంధ్రవాళ్ళు ప్రకారం 20 ఎకరాలు మైనరు ఇరిగేషను వసతులకు రిపేర్సు చేయించినప్పుడల్లా బెటర్‌మెంట్ లెవీ విధించే విధానం బాగులేదు దానిని సంస్కరిస్తారా?

Sri N. Ramachandra Reddy :—A separate question may be put.

Sri N. Sanjeeva Reddy :—It is a betterment levy. ఒక లక్ష రూపాయలను ఏస్కీము మీదనైనా ఖర్చుపెడితే ఆస్కీమువల్ల బాగుపడినభూములన్నింటి మీదపడేది బెటర్‌మెంట్‌లెవీ. Sluices బాగాలేని చెరువులు మరమ్మతులుచేస్తే, దానికి రెండులక్షలు ఖర్చయితే, ఆ చెరువుక్రింద అభివృద్ధి చెంది పంటలు బాగాపండే భూములకు అభివృద్ధిపన్ను పడుతుంది అది మనశాసనసభ పాసుచేసినచట్టం

శ్రీ జి బాపనయ్య .—ఒక లక్షరూపాయలు ఖర్చుపెట్టి ఒక ప్రాజెక్టుకడితే దానిలో సగానికి betterment tax అని ఉంది చట్టంలో. వెనుకబడిన ప్రాంతంలో మైనరు ఇరిగేషను ప్రాజెక్టులకు ఖర్చుపెడితే అక్కడ రైతులను యివ్వమంటే కష్టంగా ఉంటుంది. అందుచేత ఆ విధానం మార్చుతారా;

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ప్రాజెక్టులవల్ల బాగుపడినవారు betterment levy యివ్వకపోతే మిగిలిన వెనుకబడినవారు అట్లానే ఉంటారు అభివృద్ధిచెందినవారు ఇంకా వెనుకబడినవారికి సహాయంచేయాలి. అందుచేత అభివృద్ధిపన్ను ఉండవలసినదే. దానిని తప్పకుండా అంగీకరించాలి.

SECOND CROP CULTIVATION IN NELLORE DISTRICT

224—

*289 Q.—*Sri S. Vemayya* .—Will the hon. Minister for Revenue be pleased to state

the extent of second crop cultivation permitted in 1371 F. with the name of the irrigation source in Nellore district ?

Sri N. Ramachandra Reddy :—

Rallapadu Stage II	1,880 acres 18 cents.
Survepalli Reservoir	2,270 acres.
Kanigiri Reservoir	9,386 acres 88 cents

శ్రీ ఎస్. వేమయ్య .—అధ్యక్షా, రెండవ పంటకు నీరు యిచ్చేటప్పుడు Zones and Blocks System మీద యిస్తున్నారు ఆపద్ధతి ఎప్పుడు నిర్ణయించబడ్డది ఇప్పటిపరిస్థితులకు అనుగుణంగా వాటినిమార్చి సక్రమంగా రెండవ పంటకుయిచ్చే పద్ధతిని అవలంబించడానికి ప్రభుత్వం చర్యతీసుకుంటారా?

Sri N. Ramachandra Reddy :—

As far as this question is concerned, I have no other information now. Any way, as the hon. Member desires, I will look into the matter and see what could be done.

శ్రీ జి. బాపనయ్య —మొట్టమొదట పంట సరిగాపండని పరిస్థితిలో రెండవపంటకు నీరు యిస్తున్నారా? లేక రెండుపంటలూ బాగాపండిన ప్రాంతాలకు యిస్తున్నారా?

Sri N. Ramachandra Reddy :—

It depends on the supply and capacity of the tank.

NON-ISSUE OF RECEIPTS BY THE VILLAGE OFFICERS, VALLATUR

225—

*371 Q.—*Sri V. Visweswara Rao [Put by Sri Uppala Malsoor* (Suryapet)] :—Will the hon. Minister for Revenue be pleased to state :

whether the Government received complaints from the ryots of Vallatur, Vijayawada taluq, Krishna district, that the village officers are not giving receipts in prescribed forms and if so, the action taken thereon ?

Sri N Ramachandra Reddy —

The Collector of Krishna received a suit notice from one Sri C V Sreemannarayana Rao of Vallatur alleging that the village officers of that village were not issuing receipts in the prescribed form The matter was thoroughly enquired into, and it was found that the allegation was not correct. Except the said suit notice, no other complaint was received.

శ్రీ ఏ రామచంద్రారెడ్డి —(ఫొగిరి) అధ్యక్షా, గుంటూరులో గ్రామాధికారి శిస్తు వసూలుచేసినప్పుడు రసీదుయిచ్చే ఆచారంలేదు ఈ విషయం ప్రభుత్వంవారు అక్కడ సూచించారు కాని అమలు జరగడంలేదు. ప్రస్తుతము అమలులో పెట్టడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ఆర్డర్సు ఇచ్చారు ప్రత్యేకముగా అవసరం 1960 సంవత్సరం లోనే specified forms prescribe చేయడమైనది ప్రత్యేకంగా గ్రామములోనైనా అమలుజరుగకపోతే గౌరవసభ్యులు ప్రభుత్వదృష్టికితెస్తే తగుచర్య గైకొనడమవుతుంది

శ్రీ కె రామచంద్రారెడ్డి —గ్రామోద్యోగులు ఒక సంవత్సరమాత్రం prescribed forms లో రసీదులు యిచ్చారు ఈసంవత్సరం గత సంవత్సరం prescribed forms ను ప్రభుత్వం పంపించలేదని తెల్లకాగితాలమీద రసీదులు వ్రాస్తున్నారు వారికి prescribed forms పంపించే ఏర్పాటుచేస్తారా?

Sri N Ramachandra Reddy —

The hon Member may kindly write to me specifying the villages, etc , and then action will be taken.

శ్రీ జి రామారావు —అధ్యక్షా, వెల్లటూరు గ్రామమునసబుమీద సూటునోటీసులో ఏమని చెప్పబడింది?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి — రసీదులు యివ్వడంలేదని

శ్రీ జి రామారావు (గుడివాడ) —ఎంతమందికి రసీదులు యివ్వలేదు?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి —ప్రత్యేకముగా సంఖ్యచెప్పలేదు. రసీదులు యివ్వడంలేదని ఒకసూటు నోటీసు వస్తే కలెక్టరుగారు దర్యాప్తుచేసి రసీదులు సక్రమంగా యిస్తున్నారని రిపోర్టుపంపారు

శ్రీ పి వి రమణ —గ్రామోద్యోగులు 18వ నంబరు ఫారంలోని కాలములన్నీ నింపకుండా మొత్తంవేసి యిస్తున్నారు సక్రమంగా కాలములన్నీ నింపాలని ఆదేశాలు పంపిస్తారా?

Sri N. Ramachandra Reddy :—Orders are already there, Sir. Provisional receipts will be issued in the first instance and at the end of the Fasli year permanent receipts will be issued specifying survey number, extent of land and the amount involved.

ISSUE OF PATTAS IN DEVARAKONDA TALUQ

226—

*751 Q.—*Sri P. Parvathareddy* (*Peddavura*) :—Will the hon. Minister for Revenue be pleased to state .

(*a*) the number of Banjar ryots who had submitted applications during last year (1961) for issue of pattas in Devarakonda taluq, Nalgonda district , and

(*b*) the number of cases still pending ?

Sri N. Ramachandra Reddy :—

(*a*) 347 petitions submitted during 1961.

(*b*) Four cases are pending.

(ఎ) 347 అర్జీలు 1961లో సమర్పించబడ్డాయి.

(బి) 4 కేసులు మాత్రం విచారణలో ఉన్నాయి

శ్రీ పి పర్వతరెడ్డి :—దేవరకొండ తాలూకాలో కొన్నివేల ఎకరాలు ఈనాటికి పట్టాలుకాకుండా మిగిలి ఉన్నాయి. దరఖాస్తులు మూడు సంవత్సరాలనుండి యివ్వబడ్డాయి ప్రతిగ్రామములోను ఉన్నసమస్య అయినప్పటికీ ప్రత్యేక సిబ్బందిని రద్దుచేశారు అన్ని కేసులను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :—ప్రత్యేక సిబ్బందిని రద్దు చేసినప్పటికీ normal staff పనిచేస్తుంది. They will look after the work and assignments will be made.

శ్రీ జి. అచ్చన్న (సోంపేట) .—1961 లోవచ్చిన దరఖాస్తులలో ఎన్ని reject అయినవో సెలవిస్తారా ?

Sri N. Ramachandra Reddy :—A separate question may please be put.

శ్రీ ఎస్. వేమయ్య :—శ్రీఅచ్చన్నగారడిగిన ప్రశ్నకు భోగట్టాలేదన్నారు మంత్రిగారు 347 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎన్నింటికి పట్టాలు మంజూరైనవో ఎన్ని reject చేయబడినవో ఆసమాచారం ఉంటే బాగుంటుంది. మంత్రిగారు ఆసమాచారాన్ని తెప్పించి అందజేస్తారా?

స్పీకర్ : Information లేదన్నారు.

Sri N. Ramachandra Reddy :—All the applications have been considered and wherever they come under the rules, the lands have been assigned and if they do not come under the rules, they have been rejected.

__శ్రీ జి. లచ్చన్న__ :—పూర్తిఫారాలతో వుండాలి, వుండాయికావని నామనవి. 347 దరఖాస్తులలో 4 pending గా ఉన్నవని వ్రాయబడిన డిపార్టుమెంటు ఎన్ని reject చేశారో వ్రాయడం వుండకో ఒక భాగమవుతుంది. ఇకముందు డిపార్టుమెంటు వారు జాగ్రత్తపడాలని సరియైన స్టేట్మెంట్లు పంపాలని ఆదేశాలు ఇవ్వవలసినదిగా నామనవి.

__శ్రీ కె. రామచంద్రారెడ్డి__ :—Special staff ను ఏర్పాటుచేయడము, తిరిగి దానిని రద్దు చేయడము జరిగినదని చెప్పారు. ఇప్పుడు ఉండే normal staff కు అప్పగించామని చెప్తున్నారు. Special staff కొంతవరకు పనిచేసియున్నది. ఇది పెండింగు ఉన్నదానికంటే వస్తున్న పన్ను గనుక మరలా special staff ను నియమించి త్వరగా ఈ పని పూర్తిచేయిస్తారా?

__శ్రీ యస్. రామచంద్రారెడ్డి__ :—ప్రత్యేకముగా స్టాఫ్ ను వేసినప్పుడు ఆ పని పనిచేసేది కొన్ని జిల్లాలలో normal staff పనిచేస్తున్నారు. ప్రాముఖ్యత కలిగిన దేనికోసమునకు కొంత area dispose అయిపోతున్నది కనుక work తగ్గిపోతోంది. దానిని అనుసరించి ప్రత్యేక సిబ్బంది ఎత్తివేశాము. Normal staff చేయవచ్చును. Uncultivable area ప్రత్యేకముగా విభజించి ప్రజలకు పంపించవలసినదని కలెక్టర్లకు ఉత్తర్వులు చేయడమైనది.

__శ్రీ టి. నాగిరెడ్డి (పులివెందుల)__ :—అధ్యక్షా, Objection raise చేయడానికి, దానిపైన మీరు ruling ఇవ్వాలని కోరడానికి లేవాను. ఎప్పుడయినా ప్రశ్నలు వేసినప్పుడు అట్టి ప్రశ్నల ఉద్దేశము మంత్రిగారికి తెలిసేవుంటుంది. మంత్రులు పూర్తి information లేదని చెబితే information ను ఈ House కు ఇవ్వకుండా దాచిపెట్టడమే అవుతుంది. దానివల్ల మేము పంపించిన ప్రశ్నలకు ఉపయోగం వుండదు. పట్టాలకుగాను ఎన్ని అప్లికేషన్సు submit చేశారని ప్రశ్న వుంది. ఎన్ని cases pending లోవున్నవి అని అన్నతర్వాత ఎన్ని పట్టాలకు ఇచ్చారు అని తప్పనిసరిగా అడుగుతారుగదా. ఆ question దానికే intend చేయబడివుంటుంది. మంత్రుల దగ్గర information లేదని అంటే ఎట్లా? కాబట్టి దీనిమీద రూలింగు ఇవ్వాలని కోరుతున్నాను. తమరు రూలింగు ఇవ్వకపోతే question hour useless అవుతుంది.

__శ్రీ యస్. రామచంద్రారెడ్డి__ :—అధ్యక్షా, దీనికి ruling ఇవ్వవలసిన అవసరంలేదు. సమాధానాలు రావాలని అందరు ఒప్పుకొంటారు. నూటికి నూరుప్రశ్నలు ఇలా జరగడములేదు. ఏదైనా జరిగితే సవరించుకోడానికి అవకాశమువున్నది కాబట్టి ruling ఇవ్వవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను.

__మిస్టర్ స్పీకర్__ :—సాధ్యమైనంతవరకు Exhaustive information తో ready గా వుండాలని కోరుతున్నాను. ఎక్కడో ఒక చోట Information లేకపోవచ్చు. అటువంటప్పుడు ఇంకొక ప్రశ్న వేయవచ్చు. ఈప్రశ్న వేసినవారే అప్రశ్నను కూడ అడగవచ్చు. ఈ particular case లో information లేదని అంటున్నారు కాబట్టి ఇకమీదట Exhaustive information ను తెప్పించాలని వారిని కోరుతున్నాను.

__శ్రీ ఎ. రామచంద్రారెడ్డి__ :—బంజరు భూములకు పట్టాలు ఇవ్వవలసినదని గత 10 సంవత్సరాలనుంచి ఆర్డర్సు pass చేసినది. కాని అమలులో పెట్టలేదు. ఈరెవెన్యూమంత్రిగారి హయాములో అయినా ఈ పనిపూర్తి అవుతుందని ఆశించవచ్చునా?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి —చాలవరకు ఈపని జరిగినది ఇంకా జరుగుతున్నది.

శ్రీ జి బావనయ్య —అధ్యక్షా, ఈ జి ఒ ని issue చేసినప్పుడే డిసెంబరులో బంజరుసమస్యను తీరుస్తాము అని పేదలు అందరికి పంచిపెడతామని చెప్పారు ఆ G.O ను mandatory గా కూడ పెట్టారు ఇంతవరకు అమలుజరుగలేదు ఎక్కడి బంజరు అక్కడేవున్నది ప్లానింగు టైములో అనేక పనులు వుండడమువల్ల ఈ పనిని వారు పట్టుకొనడంలేదు Special staff వేయకపోతే ఈపని జరగదు కాబట్టి special staff ని వేసి మిగిలిన బంజరుభూమిని పంచిపెట్టడానికి ఆలోచిస్తారా?

Sri N Ramachandra Reddy :—I have already answered that question.

శ్రీ జి బావనయ్య .—అధ్యక్షా, Project areas లో ప్రాజక్టు భూములకు ఎకరానికి రు 200 లు రు 300 లు ధరకట్టి 20 సంవత్సరాలలో తీర్చుకొనేరకముగా పేదలకు ఇవ్వాలని మొట్ట మొదట సంవత్సరము survey fees అని రాళ్ల fees అని చెప్పి మొత్తము రు 30 లు కట్టించు కొన్నారు ఇది జి. ఒ లోవుంది. దానిని implement చేయలేదు దానిని implement చేస్తారా అని అడుగుతున్నాను

Sri N. Ramachandra Reddy :—I take the information, Sir. If the hon. Member writes to me, I shall see that it is done.

SEPARATE PANCHAYAT TO SRIRANGARAJAPURAM VILLAGE

227—

*21 Q.—*Sri S. Vemayya* :—Will the hon. Minister for planning be pleased to state :

(*a*) whether the Government are in receipt of the representation dated 12-12-1961 from Sri S. Vemayya, M.L.A., regarding the constitution of a separate Panchayat to Srirangarajapuram village, Kovvur taluq, Nellore district ; and

(*b*) if so, the action taken thereon ?

The Minister for Planning (Dr. M. Chenna Reddy) :—

(*a*) *and* (*b*) No, Sir. But a letter dated 17-7-1961 from the Hon'ble member enclosing a petition of the same date from the residents of Srirangarajapuram village requesting the bifurcation of that village from the Kalyakagollu Panchayat was received and the Hon'ble Member was informed in letter No. 3189-Pts. I/61-2, Planning and Local Administration, dated 14-8-1961, that the petition was transferred to the Director of Local Administration, Hyderabad for taking

necessary action in the matter. On a subsequent joint letter dated 10-8-1961 from Sri S Vemayya, M.L A. and Sri B. Sankaraiah containing the same request, the Commissioner of Panchayati Raj was asked to offer his remarks in the matter. He has not recommended the bifurcation of the Kalayakagollu Panchayat and constitution of a separate panchayat for Srirangarajapuram village which is a very small village having a population of 274 only. As the Commissioner is the competent authority to form, bifurcate or constitute panchayats under the Andhra Pradesh (Andhra Area) Village Panchayats Act, 1950, he has been informed that he may take such action as he deems fit in the matter.

(ఎ) మరియు (బి) లేదు అయితే గౌరవసభ్యులు 17 జులై 1961 న పంపిన ఉత్తరము కల్యకగొల్లు పంచాయితీనుంచి ఆ గ్రామమును విడదీయుటకు శ్రీరంగరాజపురము గ్రామవాస్తవ్యులు విన్నపించుకొన్న పత్రము అదే తారీఖుగల వినతి పత్రము ప్రభుత్వానికి చేరింది. ఈవిషయమై చర్య తీసుకొనుటకు వినతిపత్రము స్థానిక స్వపరిపాలన డైరెక్టరుగారికిపంపి ప్రభుత్వ ఉత్తరము నం 3189 ప్రణాళిక, మరియు, స్థానిక స్వపరిపాలనశాఖ ద్వారా 14 ఆగస్టు 1961 సంవత్సరమున తెలుపబడినది గౌరవ సీయులైన శ్రీ యస్ వేమయ్య, శాసనసభ ప్రజాప్రతినిధి శ్రీ బి శంకరయ్య కలిసి వ్రాసిన 10 ఆగస్టు 1961 తేదీన ఉత్తరముపై కమీషనరు పంచాయితీరాజ్యమువారి అభిప్రాయాన్ని వ్యక్తపరచవలసినదని ప్రభుత్వమువారు కోరారు 274 మంది జనసంఖ్యకలిగి అతిచిన్న గ్రామము అయిన రంగరాజపురం కలయకగొల్లు పంచాయతీ నుంచి విడలీసి ప్రత్యేక పంచాయితీ ఏర్పాటుచేయుటకు కమీషనరు పంచాయితీరాజ్యమువారు సిఫారసుచేయలేదు. 1950 ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీచట్టప్రకారం కమీషనరు పంచాయితీరాజ్యమువారు పంచాయతీ ఏర్పాటుచేయుటకు విడతీయుటకు సర్వహక్కుదారుడు అయినందువల్ల ఈవిషయమందు వారు సమర్థమని భావించిన తగుచర్య తీసుకోమని వారికి అనుమతి ఇచ్చింది

శ్రీ యస్ వేమయ్య —అధ్యక్షా, ప్రతి రివిన్యూ గ్రామానికి పంచాయితీని ఇవ్వాలనే సిద్ధాంతం అంగీకరించారు ఇక్కడ తక్కువ జనాభావున్నమాట యధార్థము చిన్నచిన్న గ్రామాలను club చేయ వందువల్ల తగాదాలు రావడము జరుగుతోంది కాబట్టి ప్రతి రివిన్యూగ్రామానికి పంచాయితీని ఏర్పాటు చేసేదానికి ప్రయత్నముచేస్తారా?

డా యమ్. చెన్నారెడ్డి —అధ్యక్షా, ఎట్టినిర్ణయము తీసుకొన్నా జనసంఖ్య సరిపోయినంతగా వుండాలి, Economic viability వుండవలసిన అవసరమువుంది ఈగ్రామజనాభా 274. 40 ఇండ్లు వున్నవి అందులో 3 ఇండ్లవారు మాత్రమే tax వేయవలసినవి. సంవత్సరానికి రు 15 లు House tax రు. 3 లు Profession tax వచ్చే ఆగ్రామానికి పంచాయితీ కావాలనడము అసమంజసముగా వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. వేమయ్య :—అసలు ప్రతి రివిన్యూ గ్రామానికి పంచాయితీ ఇవ్వాలనే సిద్ధాంతమువుందికదా.

శ్రీ యన్. సంజీవరెడ్డి :—ఆబిల్లు వచ్చినప్పుడు discuss చేయవచ్చు. ఈప్రశ్న ఈగ్రామానికి సంబంధించినంతవరకు కాబట్టి ఇది clear గానేవుంది.

శ్రీ యస్ వేమయ్య —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పినది నేను అంగీకరిస్తున్నాను ప్రతి రివిన్యూ గ్రామానికి పంచాయితీపెట్టాలని అనుకొంటున్నాముకదా. దానిని implement చేయడానికి rules ను relax చేయకూడదా?

డా యమ్. చెన్నారెడ్డి — Integrated Bill లో ఈవిషయంవుంది ఈసమావేశములో Integrated Bill వస్తుంది. కనీసము 500 జనాభావుంటేనేగాని పంచాయితీని ఇవ్వడము జరుగదు 500 జనాభావున్నంతమాత్రముచేతకూడ పంచాయితీని ఇవ్వరు. Economic viability అనేది కూడ తప్పనిసరిగా పాటించవలసివుంటుంది.

EVALUATION COMMITTEE TO REVIEW THE PLAN PROGRESS

228—

*121 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri P. Narayana Reddy* (*Vadamalpet*) .—Will the hon. Minister for Planning be pleased to state .

(*a*) whether the Evaluation Committee was appointed by the State Government to review the plan progress ,

(*b*) if so, the members on the committee , and

(*c*) the method adopted to review the progress ?

Dr. M. Chenna Reddy :—

(*a*) A State Evaluation Committee was constituted by the Government. The review of Plan Progress as such is not a function of the Committee. The Committee's main work is to scrutinise plan schemes and to evaluate the results of the schemes already implemented or are under implementation.

(*b*) The following are the members of the Evaluation Committee :—

(1) Chief Secretary and Development Commissioner, *Chairman*.

(2) Secretary, Planning and Local Administration Department, *Member*.

(3) Secretary, Finance Department, *Member*.

(4) Secretary, (Organisation and Methods) General Administration Department, *Member*.

(*c*) The details of the method are laid on the Table of the House.

(ఎ) ప్రభుత్వమువారు రాష్ట్రస్థాయిలో పరిశీలనాకమిటీని ఏర్పాటుచేసినారు ప్రణాళికాభివృద్ధిని సమీక్షచేయుట ప్రత్యేకంగా ఈకమిటీయొక్క కర్తవ్యముకాదు. ప్రణాళికా పథకాలను పరిశీలించుట ఇదివరకే ఆచరణలో పెట్టినవికాని, ప్రస్తుతం ఆచరణలో వున్నటువంటివి గాని పథకాల ఫలితాలు పరిశీలన ఈకమిటీయొక్క ముఖ్యకర్తవ్యము

(బి) ఈపరిశీలనాకమిటీలో దిగువపేర్కొన్నవారు సభ్యులు :

1. చీఫ్ సెక్రటరీ — అధ్యక్షులు
2 ప్లానింగ్, లోకల్ ఎడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ—సభ్యులు.
3 ఫైనాన్స్ సెక్రటరీ — సభ్యులు
4. జనరల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంటులో ఆర్గనైజేషన్, మరియు మెథడ్స్శాఖ సెక్రటరీ—సభ్యులు

ప్లానింగ్ డిపార్టుమెంట్ డిప్యూటి సెక్రటరీ—సెక్రటరీ

(సి) సమీక్ష వివరములు సభవారిముందుంచబడినవి

PAPER LAID THE TABLE OF THE HOUSE

The details of the method adopted by the State Evaluation Committee for Review of Plan Schemes

" Progress of schemes as such is not reviewed by the State Evaluation Committee but when a scheme under execution is taken up for evaluation its progress does come under review. The review covers the following aspects :

(*i*) whether Co-operation between different agencies is secured ,

(*ii*) whether the progress achieved is according to schedule ,

(*iii*) whether it is commensurate with the expenditure incurred ;

(*iv*) whether more staff than necessary is appointed on the scheme ;

(*v*) or whether the progress has suffered for want of adequate staff ;

(*vi*) whether supply of materials, equipment, etc., is adequate, deficient or in excess ;

(*vii*) whether supervision is adequate ;

(viii) whether there is reduction in construction costs and whether the scheme is being executed economically ,

(ix) whether the maintenance of accounts is up-to-date and efficient " and

(x) whether the objections of the scheme are likely to be fulfilled.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి .—ఈ కమిటిలో అంతా అఫిషియల్స్ కన్పిస్తున్నారు వివిధపార్టీల ప్రతినిధులు వుంటే లోపాలను చూపటానికి వీలుంటుంది కనుక వారికి స్థానం ఇచ్చేటట్లు చూస్తారా?

శ్రీ యస్ చెన్నారెడ్డి :— డిపార్టుమెంటులో జరుగుతున్నటువంటి స్కీమ్స్‌గురించి ఎడ్మినిస్ట్రేటివ్ లెవెల్‌లో చేసుకొన్న ప్రయత్నంతప్ప మరొకటికాదు డిపార్టుమెంట్స్‌లో కార్యక్రమాలు ఏవిధంగా జరుపబడుతున్నాయని పరిశీలించడటానికి అయితే నాన్ అఫిషియల్స్‌వుంటారు కాని ఇది ఎడ్మినిస్ట్రేటివ్‌పార్టు. పని ఏవిధముగా జరుగుతున్నది, ఖర్చు ఏవిధంగా జరుగుతున్నది అనేవి చూడటానికి ఇది పనిచేస్తున్నది దీనితోపాటు వేరుగా పనిచేస్తున్న ఇంటర్‌నల్ డిపార్టుమెంట్స్‌చేసిన వాటిని ఫైనల్‌గా review చేయటానికి వేసిన కమిటికాని మరొకటికాదు. దీనిలో నాన్ అఫిషియల్ సభ్యులకు అవసరంవుంటుందని కాని, ఇది ఉపయోగపడుతుందనికాని నేను అనుకోవటంలేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) .—రెవ్యూచేసినవాటిలో పొరపాట్లు కనబడిన రిపోర్టులు వున్నాయా? వుంటే వాటిని అందచేయగలరా? ఇంతవరకు ఎన్ని ప్రాజెక్టులు చూశారు?

శ్రీ యస్. చెన్నారెడ్డి —ఇప్పటికి 16 స్కీములను పరిశీలనచేశారు మూడు పర్యాయాలు కలుసుకొన్నారు రెండు మాసాలలో రిపోర్టులు పూర్తికావటానికి అవకాశం వుంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —16 స్కీములలో అన్నీ బాగున్నాయా లేక కొన్ని defective గా వున్నాయా?

శ్రీ యస్ చెన్నారెడ్డి .— రిపోర్టుపూర్తికాలేదు 2, 3 మాసాలలోపూర్తిచేసి సమర్పిస్తారు

SEPARATE PANCHAYATS FOR CHEEMALPALLI AND PORLUPALEM VILLAGES

229—

*132. Q.—*Sri China Appalanaidu* (*Parvada*) :—Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether there are any proposals with the Government to constitute a panchayat, for Cheemalpalli and Porlupalem villages separating them from Vepagunta Panchayat in Visakhapatnam taluq and district ;

(*b*) whether a representation in this regard has been made by the villagers of the above villages to the I.G. of Local Administration during February 1961, and

(*c*) if so, the action taken thereon ?

Dr M. Chenna Reddy —

(*a*) and (*b*). No, Sir.

(*c*) Does not arise.

(ఎ), (బి) లేవండి

(సి) ఉత్పన్నముకాదు

శ్రీ వి కె అప్పలనాయుడు —పార్వతీపురం, ఏజెన్సీ ప్రజలు పంపించారు. మంత్రిగారు అందలేదని అంటున్నారు మాదగ్గర ఎక్నాలెడ్జ్‌మెంట్స్ ఉన్నాయి మరి ఏమైపోయినాయి?

శ్రీ యమ్ చెన్నారెడ్డి — సర్వమూ తెలిసేలోకాని, అసిస్టెంట్ డెవలప్మెంట్ కమీషనర్ దగ్గరకాని ఉండిందేమో అని అనుకొన్నాను గౌరవసభ్యులు ఇప్పుడైనా వారు దయచేసి నాకు వ్రాసి ఇస్తే విచారణ చేయిస్తాను

Gottimanikona Project

230—

*72 Q—*Sri N. Penchalaiah* (*Kodur*).—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether investigation is completed for Gottimanikona project in Rajampet taluq, Cuddapah district ;

(*b*) the ayacut fixed under the project ; and

(*c*) the cost of the project ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy) :—

(*a*) Yes, Sir,

(*b*) 383 acres.

(*c*) Rs. 4,68,000 for works.

శ్రీ బి పచ్చన్న —ఈస్కీము ఈ ఏడాది ఎగ్జిక్యూషన్‌కు వస్తుందా?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి — ఇది పరిశీలనలో వుంది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరునుండి ఈస్కీము తయారుచేయబడి సూపరెంటెండింగ్ ఇంజనీరువద్దకుపోయింది సూపరెంటెండింగ్ ఇంజనీరునుండి మైనర్ ఇర్రిగేషన్ చీఫ్ ఇంజనీర్‌వద్దకుపోవాలి. అక్కడనుండి బోర్డుకువెళ్లి తరువాత గవర్నమెంటువద్దకు రావాలి

TANKS INVESTIGATED IN RAJAMPET TALUQ

231—

*74 Q.—*Sri N. Penchalaiah* :—Will the hon. Minister fo. Irrigation and Power be pleased to state :

the names of the tanks investigated by the investigatior division in Rajampet taluk, Cuddapah district during 1962-63 ?

Sri A. C Subba Reddy :—Nil, as the period in 1962-63 is very short for completion of detailed investigation of schemes.

<u>శ్రీ ఎస్ వేమయ్య</u> — ఇన్వెస్టిగేషన్ డివిజన్ ఎప్పటినుండి పనిచేస్తున్నది? ఇంతకుముందు సంవత్సరం ఇన్వెస్టిగేట్‌చేసినవి ఏమైనా వున్నాయా?

<u>శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి</u> —ఈసంవత్సరంలో ఇంకా ఏమీలేవు పోయిన సంవత్సరం 5 చెరువులు, 9 కాలువలు మొత్తం 14 స్కీములు తయారుచేశారు

<u>శ్రీ కె. ఎల్ నరసింహారావు</u> —అడిగినది పెద్ద విషయమేమీకాదు ఒక్కసంవత్సరంలో చెరువులు ఎన్ని పరిశీలనచేశారు, ఎన్నిటికి ఎస్టిమేషన్స్ పూర్తిఅయ్యాయి అనేదానికి సమాధానం చెప్పలేకపోతే ఎలాగండి? ఒకచెరువు ఇన్వెస్టిగేట్ చేయటానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

<u>శ్రీ ఎ సి సుబ్బారెడ్డి</u> —వారు అడిగింది 1962–63 సంవత్సరానికి ఏప్రెల్‌నుండి మూడు నెలలే అయినది. ఈమూడునెలలలోకాలేదని అర్థం కాని సంవత్సరములోకాదని నేను అనలేదు.

<u>శ్రీ పి నారాయణరెడ్డి</u> —మూడునెలలలో ఒక్కచెరువుకూడా పూర్తి కాలేదా?

<u>శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి</u> —కాలేదనే చెప్పాను.

DAM ON THE PEDDAVAGU STREAM IN SIRPUR TALUQ

232—

*140 Q.—*Sri G. Sanjeevareddi (Sirpur)* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether the Government have any proposal for constructing a dam on the Pedda Vagu stream in the Sirpur taluq in Adilabad district, under Minor Irrigation Project Scheme ,

(*b*) if so, whether the scheme has been included in the Third Five-Year Plan ; and

(c) if so, the estimated cost and the number of acres that would be irrigated thereby ?

Sri A C Subba Reddy :—

(a) There is a proposal to construct a Medium Irrigation Project in Chennur Taluk but not in Sirpur Taluk.

(b) No, Sir

(c) As the scheme is still under investigation it is not possible to give the particulars

<u>శ్రీ జి సంజీవరెడ్డి</u> —ఇంతకుముందు ప్రశ్న మంత్రిగారు ఈ ప్రాజెక్టును సర్వే చేయించారా?

<u>శ్రీ ఎ సి సుబ్బారెడ్డి</u> :—ఈ నదిమీద ఒక ప్రాజెక్టు చెన్నూరులో వుంది అది సర్వే అవుతోంది.

<u>శ్రీ జి సంజీవరెడ్డి</u> —సిర్పూర్‌లో ప్రాజెక్టును సర్వే చేయించారా ?

Sri A C. Subba Reddy .—There is a proposal to construct a medium project on Peddavagu in Adilabad district but not in Sirpur Taluk The scheme is still under investigation and it is not included in the Third Plan It is not possible to give at this stage the correct figure either about the estimated cost or the number of acres that would be irrigated.

<u>శ్రీ జి. సంజీవరెడ్డి</u> —మూడవ పంచవర్ష ప్రణాళికలో ఎందుకు చేర్చలేదు?

<u>శ్రీ ఎ సి సుబ్బారెడ్డి</u> —ఇప్పుడు ఈ స్కీము ఇన్వెస్టిగేషన్‌లో ఉందంటే మూడవ పంచవర్ష ప్రణాళికలో ఎందుకు చేర్చలేదంటే ఏం సమాధానం చెప్పను

IRRIGATION FACILITIES IN NELLORE DISTRICT

233—

*207 Q —*Sri G. C. Kondaiah* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) the extent of land for which irrigation facilities will be provided in Nellore district, as a result of the right canal of Nagarjunasagar project ,

(b) whether it is a fact that the Government propose to stop the right canal at the boundary of Guntur district ;

(c) if not, the objections for sinking the canal in Nellore district also ;

(*d*) whether the benefits of Nagarjunasagar project will be made available to the region, South of the Penna river in Nellore district ; and

(*e*) if not, whether any proposal for using the waters of the Penna River *i.e.*, diverting the Penna water from the Somasila to the Southern region is under consideration of the Government ?

Sri A. C. Subba Reddy :—

(*a*) 9 88 lakhs acres.

(*b*) No, Sir.

(*c*) No specific objections except the non-availability of funds.

(*d*) Yes, during the II stage.

(*e*) Does not arise.

శ్రీ జి. బాపనయ్య :—రైట్ కెనాల్ నెల్లూరుజిల్లాకు చేరుకొనేసరికి ఎన్నిసంవత్సరాలు పడుతుంది?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —ఇప్పుడు ఫస్ట్ ఫేజు జరుగుతున్నది. సెకండు ఫేజు శాంక్షన్ అయిన తర్వాత ఎన్ని సంవత్సరాలు పడుతుందో చెప్పగలము

శ్రీ ఎస్ వేమయ్య :—సెకండ్ టన్నెల్ వస్తేకాని నీరు ఎక్కువగా తీసుకొనటానికి వీలులేదని తెలుస్తున్నది కాబట్టి దానిని మొదలుపెట్టటానికి కేంద్రప్రభుత్వం obtain చేసిందా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి :—నిన్ననే కేంద్రప్రభుత్వ మంత్రిగారు వస్తే రెండవ టన్నెల్ గురించి చెప్పాను ఇప్పుడు చేస్తేనే బాగుంటుంది, తర్వాత చేయాలంటే కష్టంగావుంటుందని వారికి చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —కావలి, కనుపూరు కాలువకు పునాదులు వేసి పనిచేస్తున్నట్లు తెలుస్తుంది అది దీనిలో పార్ట్ కాదా? అయితే నీరు ఏవిధముగా తీసుకువస్తున్నారు?

శ్రీ ఎ సి. సుబ్బారెడ్డి —కావలి, కనుపూరు కాలువ దీనిలో పార్ట్ అయినప్పటికీ పెన్నానదికి వరదలు వచ్చినప్పుడు దాని నీరును ఉపయోగించుకొనటానికి శాంక్షన్ అయివున్నాయి కనుపూరు కెనాల్ శాంక్షన్ అయి పని జరుగుతున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—మంత్రిగారు సమాధానం చెప్పటములో ఫస్ట్ ఫేజు శాంక్షన్ అయినది, సెకండ్ ఫేజు శాంక్షన్ కాలేదని చెప్పారు. మన ప్రభుత్వ వాదం ఏమిటంటే స్కీము అంతా శాంక్షన్ అయినది, ఫస్ట్ ఫేజు పని ప్రారంభమైనది అని మన వాదం. ఇప్పుడు సెకండ్ ఫేజు శాంక్షన్ కాలేదంటే మన వాదానికి భంగం తగలవచ్చునా ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—నాగార్జున సాగర్ ప్రాజెక్టు అంటే ఫస్టు, సెకండ్ ఫేజులని ఆర్గ్యూ చేస్తున్నాము. ఇంకా నిర్ణయమేమీ రాలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — రెండవ ఫేజు శాంక్షన్ కాలేదని మంత్రిగారు అంటే దానికి ఒప్పుకొన్నట్లు అవుతుంది కనుక అటువంటిది చేయకూడదని నా మనవి

శ్రీ ఎన్ సంజీవరెడ్డి —మన వాదన నిజమే కాని . . . Mr. Speaker, Sir, the facts are to be stated in the Assembly Supposing, we say this and that, we will be giving wrong information That is our view. These are delicate matters and at times, we will have to give out what the existing position is whatever may be our desire.

అంతా ఒకటే ఫేజు, రెండు ఫేజున్ లేవు, మాకు అది కావాలి అనేది మన వ్యూ ప్రశ్న అడిగినప్పుడు వున్నది చెప్పకపోతే ఏమి చెప్పాలి ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఇప్పుడు మరో ఫీల్డ్ లోనికి వెళ్లాము నిజం చెప్పకపోతే ఏమి చెప్పాలి, అడిగినప్పుడు నిజం చెప్పాలికదా అని ముఖ్యమంత్రిగారు అన్నారు, మేమేదో అబద్ధం చెప్పమన్నట్లుగా

Mr. Speaker :—It is not that way. When you press for information, they will have naturally to disclose the information. They cannot give wrong information.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇన్ఫర్మేషన్ ప్రెస్ చేస్తే wrong information ఇవ్వలేముకదా అన్నారు Wrong information ఇవ్వవద్దు కాని వారు చెప్పవలసిన జవాబు ఏమిటంటే ఇంతా మేము శాంక్షన్ అయినదని అంటున్నాము కాని గుల్హాతి కమీషన్‌వారు లేక ప్లానింగ్‌కమీషన్‌వారు ఇంకా సెకండ్ ఫేజు శాంక్షన్‌కాలేదంటున్నారు అని చెప్పినట్లయితే అది పూర్తిఅయిన నిజం అవుతుంది కాని రెండవ ఫేజు శాంక్షన్‌కాలేదనిచెప్పి వూరుకొంటే అసలువాదం అంతా సమూలంగా పోతుందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి —దీనిపై ప్రశ్నవేసినప్పుడు నిజం చెప్పవలసి వచ్చింది సెకండ్ ఫేజు కాలేదని చెప్పవలసి వచ్చింది

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మళ్ళీ అదేమాట అంటున్నారు శాంక్షన్‌అయినది కాని ప్లానింగ్‌కమీషన్ వారుకాని, గుల్హాతి కమీషన్‌వారుకాని శాంక్షన్‌కాలేదంటున్నారు అని చెబితే అది నిజం అవుతుంది మేము నిజము చెబుతున్నాము కాని అబద్ధము వాదించాలని మమ్మల్ని కోరుతుంటే అది న్యాయంకాదని మనవి చేస్తున్నాను.

Sri N. Sanjeeva Reddy .—But I think Mr. Viswanatham knows much better than me.

పూర్తిగా శాంక్షన్ అయినదని అథారిటేటివ్‌గా మనకు చెప్పలేదు. మన కన్టెన్షన్ అది అని చెప్పగలము. కాని ప్లానింగ్‌కమీషన్‌వారు, గవర్నమెంటు ఆఫ్ ఇండియా మన స్కీమును పూర్తిగా శాంక్షన్ చేశారని ధైర్యంగా చెప్పటానికి కావలసిన ఆధారాలులేవు. That is our demand ఇంకా ఫస్టు ఫేజ్‌లోవున్నాము. ఇంకో 50 కోట్లు ఖర్చుపెట్టాలి. We have yet to spend 50 crores. Therefore, we say, here is a canal and let us make use of the water and then proceed to dig the canal. To say

that the whole scheme is sanctioned, it will not be desirable. I think it is better we leave it at this stage.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —వారు చివరిమాటను అనకుండావుంటే ఆపవలసినదే కాని—

Mr. Speaker :—I think it is better we leave it at this stage. Let us not probe into this matter and let us not enter into arguments.

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఆర్గ్యుమెంట్ కాదండి. అంతా శాంక్షన్ అయినది కాని వారు కాదంటున్నారు, మేము ఏమిచేస్తామని చెబితే న్యాయంగా వుంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అసలు నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం ఎప్పుడు శాంక్షన్‌చేసింది ?

Sri N. Sanjeeva Reddy :—If they want information, I do not think the Minister will be able to answer—the dates when it was sanctioned.

Sri Vavilala Gopalakrishnayya :—He was the Minister at that time.

Mr. Seaker :—There is no use of putting personal questions. It may not be relevant.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అసలు శాంక్షన్ అయివచ్చిందా లేక శాంక్షన్ పెండింగ్‌లో వుండగానే పని ప్రారంభించామా? నా ఇంప్రెషన్ ఏమిటంటే శాంక్షన్ పెండింగ్‌లోవుంచి మనలని ప్రొసీడ్ కమ్మన్నారని, మనము అవుతున్నామని అది క్లారిఫై చేస్తారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—వారు చెప్పింది నిజమేమోననిపిస్తున్నది. ఇది 7,8 సంవత్సరాలక్రితంది

Though I was the Minister for P.W.D., I have forgotten the details. It was nine years ago.

శ్రీ ఎస్. వేమయ్య :—నెల్లూరు జిల్లాలోని కావలి, కనుపూరు కెనాల్స్ దీనిలో భాగం అయినప్పటికీ మూడవ పంచవర్ష ప్రణాళికలో దీనిని చేరుస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. కనుపూరుకాలువ ప్రారంభం అవుతున్నది. ఈపాటితో పోటీలేకుండా పెన్నానదిలో సర్‌ప్లస్‌గావున్న నీటిని ఉపయోగించటానికి అనుగుణ్యంగావుంది కాబట్టి కావలి, కనుపూరు కాలువలను మూడవ ప్రణాళికలో ప్రారంభించటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఈరెండూ మూడవ ప్రణాళికలో పూర్తికావు.

POCHAMPADU PROJECT

234--

*637 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri P Narayana Reddy*] .—Will the hon. Minister for Irrigation and Power be pleased to state

(*a*) whether the Central Government agreed to execute Pochampadu Project ; and

(*b*) if so, when it will be taken up ?

Sri A. C. Subba Reddy :—

(*a*) Not yet, Sir.

(*b*) Does not arise.

శ్రీ పి నారాయణరెడ్డి —కారణాలు తెలుపుతారా ?

శ్రీ ఎస్ సంజీవరెడ్డి —ప్రపంచానికి తెలిసిన కారణాలే, నీళ్లు వున్నాయని కొందరు, లేవని కొందరు మీభాగం ఎంత, మాభాగం ఎంత అనేవాటిలో కాలయాపన జరుగుతున్నవిషయం అందరకు తెలిసినదే

శ్రీ కె. ఎల్ నరసింహారావు —హైదరాబాదు గవర్నమెంటు వున్నప్పుడు ఇది గోదావరి నార్త్ కెనాల్ ప్రాజెక్టుగా తీసుకొని అనేక స్టేజీలుగా కట్టటానికి ప్రయత్నించటం దానికి మొదటి మెట్టుగా కడెం ప్రాజెక్టును ప్రారంభించి మొత్తం స్కీము ఒకటిగానే ఆలోచించి చేయటం జరిగింది మళ్ళీ ఇప్పుడు పర్మిషన్‌కు ఎప్లయి చేయటం కన్నా మొదటి స్కీమును ఆధారం చేసుకొని దీనిని త్వరగా చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —అది నిజమే హైదరాబాదు ప్రభుత్వం తీసుకొన్న పెద్ద స్కీములలో ఇది ఒకటి హైదరాబాదురాష్ట్రము విభజించిన తరువాత తగాదాలు వచ్చాయి హైదరాబాదు ప్రభుత్వము అలాగే వుంటే ఈస్కీముకు తగాదాలు వుండేవికావు అయినా పెద్ద తగాదాలు వుండే స్కీముకాదు. దీనిని త్వరగానే మొదలు పెడతామని మనవి చేస్తున్నాను

శ్రీ కె ఎల్ నరసింహారావు —ఇదివరకు వాటర్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో కుదుర్చుకొన్న ఒప్పందానికి పూర్వమే ప్రారంభించిన ప్రాజెక్టులకు వేటికి ఇవి అడ్డంరాకూడదనే షరతువుంది అందుచేత వారుపెట్టే అడ్డంకులను ఖాతరుచేయకుండా పూర్వమే ప్రారంభించబడిన ప్రాజెక్టులను పూర్తిచేయవచ్చు కదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఇది వెంటనే వస్తుందనే ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Projects under construction అనే head క్రింద ఉన్న వాటికి వారి అభ్యంతరంలేదు. మహారాష్ట్రములో ఉన్నవాటిని వారు construct చేసుకుంటే మనకు ఇబ్బందిలేదు గోదావరి నార్త్ కెనాల్ "Projects under construction "లో ఉన్నది Planning Commissioner కు చెప్పాము. గుల్హాటీకమీషన్‌కు సంబంధించిన సమ:

అంతకు ముందు projects లో ఇది ఉన్నది దానికి కావలసిన material మన గవర్నమెంటు యిచ్చారు. దానికి వెంటనే clearance యిస్తామని చెప్పారు ఆ point మీాద ఏమిచెప్పారో చెప్పమని కోరుతున్నాను

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి —మహారాష్ట్ర గవర్నమెంటు, మైసూరు గవర్నమెంటు objection చేసిన తర్వాత, ఇద్దరి అభిప్రాయములు తెలుసుకొన్న తరువాత తీర్మానంచేయాలి తీర్మానం చేస్తామని ఆపి ఉంచినారు. కాని కొంతవరకు preliminary things చేసుకుంటూ పోతున్నాము. బడ్జెటుప్రసంగములో చెప్పారు. 40 లక్షలు extra వేశాము దీనిమీాద ఇంకా ప్రశ్నలువేస్తే ఇంకేమైనా తగాదా వస్తుందేమోనని నా అభిప్రాయము.

శ్రీ యస్ సంజీవరెడ్డి —నార్త్ కెనాల్ పొజిషన్ మన favour లోనే వున్నది It is a very strong position in favour of our State. అది కట్టుకొనుటకు మహారాష్ట్రప్రభుత్వానికికూడ అభ్యంతరంలేదు వెంటనే అంగీకరిస్తారు కాదనటానికి లేదు ఎప్పుడో శాంక్షన్ అయిన స్కీము Consideration లో ఉన్నస్కీము. ఆక్షేపణలేదు. తగాదా ఎక్కడ అంటే—(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) నార్త్ కెనాల్‌కు కావలసిన ఫౌండేషన్ వేస్తున్నారా? ఇంత ఫౌండేషన్ వేస్తున్నారు, అనివారికి మనస్సులో కొంచెం అనుమానాలు, బాధలు ఉన్నట్లున్నవి మనవారుకూడ ఇప్పుడు కొంచెము ఎక్కువఖర్చుపెట్టి వేసుకుంటే ఎప్పటికైనా ఉపయోగపడుతుందని చూస్తున్నాము. ఇది టెక్నికల్ విషయము. అంతేగాని నార్త్ కెనాల్‌కు వారి objectionలేదు జరిగిపోతుందని ఆశిస్తున్నాము ఆవిధముగా మేము proceed అయిపోతున్నాము ఫైనాన్సు మినిష్టరుగారి స్పీచ్‌లోచూసేఉంటారు. ఇప్పుడు allot చేసిన 10, 25, లక్షలుకాకుండా ఇంకా 50 లక్షలు ఖర్చుపెడతారని అనుకొంటునాము ప్రాజెక్టు గురించి fundamental గా మహారాష్ట్రనికి objection లేదు ఈ నార్త్‌కెనాల్ ప్రాజెక్టు చిన్నది, foundation ఎంత వెడల్పుఉండాలి ? పెద్ద foundation ఎందుకు వేయాలి అనే అనుమానాలు వారికి ఉన్నవి ఆ అనుమానాలు తీరుస్తూపోతాము, ఈపని జరుపుకుంటూపోతాము

SILERU PROJECT

235—

*638 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri P. Narayana Reddy*] :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether any agreement has been reached by the Orissa and Andhra Pradesh Governments regarding the execution of Sileru project ; and

(*b*) if so, the conditions of agreement ?

***Sri A. C. Subba Reddy* :—**

(*a*) No.

(*b*) In view of (*a*) above this does not arise.

శ్రీ జి లచ్చన్న —ఇంకా అగ్రిమెంట్‌కాలేదు అన్నారు తగాదాఏమి? సమస్యలుఏమి ఉన్నవి? ఏస్టేజికి వచ్చింది? సెలవిస్తారా?

శ్రీ ఎ సి సుబ్బారెడ్డి — అక్కడ డామ్ కట్టటానికి గుంటవాడ, బలిమెల అనే రెండు స్థలాలు ఉన్నవి. డామ్ ఎక్కడకట్టాలనే దానిలో తగాదావచ్చింది అతగాదాలో ఒరిస్సా చీఫ్ మినిస్టరు, మన చీఫ్‌మినిస్టరు— కలుసుకొని ఒక అగ్రిమెంటుకువచ్చారు ఈరెండుస్టేట్సుయొక్క చీఫ్ ఇంజనీర్సుకూడ కలుసుకున్నారు. వారు ఎక్కడ డామ్‌కట్టటం సులభమో, ధరతక్కువో, ఎక్కువనీరు ఉంటుందో, దానిని ఒప్పుకోవాలని separate plans తయారుచేయాలని ఒక understanding కు వచ్చారు అదికూడ river portion లో రాతికట్టడం ఉండాలని ఒక understanding కువచ్చారు మనవాళ్ళు రాతికట్టడంతో డామ్ నిర్మాణమునకు ఒక ఎస్టిమేట్ తయారుచేశారు ఒరిస్సావారు మట్టికట్టడంలో ఒక్కచోట డామ్ నిర్మాణమునకు ఎస్టిమేట్ తయారుచేశారు మనది జాస్తి అయినది మనగవర్నమెంటు ఒరిస్సా గవర్నమెంటుకు తెలిపారు ఈపరిస్థితిలోఉన్నది ఈబడ్జెటు సెషన్‌లేకపోతే దానినిగురించి ఒక కాన్ఫరెన్సు అయిపోయి, తీర్మానం అయిపోయి ఉండవలసిన విషయము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —సీలేరుకు సంబంధించి 1945 సం. లో మనం చేసుకొన్న పూచుకుండ్ అగ్రిమెంటులో సీలేరునీరు—upper గాని, lower గాని—99 సంవత్సరాలు వాడుకొనుటకు దానివల్ల వచ్చే power లో ఒరిస్సాకుకూడ యిచ్చేటట్లయితే మన consumers కు యిచ్చే ఖరీదుకు ఇచ్చే కండిషన్‌తప్పితే తక్కినది absolute right 99 సంవత్సరములు మనకే ఉన్నది అది ఉండగా 59 సంవత్సరములో మరొక అగ్రిమెంట్‌చేసుకోవలసిన పరిస్థితి ఎందుకువచ్చింది, వారికి ప్రరెండరు చేయవలసిన పరిస్థితి ఎందుకువచ్చింది?

శ్రీ యన్. సంజీవరెడ్డి —I am responsbile for this second agreement. Therefore, I should answer that question. అది ఏమి అగ్రిమెంట్ ఉన్నదో? బ్రిటిష్‌గవర్నమెంటు ఏమిరాసుకొన్నారో! అగ్రిమెంట్సుఉన్నవి. ఆ వది మధ్య మనకు అప్పర్ సీలేరు చాల ముఖ్యము మూడేళ్లక్రిందట చూశాను—ఈనాడు పవర్‌షార్టేజి రాబోతుందని ఈపవర్‌షార్టేజివస్తుందని—ఈతగాదాలను పెంచుకొని, అగ్రిమెంటుపైన వాదంపెంచుకొంటూ పెంచు కొంటూపోతే, అది ఎంతవరకైనాపోవచ్చును కాబట్టి అప్పర్‌సీలేరువస్తే 1, 20 వేల K.W. పవర్ కొద్ది నెలల్లో (within a few months) ఉత్పత్తిచేసుకోవచ్చునని—దీనికి పెద్దకట్టడములేదు, రిజర్వాయిరులేదు, ఒకచిన్న ఆనకట్టకట్టి నీరుతెచ్చుకొనే పవర్ సంపాదించుకోవచ్చునని అనుకొన్నాను ఇలాంటి ప్రమాదము ఆంధ్రదేశానికి రాబోతుందని మూడేళ్లక్రిందట నే చూశాను 1,20, వేల K.W పవరు వస్తేతప్ప మోక్షములేదని చూశాను అప్పుడు నేను Planning Commission తో అప్పుడు ముఖ్యమంత్రిగాఉన్న హరికృష్ణమెహతాబుగారితో రెండుమూడుసార్లు కలుసుకొని, త్రివేదిగారిని కలుసుకొని ఇంజనీర్సును రప్పించుకొని మాట్లాడి, అప్పర్‌సీలేరు కట్టటానికి పర్మిషన్ యివ్వమని అడిగాను. బలిమెలవద్ద కట్టుకుంటారో, గుంటవాడవద్ద కట్టుకొంటారో, తరువాత ఎప్పుడు ఏమి అవుతుందో— అది ఇప్పుడుఅయ్యేదికాదు, శ్రీశైలంవారిది 10 ఏండ్లు అయినతర్వాత అవుతుందేమో, దానిని గురించి ఆలోచిస్తాము—

I have no dispute with you. Permit me to have this Upper Sileru. They won't allow us in their territory.

సగము మనది సగంవారిది. అందువల్ల ఇక్కడ ఉత్తర్వులు ప్లాన్‌చేసి కట్టటానికి వీలులేదు.

సగములో ఆనకట్టకట్టటానికి వీలులేదు కట్టితే పూర్తిగా కట్టాలి ఇలాంటి power shortage ప్రమాదంవస్తుంది అందువల్ల ఇదిపూర్తిచేసుకొందామనే ఉద్దేశంతో—అప్పర్‌సీలేరు కట్టటానికి తగాదాలేదని అనిపించుకొని, బలిమెల, గుంటివాడ అనేవాటిల్లో technical men ఏది cheap, ఏది feasible అనేది చెబితే తరువాత accept చేస్తాము, బలిమెల మంచిదిఅంటే—Andhra will share, గుంటివాడ మంచిదిఅంటే Orissa must share అనే అగ్రిమెంటుకు వచ్చాము

With the main and sole intention to see that we get this one lakh and 20,000 K W of power. ఈ power shortage దాటి పోయేవారం. రెండేళ్ళు difficulty ఉండేదికాదు Unfortunately there is some dispute మనవారు సగంకట్టారు Orissa objected to the rest of it. They say, "Don't enter into my territory". But for this one lakh and 20,000 K W of power, we would not have been in such a bad position as we are today. I don't want to say anything on the floor of the House. మనకు హక్కులుఉన్నవి అనుకుంటే వారికి వారిరాజ్యంలో హక్కులుఉన్నవి కాబట్టి వారు enter కావద్దు అన్నారు ఇప్పటివరకు block అయినది అప్పర్ సీలేరువచ్చియుంటే—Only yesterday we have received a letter and we are examining the letter.

ఈ power గురించి ఇప్పుడైనాసరే ఈరెండు ప్రాజెక్ట్సులో ఏదోఒకటి—బలిమెలవద్దగాని, గుంటివాడ వద్దగాని కట్టాలనుకొన్నాము సెంట్రల్‌పవర్ కమీషన్‌వారు examine చేశారు నిన్ననె జవాబువచ్చింది. We are examining it. 1959 లో అగ్రిమెంటు చేసుకొనుటకు ఉద్దేశం, కనీసం అప్పర్ సీలేరు ప్రాజెక్టు—సంవత్సరములో కట్టగలిగిన ప్రాజెక్టు—కనీసం 18 నెలల్లో అయినా పూర్తిచేసుకొని ఈ crisis వచ్చేసమయానికి రెడీగాఉందామని ఉద్దేశపడినాము పాత అగ్రిమెంట్సు, బ్రిటిషుకాలంలో చేసుకొన్న అగ్రిమెంట్సుకాకుండ వారిది సగం river ఉన్నది, reasonable ఉంటుందనే ఉద్దేశముతో ఈఅగ్రిమెంటు చేసుకొన్నాము. Unfortunately అది materialise కాలేదు

శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య :— అధ్యక్షా ......

Mr. Speaker :—We are entering into a discussion. It will take time.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — తొందరగా కొత్తస్కీము వస్తుందనే ఉద్దేశముతో పాతహక్కు—1945 అగ్రిమెంటుక్రిందఉన్న హక్కు వదులుకొన్నానని వారు చెప్పారు.

శ్రీ యస్. సంజీవరెడ్డి :—లేదు. I did n't say that. I say we will examine the whole thing—these projects బలిమెల, గుంటివాడ—అవన్నీ technical గా examine చేసి ఏది feasible అనేది అదంతావచ్చిన తర్వాత చూస్తాము Immediate గా దీనికి sanction చేయండి అని చెప్పాను.

They have got half the river with them.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అగ్రిమెంటు ... ... వారు 1945 సం అగ్రిమెంటులో, వారు కట్టటానికి వీలులేదనే క్లాజు పాతఅగ్రిమెంటులో ఉండడంవల్ల ... చేసేటందుకు power వారికి ఇవ్వాలనే ఉద్దేశముతో చేశామన్నారు కాని ఉద్దేశం సఫలమైనదా? మూడేళ్ళు ఆలస్యం అయినది కాబట్టి ఉన్న హక్కులు వదులుకోవద్దని, ఉన్నహక్కులు తీవ్రముగా వినియోగించవద్దని చెప్పాను.

శ్రీ యం. సంజీవరెడ్డి :—ఎదుటివారి presumption చెప్పారు ఈ aspersion చెప్పారు బాధగా ఉన్నది All these aspersions have only wounded my feelings. వకీళ్లవారిని అగ్రిమెంట్ వేసుకొన్నప్పుడు—ఒకటి, ... అనేది విశదముగా examine చేసుకొనవచ్చును అంటే ... ఏదో ఆంధ్రదేశాన్ని [illegible] కొందరుమాత్రము రక్షించటానికి పూనుకొన్నామని చెప్పుకోవటం చాల విచారకరం I am really sorry for it.

Sri Tenneti Viswanatham :—I am equally sorry for that......

Cross road from Nellamarla Bridge

236—

*229 Q.—*Sri G. Suryanarayana* :—Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(*a*) whether any proposal is under consideration of the Government for the construction of a cross road from Nellamarla bridge to Ranasthalam road (*via*) Maharajupeta (north) in Vizianagaram taluq, Visakhapatnam district, and ;

(*b*) if so, the amount sanctioned by the Government therefor ?

The Minister for Buildings and Highways (Sri Mir Ahmed Ali Khan) :—

(*a*) Yes. A cross road from Nellimarla to Ranasthalam on the left side of the Champavathi river has been provided in the 1st phase of the Master Plan.

(*b*) No amount has been sanctioned for this work and there is also no possibility of taking up new schemes during the Third Plan Period due to limitation on Plan ceiling.

Panchayat Committee elected by the Prisoners in the Central Jail, Rajahmundry

237—

*866 Q.—*Sarvasri T. Nagireddy, V. K. Adinarayanareddy (Gooty) and G. C. Venkanna* :—Will the hon. Minister for Law and Information be pleased to state :

(*a*) whether any Panchayat Committee has been elected by the prisoners in the Central Jail, Rajahmundry ;

(b) whether the elected members of the above Committee made any representation to the Inspector-General of Prisons personally on or about 22nd of November 1961 regarding their grievances ; and

(c) if so, the action taken by the Government to redress the grievances ?

The Minister for Law and Information (Sri P. V Narasimha Rao) :—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) The Inspector-General of Prisons has given instructions to the Jail staff and also asked the Prisoners to maintain discipline

శ్రీ టి వాగిరెడ్డి —ఖైదీలు ఏ గ్రీవెన్సెస్ రిప్రజెంటు చేసుకొన్నారు? వాటిలో దేనిని అమలుజరిపారు? దేనిని అమలు జరపలేదు?

శ్రీ పి. వి నరసింహారావు —ఇన్స్పెక్టర్–జనరల్ (ప్రిజన్స్) అక్కడకు వెళ్ళినపుడు నవంబరు 1961 లో వారు ఓరల్‌గా రిప్రజెంట్ చేసింది ఏమిటంటె —

That the subordinate jail officers were not sympathetic towards them and that their attitude was too harsh and so he instructed the Superintendent of the Jail to look into the matter and see that the attitude of the subordinate jail staff was not so harsh as was represented but at the same time also to see that discipline was maintained.

One more topic I would like to touch upon concerns the miserable class of fellow beings—the beggars. The beggar problem is a social evil of the worst kind; it endangers society in many ways such as introducing diseases and so on. I submit to the honourable members of the House that this problem is increasing in our State day by day and is becoming more and more intolerable. This social evil must be put a stop to at any cost. It is not as if we cannot find them work for at least the able bodied. But they become chronic and habitual beggars, who find it more profitable to beg than to do an honourable day's work. I am happy to note that a start is being made for the provision of beggar homes to house and rehabilitate these poor creatures but what is just one or two homes going to serve? The mere starting of homes will not solve the problem. Our aim must be to restrain a person from begging by law—only then can this menace be checked effectively. So long as there are no anti-begging laws, the beggars homes can never effectively be worked, for the beggar soon gets tired of rehabilitation and is back again on the streets when it pleases him or her to do so. I know that some legislation for the prevention of beggary was brought out in 1350 Fasli (about 1941) by the erstwhile Hyderabad Government but unfortunately this has never been enforced. Therefore, the social organisations that attempted to tackle the problem have not made much headway and even the police and municipality are helpless. I submit once again that mere

opening of beggar homes will not solve the problem. but legislation to prevent begging is absolutely essential and this measure should be introduced with least delay if we are to really and effectively tackle the beggar problem Much useful social work to ameliorate the beggar will follow in its wake.

In conclusion I would like to thank you, Sir. and the honourable members for the patient hearing which is a great encouragement to a new comer.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — [illegible] [illegible] తక్కువ దేశభక్తుడని నేను అనుకోవటములేదు. [illegible] "నేను దేశాన్ని అమ్మానా" అన్నారు అమ్మితేమివా, [illegible] agreement తీసుకొంటే, దానిని అమలుజరుపుటలో [illegible] concession పోయి, రెండవ concession [illegible] ప్రాజెక్టు ఆలస్యము అయింది. అంతేగాని మీరనన్నా వారు [illegible] ఆవిధముగా వారు ఎందుకు వాదించారో నాకు తెలియదు [illegible] మనము అనేకమైనటువంటి ప్రాజెక్టులు అన్నీ చేసుకొం[illegible] అవి చేయాలని ఉత్సాహము ఉన్నది కాని [illegible] ఒక్కొక్కటి దిగజారి త్వరగా ఆగిపోతాయేమోనని short cuts [illegible] అనే భయము మాత్రము మాకు ఉన్నది అధ్యక్షా, ఇప్పటికి [illegible] present చేశారు. అందువల్ల ఈబడ్జెట్ చాలా మిథ్యాసైన్ ప్రాతిపదిక గానే ఉంటుంది. [illegible] background చూడండి. [illegible] U.N.O. [illegible] isolate అయిపోయి ఏంచేస్తామోయని దిగులు పడుతున్నది మాటమాత్రం అందరు [illegible] చెప్పుతున్నారు, ఇండియా చాలా గొప్పదని. ఏదైనా సమస్య [illegible] desert చేసేటువంటి పరిస్థితి కన్పడుతున్నది. మాటమాత్రము [illegible] చెప్తారు. [illegible] ఉన్నది. మీరు first లో ఉన్నారు, మీది [illegible] ఏపని కావాలన్నగాని సున్నచుట్టుతున్నారు. [illegible] ఏ సమస్యవచ్చిన చుట్టుప్రక్కల శత్రువుల[illegible]మధ్య [illegible] ఉన్నామా అనేటటువంటి [illegible] మనకు కల్పిస్తున్నారు దానిని నిలుకొవడముచాలా అవసరము. [illegible] అనుకొన్నాము. ప్రజానీకము కొంత విశ్వాసము తోటి [illegible] అయితే వాళ్లమీద check కూడా ఉండాలనే అభిప్రాయముతో opposition [illegible] అయితే opposition కు వారికి ఉన్నతేడా ఏమిటంటే, this is democracy by one per cent. అందువల్ల ఈవైపు 49 మంది, అక్కడ 51 మంది ఉంటే, [illegible] అవుతుంది. ఏమైనప్పటికీ, ఇంతకన్నా ఇంకొకరకమైన [illegible] parliamentary democracy. Parliament అనేపేరు ఎందుకు వచ్చిందంటే "పార్లన్" అంటే సంభాషణ, సంభాషణద్వారా పరిపాలనచేసుకొంటున్నాము అనేటటువంటి అభిప్రాయంతో ఆపేరువచ్చింది. కాని, మనము ఏమిచేస్తున్నామంటే, brutal majority ఉన్నవారికి

opening of beggar homes will not solve the problem, but legislation to prevent begging is absolutely essential and this measure should be introduced with least delay if we are to really and effectively tackle the beggar problem Much useful social work to ameliorate the beggar will follow in its wake.

In conclusion I would like to thank you, Sir, and the honourable members for the patient hearing which is a great encouragement to a new comer.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు నాకంటె తక్కువ దేశభక్తుడని నేను అనుకోవడములేదు వారు ఇందాక ఎందుకు బాధపడ్డారో నాకు బోధపడటంలేదు "నేను దేశాన్ని అమ్మానా" అన్నారు అమ్మలేదుకాని, నమ్మరానివాళ్లనునమ్మి వాళ్లదగ్గర ఒక agreement తీసుకొంటే, దానిని అమలుజరపడములో వాళ్ల ద్రోహము చేసేటప్పటికల్లా, మొదట ఉన్నటువంటి concession పోయి, రెండవ concession వల్ల ప్రోత్సాహము లేనందువల్ల ప్రాజెక్టు ఆలస్యము అయింది. అంతేగాని మాకన్నా వారు తక్కువ దేశభక్తులని మేము ఎప్పుడూ అనుకోలేదు ఆవిధముగా వారు ఎందుకు వాదించారో నాకు తెలియదు. మనకు ఈనాడు ఉన్నస్థితి ఇది—మనరాష్ట్రములో మనము అనేకమైనటువంటి ప్రాజెక్టులు అవన్నీ చేసుకొంటున్నాము వాటికొరకై ఆలోచనలు చేస్తున్నాము, అవి చేయాలని ఉత్సాహము ఉన్నది కాని ఇతర రాష్ట్రాలు మనకు సహకరించనటువంటి స్థితిలో, మనవి ఒక్కొక్కటి దిగజారి త్వరగా ఆగిపోతాయామోనని short cuts తోటివాళ్లకు లొంగిపోతున్నామా అనే భయము మాత్రము మాకు ఉన్నది అధ్యక్షా, ఇప్పటికి బడ్జెటు రెండవ తడవ ఎన్నికలు అయిన తర్వాత present చేశారు. అందువల్ల ఈబడ్జెట్ చాలా ముఖ్యమైన ప్రాతిపదిక గానే ఉంటుంది కాని దానికి background చూడండి. అఖిలప్రపంచములో ప్రతిసమస్యమీద U.N.O. లో ఇండియా isolate అయిపోయి ఏమిచేస్తామాయని దిగులు పడుతున్నది మాటలుమాత్రం అందరు అభిమానంగానే చెప్పుతున్నారు, ఇండియా చాలా గొప్పదని. ఏదైనాసమస్యవచ్చినప్పుడు మాత్రము ఇండియాను desert చేసినటువంటి పరిస్థితి కన్పడుతున్నది. మాటలుమాత్రము చాలా చెప్పుతారు మనరాష్ట్రంసంగతి ఆవిధంగానే ఉన్నది మీరు first లో ఉన్నారు, మీది చాలాపెద్దచరిత్ర ఉన్నది అంటున్నారు కాని, మనకు ఏపని కావాలన్నగాని సున్నచుట్టుతున్నారు. అది కేంద్రప్రభుత్వానికి ఇతరరాష్ట్రాలకు అలవాటైపోయినది. ఏ సమస్యవచ్చిన చుట్టుప్రక్కల శత్రువులరాజ్యముమధ్య మనము ఉన్నామా అనేటటువంటి వాతావరణం మనకు కల్పిస్తున్నారు దానిని వదలుకోవడముచాలా అవసరము దానికి సంబంధించినదిగా ఈబడ్జెట్ ఉన్నదని అనుకొన్నాము. ప్రజానీకము కొంత విశ్వాసము తోటి కాంగ్రెసును అధికారపీఠములోఉంచారు. అయితే వాళ్లమీద check కూడా ఉండాలనే అభిప్రాయముతో opposition ను నాస్తి గట్టిగాచేశారు. అయితే opposition కు వారికి ఉన్నతేడా ఏమిటంటే, this is democracy by one per cent. అందువల్ల ఈవైపు 49 మంది, అక్కడ 51 మంది ఉంటే, ఏఒక్కరు ఇటుతిరిగినా పరిస్థితి తల్లక్రిందులు అవుతుంది. ఏమైనప్పటికీ, ఇంతకన్నా ఇంకొకరకమైన విధానానికి పోవడానికి వీలులేదు అసలు మనము అనుభవిస్తున్నది parliamentary democracy. Parliament అనేపేరు ఎందుకు వచ్చిందంటే "పార్లన్" అంటే సంభాషణ, సంభాషణద్వారా పరిపాలనచేసుకొంటున్నాము అనేటటువంటి అభిప్రాయంతో ఆపేరువచ్చింది. కాని, మనము ఏమిచేస్తున్నామంటే, brutal majority ఉన్నవారికి

weight ఇస్తున్నాము. అందువల్ల Parliamentary democracy తో కాకుండా, physical strength ను బట్టి మనము వ్యవహారము చేస్తున్నాము ఆవిధముగా చేస్తున్నాము గనుక మనము Parliamentary democracy ని గౌరవించడములేదని తెలుస్తున్నది రెండవది మనరాష్ట్రం చాలా అభివృద్ధిలో ఉండినా, ఉన్నదని ఎవరు చెప్పతారు? పిల్లవాడు మంచిపనిచేస్తే ఎవరైనా కొట్టుతారా కొట్టరు, మంచిపనిచేసినాడని ఇంటిలో చెప్పతారేగాని వానిముందుచెప్పరు కనుక ప్రభుత్వము మంచి పనిచేస్తూంటే దాన్ని ఇంకా కాస్త త్వరగా బాగాచేయమని చెప్పతాము ప్రభుత్వము మంచిపనిచేస్తే తిట్టకుండా ఉంటారు, చెడ్డపనిచేసినప్పుడే తిట్టడము అనేది వస్తుంది కాబట్టి ప్రభుత్వము చెడ్డపనులు చేయకుండా వారిని check చేయడానికే opposition ఉన్నది మంచిపనులుచేస్తారా, వాటిని కాస్త త్వరగా చేయమని చెప్పతాము తిలక్‌గారు responsive co-operation అంటే అర్థము చెప్పతారా అంటే " మేము మీకు సలహాచెప్పతాము, మీరు దానికి response ఇచ్చినట్లయితే దానిని అమలు పరచడానికి మేము co-operation ఇస్తామని " అన్నారు.

(Sri K Punniah in the Chair)

అందువల్ల మాకు అభ్యంతరంలేదు Responsive Co-operation ఇవ్వటానికి తయారుగా ఉన్నాము అంటే గవర్నమెంటుక్రిందఉండి ఏది పడితే అది చేస్తూండటంకాదు అట్లాచేస్తే ' జస్టిస్ పార్టీకి ' వచ్చిన అర్థంవస్తుంది పూర్వం ఉండిన ' జస్టిస్‌పార్టీ ' అంటే ఇంగ్లీషుప్రభుత్వముతో కౌగలించుకొనటము—అనే వికృత అర్థంవచ్చింది ఆవిధముగా కాకుండా responsive co-operation పొందా లంటే పార్లమెంటరీ డెమాక్రసీ అమలుజరపాలి ఇప్పటికి రెండుప్రణాళికలు పూర్తిఅయినాయి. అవి ఎట్లా అమలు జరిగినవంటే మాత్రము పుస్తకాలలో చూచుకొనుటకు ఉన్నవి సక్రమంగా అమలు జరిగిన ప్లాన్‌లేదు ఉదాహరణకు 1958–59 లో 35 కోట్లు ఖర్చుచేశారు 59–60 లో 42 కోట్లు, 60–61 లో 51 కోట్లు ఖర్చుచేశారు అయితే రెండవప్రణాళికలో మొదటిసంవత్సరము ఖర్చుచేసింది 25 కోట్లు. ఈవిధముగా ప్రారంభించి తన్నుకొని తన్నుకొని చివరకు ఎట్లాఖర్చుపెట్టారో చూడండి అసలు మన ప్లానింగ్ ఏమిటి? Expenditure గాని, physical targets కాదు డబ్బు ఖర్చుచేస్తున్నారు అప్పుకూడా తీసుకువస్తున్నాము— అంటారు అప్పుతీసుకురాకుండా జరగదు మనము ఈనాడు సుఖాలకోసం అప్పుతెచ్చి, ఆ అప్పు రాబోయే తరాలవారికి ఎప్పచెప్పటమా? లేక మనం త్యాగాలుచేసి దేశాన్ని ఉన్నతస్థాయిలో తయారుచేసి భావిసంతతికిఇచ్చి పోవటమా? అనేది బాగా ఆలోచించుకోవాలి. కాని మనం ఏమిచేస్తున్నాము? కావలసినంత అప్పుచేసి రాబోయే తరాలవారికి వప్పజెప్పతున్నాము. తిలక్ మహాశయుడు గీతారహస్యములో చెప్పినట్లు "ఋణంకృత్వా ఘృతం పిబేత్" అన్నవిధముగా అప్పుతెచ్చి నెయ్యి తాగాలన్న పద్ధతిలో చేస్తున్నారు Industrial Development లేదనుకుంటున్నాము. అయితే ఉన్న దానిలో లాభాలు ఏమివస్తున్నవి? 'Capital profits' పొందుతున్నాము. Cottage Industries తీసుకుంటే గవర్నమెంటు ఇచ్చినడబ్బు అంతా లాభమే, పెట్టుబడి అంతా పంచుకొనుటమే. ప్రభుత్వానికి ఒకపాలిసీ అంటూలేదు—ప్రైవేటు సెక్టరా? నేషనలైజేషనా?—అనేది చూస్తే ఉదాహరణకుచెబుతాను. ఆంధ్రపేపరుమిల్లు మొదట ఆళ్వార్‌శెట్టి ప్రారంభించి దివాలా తీశాడు దానిని బాగుచేద్దామని ఉమ్మడి మద్రాసురాష్ట్రములో ఉండగా గవర్నమెంటు తీసుకొన్నది. దాని అభివృద్ధిచూస్తే ఇప్పుడు మనము ఎక్కడ ఉన్నాము? మళ్లీ ఆళ్వార్‌శెట్టినే వెతుక్కోవలసివచ్చింది దానిని తీసుకొనేవారు ఎవరుఉన్నారా

అని ఆలోచిస్తున్నారు Nationalise చేయబడిన motor transport ఎట్లాఉన్నది? నాఅభి ప్రాయములో—ఈ Industries Department లో ఉన్నవారు ఎవరో—వారు ఆంధ్రులకు వ్యతిరేకులు, నేషనలైజేషన్‌కు వ్యతిరేకులు, ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి వ్యతిరేకులు అని నానమ్మకము ప్రజలకు సమ్మతమైన పనిచేద్దామని ప్రభుత్వము నిర్ణయము తీసుకుంటే, వారు అనుజరపరు అక్కడ bus-stands లో ప్రజలు తిడుతున్నారు—ఎందుకు nationalise చేశారని అక్కడ స్త్రీలు పసిపిల్లలతో ఎండలో నిలబడి బాధపడవలసివస్తోంది Nationalisation తప్పు అని నేను అనను సక్రమముగా జరగకపోతే ప్రభుత్వానిది తప్పు అనేవారిలో నేను ఒకడిని. ఆసిద్ధాంతము తప్పుకాదు. ఆచరణలో తప్పులుచేస్తున్నారు. అది check చేయకపోతే nationalisation ను పూడ్చిపెట్టినవారము అవుతాము

ప్రభుత్వ పరిపాలనచూద్దాము ఇందులో nepotism తప్పితే రెండవదిలేదు Administration నడవటములేదు భానోజీరావుగారు చెబుతూ ఒకమాట చెప్పారు Backward countries కు మూడు ప్రధాన అంశాలుకావాలి—కేపిటల్‌కావాలి, ఆర్గనైజేషన్‌కావాలి, జనంకావాలి జనానికి ఏమి తక్కువలేదు సంతాననిరోధము అంటున్నారుగాని లేకపోతే ఇంకా పెరిగేవారు డబ్బు ఇచ్చినా ఆర్గనైజేషన్ నడిపే వారు లేరంటారు కాని, నడిపేవారు లేకపోలేదు ప్రభుత్వములో industries కు ఒక్కొక్కరిని ఒక్కొక్కదానిలో special technical knowledge కొరకు విదేశాలకు పంపిస్తున్నారు. అటువంటివారు Experts, technical people ఉన్నారు వారిని ఏమిచేస్తున్నారంటే—వారు I.A.S వరకు వచ్చేటప్పటికి I.A.S. ఇస్తారు. ఇచ్చిన తరువాత కలెక్టర్లుగా పంపిస్తారు ఆయన విదేశాలలో ప్రత్యేకముగా చదివివచ్చిన ప్రయోజనము ఏమిటి? Technical men ను ప్రత్యేకము technical work కే ఉంచాలి అది జరుగుటలేదు తరువాత సంజీవరెడ్డిగారు ఒక promise చేశారు—clean administration అమలు జరుపుతామన్నారు అయితే ఒకవిధముగా clean చేస్తున్నారు ఏజిల్లాకైనా ఒక కలెక్టరును పొరపాటున సెలెక్షనులో మంచివారిని పంపితే అటువంటివారు ఎవరిమాట వినకపోతే, ఆయనను అక్కడనుంచి clean చేస్తున్నారు, ఇంకొకచోటుకు పంపిస్తున్నారు తర్వాత Office table మీదవి కాగితాలన్నీతీసి అవతల పారేస్తే administration clean—హాయిగా కూర్చోవచ్చును ఇవాళ administration అట్లానే ఉన్నది.

కాన్‌స్టిట్యూషన్‌ను ప్రభుత్వము violate చేస్తున్నదని చెబుతున్నాను ప్రభుత్వము అప్పుచేస్తోంది. అప్పుచేయుటకు అధికారముఉన్నదా? Executive అధికారం ఉన్నది అంటారు కాదంటే తీసిపార వేయరాదా అంటారు. అయితే కాన్‌స్టిట్యూషన్ 293 ఆర్టికల్‌లో ఏమి ఉన్నది అప్పుచేయుటకు శాసనసభ పర్మిషన్ తీసుకోవాలని ఉన్నది. ఇంతవరకు తీసుకోలేదు. అది violation అవుతుందా, కాదా? 187 ఆర్టికల్ క్రింద శాసనసభకు ప్రత్యేకము సెక్రెటేరియట్ ఉండాలన్నారు. ఆ ఆర్టికల్ ప్రకారము చేయకుండ ఉన్నారు. ప్రొహిబిషన్ అమలుజరపాలంటారు. అయితే అది ఏరకంగా చేస్తున్నారు? త్రాగాలని చెప్పేవారిలో నేనొకడినికాదు. త్రాగుడుకు వ్యతిరేకముగా నిలబడి పోరాడాము. దెబ్బలుతిన్నాము. అది ఇప్పుడు Cottage Industryగా నడుస్తోంది. లాభం గవర్నమెంటుకు రావటములేదు అక్కడ ఉన్న ఆఫీసర్లకు పోతోంది. అది అతికట్టాలి నాచిన్నతనములో కల్లుదుకాణము రు 56 లకు పాట. ఇవాళ ఆఫీసర్లకు మామూలు ఇవ్వాలి తాలూకా ఆఫీసుకు ఎదురుగుండానే దుకాణము ఉన్నది—కాఫీ పోస్తున్నట్లు పోసు నారు ఎవరు పట్టుకునే వారులేరు.

ఇవాళ మంత్రివర్గములో స్టేటు మినిస్టర్సు అని కొందరిని వేసుకొన్నారు. ఇది ఏకాన్‌స్టిట్యూషన్ ప్రకారముచేశారో బోధపడుటలేదు Statute ప్రకారము అంటే డిప్యూటీ మినిస్టర్సును వేసుకోవచ్చును—దానికి శాసనసభ చట్టము చేయాలి ఈ State Ministers ను వేయటం anomalous position గాఉంది వారు ముందువరసలో కూర్చొనుటకు వీలులేదు కనుక వెనుక రెండవ వరుసలో కూర్చొనుటకు వారిని ఏర్పాటు చేసినట్లున్నారు Constitutional గా వారి position సరిగాలేదని అది తెల్పుకోవాలని చెబుతున్నాను.

మనరాష్ట్రానికి సంబంధించి కేంద్రీకరణతో పూర్తిగా హతమారిపోతున్నాము,

Finance Commission report లో ఇలా వ్రాశారు

"A more important and even disturbing feature is that the States are becoming dependent on Central assistance on an ever increasing scale. This arises partly out of the impact of committed expenditure on completed plan projects and partly for other reasons. This increasing dependance is halting on the one hand the accountability of the State's cabinet to their Legislature and on the other hand it is coming in the way of development of greater responsibility in their administration".

దాదాపు మనము జిల్లాబోర్డుల పరిస్థితిలోకి వచ్చాము ప్లాను అంతా కేంద్రమే తయారుచేసి మనమీద పెడుతుంది దానిని సరిచూసే అవకాశముకూడ మనకులేదు ఖర్చులు తగ్గించాలని చెబుతున్నారు మొన్న గాడ్గిల్‌గారు రాజీనామా ఇచ్చారు ఎందుకు రాజీనామా ఇచ్చారు? అని అడిగితే "నేను ఇక్కడ ఉన్నందువల్ల గవర్నమెంట్‌కు హెచ్చుఖర్చుతప్పితే నేనుచేసేపని ఏమీ కనుపించటములేదు, ఊరికే కూర్చోనేబదులు మానుకొంటే నయమనే ఉద్దేశ్యముతో మానుకొన్నాను" అన్నారు మనము మన ఎడ్మినిస్ట్రేషన్‌లో ఎంత దుబారా చేస్తున్నామో దీనినిబట్టి తెలుస్తుంది. మనము బ్లాక్ డెవలప్‌మెంట్సు అని ప్రారంభించాము మొదట బ్లాక్స్ డెవలప్‌మెంట్‌కోసము పనిచేశాయి కాని ఇప్పుడవి డెవలప్‌మెంటల్‌బ్లాక్స్ అయిపోయాయి అన్ని డిపార్టుమెంట్సుమాదిరే అక్కడకూడ ఎడ్మినిస్ట్రేషన్ స్తంభించిపోయింది కాబట్టి ఇప్పుడున్న బ్లాక్స్ స్ట్రక్చర్‌ను మార్చి, ఒక ఆఫీసర్‌ను మాత్రమే ఉంచి, కొద్ది స్టాఫ్‌ను మాత్రమే వేసి, అక్కడ డెవలప్‌మెంట్ చేయించాలని కోరుతున్నాను అక్కడ ఎంత పని చేయించాలి అన్నది ఆలోచించాలిగాని అక్కడ ఎంతమంది ఆఫీసర్సును వేశాము అన్నది ఆలోచిస్తే ప్రయోజనం లేదు మనం ఈ రోజున టాక్సేషన్ పెంచుతున్నాము టాక్సేషన్ పెంచకపోతే, డెవలప్‌మెంటల్ స్కీములు ఎట్లా జరుగుతాయి అంటున్నారు క్రిందటి ప్లానులో ఎంత టాక్సువేశారు? ప్లానింగ్ కమీషన్ 11 కోట్లు టాక్సు వేయమంటే మన ప్రభుత్వం 22 కోట్ల టాక్సు వేసింది ఒక్క మన స్టేటు తప్ప, ఇతర స్టేట్సు ఏవీ అంత టాక్సు వేయలేదు. ఇతర స్టేట్సువారు చాలా తగ్గించి టాక్సువేసుకున్నారు ; కాని మనం ఎక్కువ టాక్సు వేశాము. ఈ ప్లాను వల్ల ఎవరికి ఉపయోగం వస్తున్నది అన్నది చూడాలి. అడుగు వాడికి ప్లానువల్ల ఉపయోగం రాలేదు. ప్లానుయొక్క ఫలితంవాడు అనుభవించటం లేదు ధరలు విపరీతంగా పెరగటం, అధికారులలో లంచగొండితనం——ఈ రెండింటి మధ్య సామాన్య మానవుడు నలిగి పోతున్నాడు నిరుద్యోగ సమస్య పెరిగి పోతున్నది. నిరుద్యోగ సమస్యనుండి యువకులను రక్షిస్తున్నామా అంటే "మనకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిస్ ఉన్నవి" అంటున్నారు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో

1 లక్షా 26 వేలమంది రిజిష్టర్ చేయించుకొంటే, 25 వేలమందికి ఎమందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చినవి దేశంలో అన్ఎంప్లాయిమెంట్ పెరిగి పోతున్నది మనకు ఇన్ఫ్లేషన్ వచ్చింది గనుక టాక్సేషన్ పెంచుతామంటున్నారు శ్రీ టి టి కృష్ణమాచారిగారు కేంద్ర మంత్రి అయినారు పోర్ట్ఫోలియోలేని మంత్రి అయినారు ప్లానింగ్ కమీషన్కు వైస్ప్రెసిడెంట్ అయినాడు డెఫిసిట్ ఫైయినాన్సింగ్ ఒకమందుగా వాడండిగాని రోజూ వాడవద్దు అన్నాడు. ఈ టాక్సేషన్వల్ల సమాజాన్ని కృంగతీసే పరిస్థితి వస్తుంది మనది రిగ్రసిప్ టాక్సేషనా, ప్రోగ్రెసివ్ టాక్సేషనా అన్నది ఆలోచించాలి "మేము లాండు సీలింగ్ పెట్టాం" అన్నారు కాని, 45 ఎకరాల మాగాణి భూమిమీద సీలింగ్ లేదండి పెద్దవారిపై ఎగ్రికల్చరల్ ఇన్కమ్టాక్స్వేసి డబ్బు సంపాదించటానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు ఇవాళ ఉన్న ప్రభుత్వం పెద్ద రైతాంగం చేతిలో ఉన్నది గనుక, ఎగ్రికల్చరల్ ఇన్కమ్టాక్స్ వేయరు జమిందార్లు, పాత జమిందార్లు, కొత్త జమిందార్లు—వీరందరూ ఈనాడు ప్రభుత్వంలో ఉన్నారు ఈతరానివాడు నీటిలోకి దిగితే—అతడు ఈతరాక అవతల ఇంకొకణ్ణి పట్టుకొంటే— అవతలవాడు కూడాపోలేక ఇద్దరూ మునిగిపోతారు ఈత ఈదలేనివాళ్ళు సముద్రంలోకి దిగిన పద్ధతిలో ఈ ప్రభుత్వములోని వారు జమిందార్లను కాపలించు కొంటున్నారు వారు మిమ్మల్ని క్రిందికి లాక్కుపోతారు మనం కేపిటలిస్టిక్ పేట్రన్లోకి పోవటంలేదు, ఇండస్ట్రియల్ సెటప్లోకి పోవటంలేదు డెమాక్రసీలో ఫ్యూడల్గా ఉన్నవారిని మరింత పైకి తీసుకువచ్చి క్రింద జనాన్ని చంపేస్తున్నారు అయితే మేము ఓటు హక్కు ఇచ్చాముకదా అంటారు. ప్రజలకు ఓటు హక్కు వచ్చింది మీారేదో ఘనకార్యం చేసినందువల్లకాదు ఇదివరకు పెద్దలు అనేక త్యాగాలు చేసినవారు ఉన్నారు మీరు రోజూ ఖర్చుచేసినప్పటికీ తరిగిపోనంత కేపిటల్ వారు చేసిన త్యాగములో ఉన్నది ఆ కేపిటల్ అయిపోయిన రోజున మిమ్మల్ని పలుకరించేవారు లేకుండా పోతారు ఆ సాంప్రదాయాలలో నేను పుట్టాను గనుక, ఆ ట్రెడిషన్ నిలపాలనే కోరిక ఇప్పటికీ నాకు ఉన్నది కనుక, ఇప్పటికీ కాంగ్రెసులో కొందరు ఆ బాధపడుతున్నారు గనుక—వారిని నేను ఎడ్రస్ చేస్తున్నాను అసలు కాంగ్రెస్ పార్టీయొక్క ప్రాతిపదిక పోయింది క్రొత్త మిక్స్చర్ వచ్చిపడింది ఇట్టి పరిస్థితిలో ఈ ప్రభుత్వం సోషలిస్టు సమాజాన్ని నిర్మించలేదు కేపిటలిస్టు సమాజం అసలురాదు మిడిల్క్లాస్ పీపుల్ను ఈ ప్రభుత్వం బ్రతికించలేదు లోయర్ మిడిల్క్లాస్ పీపుల్సంగతి ఈ ప్రభుత్వానికి పట్టలేదు ఎన ప్రభుత్వం భూస్వాములచేతిలో నడుస్తున్నది. భూస్వాములు, పెట్టుబడిదారులు, వడ్డీ వ్యాపారస్థులు. బ్లాక్మార్కెట్దార్లుయొక్క చేతిలో యీనాడు ప్రభుత్వము ఉన్నది. ప్రభుత్వంవారు మనకు లెక్కలు చూపిస్తున్నారు ఈ లెక్కలు ఒక జగ్లరీ క్షమించండి—ఆ మాట అనటం అంత మంచిదికాదు, డబ్బులేదన్నారు ఎకౌంట్స్లో తేడావచ్చింది అన్నారు (చేజెంస్ ఇన్ ది క్లాసిఫికేషన్) ఆదాయంలో 12 కోట్లు చూపించారు ఆ ఎకౌంట్లో ఇంకా 10 కోట్లు చూపిస్తే—ఆ ఎకౌంట్ సరిపోయేది. (చేంజెస్ ఇన్ ది క్లాసిఫికేషన్) Changes in the classification—అని 12 కోట్ల 3 లక్షల రూపాయలు అందులో చూపించారు. 113 కోట్ల రూపాయాలు రెవిన్యూ ఎక్స్పెండిచర్ చూపించారు; రెవిన్యూ ఇన్కమ్ 115 కోట్లు చూపించారు. మొత్తం ఎకౌంటబుల్ కాకుండాపోయిన ఎమవుంట్ తేడా ఎంత వస్తున్నదంటే—91 లక్షల ఎమవుంట్ ఏమైనదో లెక్క తేలటంలేదు. 115 కోట్లు ఉంది. 113·25 కోట్లు తీసివేశారు. 1 కోటి 75 లక్షలు వచ్చింది. ఒకకోటి 75 లక్షలకు (లైక్లీ క్లోజ్డ్ బేలన్సు) likely closed balance ఎంతన్నారు ? ఈ సంవత్సరం 7 కోట్ల 15 లక్షలు, క్రిందటి సంవత్సరం 6 కోట్ల 31 లక్షలు పోతే 84 లక్షలు. ఈ 175 లక్షలలో 84 లక్షలు తీసివేస్తే 91 లక్షలు వచ్చింది.

ఆ 91 లక్షలు ఏమైలయినవి? అది ఎకౌంట్ పొరపాటా? లేకపోతే నాపొరపాటా? నా పొరపాటైతే చెప్పండి దిద్దుకొంటాను లేదా ప్రభుత్వపొరపాటు అయితే సరిచేయండి డెమాక్రసీలో—ప్లానులో—ఎక్కువ పబ్లిసిటీ ఇవ్వాలని అంటారు కాని మన ప్రభుత్వముయొక్క పాలసీ ఏమిటంటే,—ఎవడికీ ఏమీ చెప్పకుండా ఉండటము ఇదివరకు ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సుఅని ఉండేవి ప్లానింగ్‌లేని రోజుల్లో, ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సు ఏ డిపార్ట్‌మెంటుకు ఆ డిపార్ట్‌మెంట్‌వచ్చేది ఇప్పుడేమి చేశారు? ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్ట్సులు ఎత్తివేశారు కనీసము అవి సంవత్సరానికి కాకపోతే రెండుసంవత్సరాలకైనా వచ్చేవి ఇప్పుడు అన్నీకలిపి ఒక మూటగా స్టేట్ అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు అని ఇచ్చారు లేటెస్ట్‌గా ఇచ్చిన దాంట్లో—లాండ్ రెవిన్యూద్వారా ఎంత ఇన్‌కమ్ వస్తున్నదని ఎక్కడా కనుపించలేదు అందులో ముఖ్యమైన విషయాలుగురించి చెప్పలేదు త్రాగినవారి సంఖ్య ఎంతో, ఎన్నికేసులు పెట్టబడినవో ఆ లెక్కంతా చెప్పినారు అసలు ఈ రిపోర్ట్సులో ప్రజలకు ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి ఈప్రభుత్వము యీశాసనసభకు ఏడిపార్టుమెంట్‌లో ఎంత ప్రోగ్రెస్ జరిగిందో ప్రోగ్రెస్ రిపోర్టు ఇచ్చారా అంటే లేదు 61–62 ప్రోగ్రామ్ మొన్న పదిరోజులక్రిందట ఇచ్చారు. ఈసంవత్సరము ప్రోగ్రెస్ రిపోర్టు ముందు సంవత్సరానికి ఇస్తారు ఎసెస్‌మెంట్ కమిటీని వేశారు ఇవ్వాళ మనరాష్ట్రాన్ని చీఫ్ సెక్రటరి—జిల్లా—కలెక్టర్—వీరిద్దరినెత్తిన పెట్టేశాము చీఫ్‌సెక్రటరీ మనమాట వినకపోతే ఆయన గతి అధోగతి కలెక్టర్ మనమాట వినకపోతే అయనను ట్రాన్స్‌ఫర్‌చేస్తాము చీఫ్‌సెక్రటరీని అంత త్వరగా ట్రాన్స్‌ఫర్‌చేయటానికి వీలులేదు ఎన్ జి ఒ లు జీతాలన్నీ సరిచేశామన్నారు వారి పేరుతో గెజిటెడ్ ఆఫీసర్స్‌కు హెచ్చుజీతాలు ఇచ్చారు ఎన్ జి ఒ ల జీతాల విషయములో ఎన్నో ఎనామలీస్‌ఉన్నవి ఈ పరిపాలనా వికేంద్రీకరణవల్ల కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నవి స్కూల్స్‌జిల్లా పరిషత్‌లకు ఇస్తారు. కాని వాటికి డబ్బు ఇవ్వరు టీచర్స్ డబ్బు అడిగితే పరిషత్‌వారు మాదగ్గరడబ్బు లేదంటారు ప్రభుత్వాన్ని అడిగితే అవి ఎటానమస్‌బాడీస్, వారి విషయములో మేము మాట్లాడటానికి వీలులేదు అంటారు ప్రభుత్వం ఇచ్చేడబ్బు పరిషత్‌వారు ఇంకో ఎకౌంట్‌కు వాడుకొంటారు అక్కడి పరిస్థితి ఆవిధంగాఉన్నది అధికార వికేంద్రీకరణ చేశామంటారు కాని అక్కడి లోకల్‌బాడీస్ 44 బల్బులుకొనాలన్నా ఇక్కడ సెక్రటేరియట్ వారి పర్మిషన్‌కావలసిఉంది పశ్చిమ గోదావరిజిల్లాలో ఒక గ్రామములో కావలసిఉంది, 44 ఎలక్ట్రిక్‌బల్బులు కోరారు కాని ఇక్కడివారు అందుకు పర్మిషన్ ఇవ్వలేదు తర్వాత 34 బల్బులు కొనటానికి పర్మిషన్ ఇచ్చారు. మిగిలిన పది బల్బులకోసం కరస్పాండెన్స్‌కొరకు వందరూపాయలైనవి లైట్లు వేసుకోటానికికూడ పంచాయితీలకు అధికారములేదు వారు ఇక్కడున్న సెక్రటేరియట్‌కు వ్రాసుకోవలసివచ్చింది ప్రభుత్వం ప్రతివిషయములోనూ ఇంటర్‌ఫియర్ అవుతున్నది అక్కడ తమగ్రూపు ఎలక్షన్స్‌లో ఎలక్టుకాకపోతే వాటిని రద్దుచేస్తు ఆర్డర్స్ ఇసారు కోర్టులకు పొండి అంటారు కోర్టుమీద ప్రెషర్ తీసుకురండి నేను హైకోర్టు గురించిమాట్లాడ కూడదు తక్కినకోర్టులు గురించి చెప్పవచ్చును హైకోర్టుగురించి మాట్లాడితే చిక్కువస్తుంది వాడిని పంపించి, వీడిని ంపించి, ఏమాంతంగా స్టే ఇచ్చినా ఏ ఇబ్బంది ఉండదు. ఇది డెమాక్రసా? ఇది డీసెంట్రలైజేషనా?—అని అడుగుతున్నాను

ఈవిధముగా జరగడానికి కారణము ఏమిటి? ఇది డీసెంట్రలైజేషనా, ఇది డెమోక్రసియా లేక వికృతీకరణ స్వరాజ్యమా? ఎవరిచేతిలో అధికారము ఉన్నది ప్రభుత్వం ఈ పరిపాలన సాగించదలచుకున్నట్లయితే ఒకబిల్లు తీసుకురండి. ఎక్కడ ఏ order లో పొరపాటుఉన్నా దిద్దుకోడానికి మాకు సర్వాధికారాలు ఉన్నాయి అనే Invincible Act ఒకటి తీసుకువస్తే మేము దానిచుట్టూతిరిగి దండంబెట్టి సర్వం మాకు (ప్రభుత్వానికి) ఒప్పజెప్పిపోతాము. అప్పుడు dictatorship అవుతుందో దాని తాత

అవుతుందో తెలియదు లేదు, Democracy లో నడుస్తుంది అంటారా ప్రతి issue మీద people కు responsible అవండి జిల్లా పరిషత్ ఏమిచేయవచ్చునో ప్రభుత్వముఇచ్చే ఆర్డర్లు ఎవరికీ తెలియవు గవర్నమెంటు సెక్రటరీకి తెలుసు, జిల్లా పరిషత్ సెక్రటరీకి తెలుసు President కు కూడ కాగితమువీూద సంతకముచేసేదాక తెలియదు అందుచేత ఏమి సౌకర్యాలు జరుగుతున్నవో తెలియవు Lapse అయిపోతున్నవాటికి lapse అయిపోయిన తర్వాత లయిపోయింది అంటారు అది ఏమిటంటే వాళ్లకు మేము డబ్బు ఇస్తున్నాము అంటారు. ఎవరికి డబ్బు ఇస్తున్నారు? దగ్గిర ఆనుకొని ఉన్నవాళ్లకు పని చేయకపోయినా ఇచ్చి తప్పుడులెక్కలు వ్రాస్తున్నారు పిల్లవాడు పీక సంపాదించి గాలి ఊది గాలిపోసి దానిలోసగం కోసుకోమంటాడు కోస్తే ఉన్నగాలికూడ పోయింది. అలాగే ప్రభుత్వంకూడ ఈవిధముగా పంట ఉన్నదికదా అని కొయ్యడం మొదలుపెడితే సమాజాన్నే నాశనం చేసినవారు అవుతారు ప్రభుత్వంయొక్కకోరిక మాకోరిక Welfare State కావాలని Socialistic pattern సంగతి అట్లా ఉంచి feudal pattern కాకుండాచేయండి Welfare State సంగతి అట్లాఉంచి depressed State కాకుండా చూడండి రైతాంగముస్థితి ఎట్లా ఉన్నదో మనవిచేసి అంతటితో ముగిస్తాను Planning వల్ల అభివృద్ధి ఎవరికి వచ్చింది అనేది కొద్దినెలల్క్రిందట జాతీయ నమూనా సర్వేవారు కొన్ని పరిశీలనలు చేశారు. వారు ప్రకటించిన అంకెలవల్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది. వారి అంకెలప్రకారము దేశములో 2 కోట్ల మంది ప్రజలసగటు సాలీనా ఆదాయం 38 రూపాయలు మాత్రమే, 4 కోట్లమంది ప్రజల సాలీనా ఆదాయం సుమారు 70 రూపాయలు, 6 కోట్లమంది ప్రజల సాలీనా ఆదాయం 101 రూపాయలు, 8 కోట్ల మంది సగటు సాలీనా ఆదాయం 118 రూపాయలు ఇంక 10 కోట్లమంది సగటు సాలీనా ఆదాయం 125 రూపాయలు. వీరందరిని తీసివేస్తే మిగిలినవారు 200, 300, 600 సంపాదించుకొంటున్నారు వీళ్లను కూడ తీసివేస్తే 1,000, 4,000, 5,000 రూపాయలు higher status లో ఉన్నవాళ్లు కావలసినంత సంపాదించుకుంటున్నారు. Middle stage కాంగ్రెసును ఆనుకొని ఉన్నటువంటిది, black market లలో వాటాలలో సంపాదించుకుంటున్నది వాళ్లమీద పునాదిగా మీరు (ప్రభుత్వం) ఉంటున్నారు. వారిని ఎప్పుడైతే బలపరచరో ఆపూట మిమ్మల్ని వారు బలపరచరు ప్రజలదగ్గరకుపోయే పరిస్థితిలేకుండా ఉంటుంది. అందువల్ల social base ఎక్కడైన ఉండడానికి, socialist plan కు పోవడానికి ఈప్రణాళిక లాభంలేదు. ఈ taxation లాభంలేదు దీనిని మార్చుమని కోరుతున్నాము

<u>శ్రీ పూల సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం)</u> :—అధ్యక్షా, మన ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన budget socialist వ్యవస్థకు అనుగుణంగాలేదు The rapid growth of Public sector investment and output will considerably further the objective of the Socialistic pattern of society.

ప్రభుత్వ యాజమాన్యముక్రిందఉన్న Commercial undertakings మూడింటిని, ప్రభుత్వానికి ఎక్కువ shares ఉన్నప్పటికి ప్రైవేట్ యాజమాన్యముక్రిందికి తీసుకుపోవడానికి, Joint Stock Companies క్రిందికి తీసుకుపోవాలని ప్రయత్నంచేస్తున్నారు ఇది socialistic pattern of society కి అనుగుణంగా ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాము. ఈ Commercial undertakings లో అంకెలను తీసుకొనేటట్లయితే, దానిలో మనకు వచ్చే ఆదాయం సంవత్సరం సంవత్సరానికి పెరుగుతోంది. 1957–58 వ సంవత్సరంలో 1,667 టన్నుల పేపరు ఉత్పత్తికాగా

అందులోమనకు రు 53,111 లు ఆదాయంవచ్చినది 1958–59 లో 2,311 టన్నులు ఉత్పత్తి కాగా రు 1,35,305 లు net income వచ్చినది 1959–60లో 2,533 టన్నులు కాగితము ఉత్పత్తికాగా రు 3,25,655 లు ఆదాయిం వచ్చినది Latest గా ఇచ్చిన figures ప్రకారంకూడ 2 లక్షల చిల్లర ఆదాయం 1962–63లో వచ్చినట్లుగా budget estimateలో ఉన్నది గవర్నమెంటు సిరామిక్ ఫ్యాక్టరీకూడ 1957–58 లో రు 1,46,727 ఆదాయం వచ్చినది 1962–63 లో రు 2,25,760 లు ఆదాయం ఎచ్చినది మూడవది Block glass works. దీనిలో కూడ planned capacity పెరుగుతోంది సంవత్సరానికి 3 లక్షలరూపాయలు ఆదాయంరాగా దీనిలో ఖర్చులు రు 2,17,200 లు పోతే రు 82,200 లు ఆదాయంవస్తున్నది ఇలా ఆదాయం వచ్చినప్పుడు ఈ కంపెనీలను మరల Joint Stock Company ల క్రిందకు తీసుకొనిపోవడంలో ఉద్దేశ్యం ఏమిటో నాకు అర్థంకావడంలేదు Socialistic Pattern of society కి అనుగుణంగా యివ్వాలి లేదా మనచేత కానితనం అయినా కావాలి ఈరెంటిలో ఏదో ఒకటి కావాలి Joint stock company కి యివ్వాలని ప్రభుత్వం తీర్మానించడంవల్ల లాభం ఏమిటి? 51 నుంచి 60 వంతుల వాటాలు ప్రభుత్వానికి ఉంటాయి తక్కిన వాటాలన్నీ ప్రైవేటువారికిపోతాయి అప్పుడు ఆదాయం ఆమేరకు తగ్గిపోతుంది Joint Stock Company ఏర్పాటు అయితే income tax పడుతుంది దానివల్ల మనకు వచ్చేలాభం ఏమిటో నాకు బోధపడడంలేదు 1960-61 budget 1961–62 budget, యివన్నీ ఒకసారి తిరగవేసిచూస్తే lopsided జరగడమోలేదా చేతకాక lapse కావడమో జరుగుతోంది దానికి రెండుమూడు ఉదాహరణలు యిస్తున్నాను 2 వ plan లో విద్యుచ్ఛక్తిపై 38 కోట్ల 53 లక్షల రూపాయిలు ఖర్చుచేశారు సంవత్సరాల వారీగా ఖర్చుఅయిన మొత్తములు చూడండి 1956–57లో 10,24,00,000 1857–58లో రు 7,56,00,000. 1958–59లో రు 5,32,00,000 1959–60 లో రు 6,72,00,000 1960–61లో రు 8,69,00,000 ఒకసంవత్సరం 10 కోట్లు, రెండవ సంవత్సరం 7 కోట్లు, మూడవ సంవత్సరం 5 కోట్లు, 4వ సంవత్సరం 6 కోట్లు, తర్వాత 8 కోట్లు ఈవిధంగా graphical గా పెరగడం క్రిందికిరావడం, ఇంకా క్రిందికిరావడం మరల కొద్దిగా పెరగడం జరిగింది ఈ విధానం సక్రమంగాలేదు మొత్తం అంతా 5 సంవత్సరాలలో ఖర్చుపెట్టాలి కనుక ఆఖరిసంవత్సరాలలో వచ్చేటప్పటికి wasteful expenditure బ్రహ్మాండంగా ఉంటుంది. Quality కూడ సక్రమంగా ఉండదు అలాకాకపోతే మొత్తమంతా ఖర్చు పెట్టలేదు కాబట్టి మురిగిపోయినట్లుగా భావించవలసివస్తుంది Lopsided గా ఖర్చుపెట్టి నప్పటికీ దానివల్ల ప్రభుత్వానికి ఏమాత్రం లాభంలేదు పైగా ప్లాన్‌లు సక్రమంగా జరగవు దానివల్ల ప్రజలకు ఫలితాలుదక్కవు అని మనవిచేస్తున్నాను అదేవిధంగా వ్యవసాయంపైన ఖర్చుపెట్టినదిచూస్తే 1956–57 లో రు 3,08,00,000, 1957-58 లో రు 5,05,00,000, 1958-59 లో 7,19,00,000, 1959–60 లో 9,62,00,000, 1960–61 లో రు 12,43,00,000. నేనుచెప్పిన దానికి సరిగా సరిపోయింది 3 కోట్లు, 5 కోట్లు 7 కోట్ల చిల్లర, 9 కోట్లు, 12 కోట్లు ఆఖరికివచ్చేటప్పటికి మొత్తాన్ని ఒంటా దాదాపుగా 4 వంతులు ఖర్చుపెట్టవలసియున్నది Plan మొతానికి power క్రింద రు 64,94,00,000 ఖర్చుపెట్టవలసియున్నది. దీనిలో రు. 10,12,00,000 మాత్రమే ఖర్చుపెట్టాము ఇప్పుడు రు 9,09,00,000 ఖర్చుపెట్టబోతున్నాము ఈ budget సంవత్సరము పూర్తివరకు ఈరెండు సంవత్సరాలలో ఖర్చుపెట్టవలసిన మొత్తం దాదాపు 26 కోట్లు అయితే రు 6,79,00,000 తక్కువ ఖర్చుపెడుతున్నాము ఈరకంగా ప్రతిసంవత్సరం ఖర్చుపెట్టుతూ

ఉంటే మనం ఖర్చుపెట్టవలసినటువంటి రు 64,94,00,000 ఖర్చుపెట్టలేము ఆఖరు సంవత్సరాలలో తొందర తొందరగా ఖర్చుపెట్టవలసివస్తుంది లేదా lapse అయింది అని చెప్పవలసివస్తుంది

ఈ ప్రణాళికలు దూరదృష్టితో రచించబడినవి కావని మనవిజేస్తున్నాను దేనిమీద ఎంత ఖర్చుపెడితే మనకు త్వరగా, ఎక్కువగా ఆదాయమువస్తుందనే విషయాలు గమనించి వాటిపై ఎక్కువగా ఖర్చు చేయవలసిన అవసరముంటుంది కాపిటల్ ఔట్‌లె పై గనుక ఎక్కువగా ఖర్చుపెడితే మనకు క్విక్ రిటర్న్‌వస్తుంది. కాని, ప్రభుత్వం అన్-ప్రొడక్టివ్ ఐటమ్స్‌పై ఎక్కువగా ఖర్చుపెడుతున్నది తప్ప కాపిటల్ ఔట్‌లెపై మాత్రం ఖర్చుపెట్టడంలేదు దీనివలన ఎక్కువమందికి ఉద్యోగావకాశాలుకూడ మనంచూపించడానికి అవకాశముంటుందని, ప్రభుత్వానికి అదనంగా ఆదాయంవస్తుందని నేను మనవిజేస్తున్నాను కాని, దూరదృష్టితోమాత్రం ప్రణాళికలు రచించబడడంలేదు ఈనాడు మన ప్రభుత్వం కేంద్రానికి డెట్ సర్వీసెస్ క్రింద పదికోట్ల రూపాయలచిల్లర చెల్లించవలసివస్తున్నది దీనివలన మన పెట్టుబడి దెబ్బతింటున్నది ఇది సక్రమమైన పద్ధతికాదు. దీనినుండి బయటపడడానికి ప్రయత్నించాలని చెబుతున్నాను

అసలు ఈ బడ్జెటును అదనపుపన్నులు వేయకుండానె నిర్వహించవచ్చునని నా లభిప్రాయము అందుక అనేక మార్గాలున్నాయి కార్పొరేషన్ టాక్సెస్‌గానివ్వండి, అప్పులు కానివ్వండి, అనేక రూపాలలో మన కేంద్రానికి 90 కోట్ల రూపాయిలవరకు చెల్లించవలసివస్తోంది దీనిపై వడ్డీలేకుండా చూడాలి. పెద్ద పెద్ద పెట్టుబడిదార్లయినా టాటా, బిర్లాలకు 9, 10 కోట్లవరకు వడ్డీలేకుండా ఇస్తున్నకేంద్రం పరిశ్రమలలో వెనుకబడిన ఆంధ్రప్రదేశానికి వడ్డీలేకుండా అప్పులు ఇవ్వడం అవసరం అందుకు కేంద్రముపై మ ప్రభుత్వము వత్తిడితేవలసివుంది తర్వాత, మన బడ్జెటులో చార్జ్‌డ్ ఎక్స్‌పెండిచర్ ఎక్కువగావున్నది గవర్నరుగారి జీతభత్యాలు మొదలగునవి ఇందులోకి వస్తాయి చార్జ్‌డ్ ఐటమ్స్‌క్రింద నాలుగులక్షల ముప్పైవే నూరు రూపాయిలు, వేజ్ లక్కౌంట్‌క్రింద నాలుగులక్షల డెబ్బైఏడువేల ఆరువందల రూపాయిలు, మొత్త తొమ్మిదిలక్షల ఏడువేల ఏడువందల రూపాయలు మొత్తం వీరిక్రింద ఖర్చుపెడుతున్నారు. ఒక ఉద్యోగి యిన్నిలక్షలు ఖర్చుపెట్టడం సమంజసంకాదు దీనిని సవరిస్తే మనకు చాలాడబ్బు మిగులుతుంది

ఇంతకుముందు వావిలాల గోపాలకృష్ణయ్యగారు బ్లాకు అడ్మినిస్ట్రేషన్‌గూర్చి మనవిజేశారు ఇప్పుడు స్టాఫ్‌లోని ముగ్గురు నలుగురుతప్ప తక్కినవారంతా దండగ అని మనవిజేస్తున్నాను. 49 కోట్ల 95 లక్షల ప్లాన్ వేసుకుంటే, ఇందులో 16 కోట్లపై చిల్లర అడ్మినిస్ట్రేషన్ ఖర్చులక్రిందపోతున్నది ఇదంతా దండ దండగ, దండగ అని చెబుతున్నాను. బి డి ఒ, ఇ.ఒ. ఫర్ అగ్రికల్చర్, వెటర్నరీ డాక్టర్ వీరుతప్ప తక్కి వారంతా శుద్ధదండగ. ఇది అందరికీ తెలిసిన విషయమే. సిబ్బందిని తగ్గించడంద్వారా అక్కడ జరిగే చా దుభారాను మనం అరికట్టగలమని, చాలా మొత్తాన్ని మిగుల్చుకొనగలమని మనవిజేస్తున్నాను. అందువ మనం భూమిశిస్తు పెంచవలసిన అవసరంలేదు, యితర విధాలైన పన్నులేమీ కూడా వేయనవసరంలేకుండ యీ ప్లాన్‌ను సక్రమంగా అమలుజరుపగలము.

మరొక ముఖ్యమైన విషయమున్నది. డైరెక్టరేట్స్‌ను సెక్రెటేరియట్‌లో మెర్జ్‌చేస్తే మనం చా మొత్తాన్ని మిగుల్చుకొనగలము. ఒక్క సివిల్ సెక్రెటేరియట్‌పైననే మనం ఒకకోటి నలభైనాలుగులక్ష ముప్ఫై ఆరువేల రూపాయిలవరకు ఖర్చుచేస్తున్నాం. బోర్డు ఆఫ్ రెవిన్యూపై పది లక్షల అరవైరెండు వరకు ఖర్చుపెడుతున్నాం? ఇట్లాగే ఇతర డైరెక్టొరేట్స్‌పై పెద్దపెద్ద మొత్తాలు మనం ఖర్చుపె ట్టారు. ఈడైరెక్టొరేట్స్ అన్నీ సెక్రెటేరియట్‌లో కలిపివేస్తే మనకు ఎంతో మొత్తం మిగలడా

అవకాశముంటుంది ఆదాయంరాని ఐటమ్స్‌పై మనం పెద్దపెద్ద మొత్తాలు ఖర్చుపెడుతున్నాం. వాటిని వెంటనే అరికట్టవలసిన అవసరం ఎంతైనావున్నది అగ్రికల్చర్ ఇన్‌కంటాక్సుపై పదిహేనువేల రూపాయిల వరకు ఖర్చుపెడుతున్నాం దీనివలన మనకు ఆదాయమేమీలేదు ఇటువంటివాటివలన మన ఆర్థిక పరిస్థితికి దెబ్బయేగాని, లాభమేమీలేదు అలాగే మంత్రుల జీతాలుకూడ చూడండి 1961–62 లో ఆరులక్షల అరవై అయిదువేల ఆరువందల రూపాయిలు మంత్రుల జీతాలక్రింద ఖర్చుచేయడం జరిగింది 1962–63 సంవత్సరం వచ్చేప్పటికి అది ఎనిమిదిలక్షల యాభై తొమ్మిదివేల రూపాయిలైపోయింది అంటే రెండులక్షల రూపాయిలవరకు పెరిగిందన్నమాట ఇలా పెంచుకుంటూపోవడం మంచిపద్ధతికాదు అదేవిధంగా కొన్ని దండగమారి డిపార్టుమెంటులున్నాయి వాటిలోపెట్టేఖర్చువలన మనకు ఆదాయమేమీరాదు ఫిషరీస్ డిపార్టుమెంటును చూడండి కొన్నిచోట్ల వాటివలన మనకు ఆదాయమేమీలేదు ఇంకా అవి ఫంక్షన్ చేస్తూనేవున్నాయి తర్వాత, బడ్జెటుకు, రివైజ్డు బడ్జెటుకు ఏమాత్రమూ సంబంధంలేకుండా పోతున్నది. ఏమాత్రము దూరదృష్టిలేకుండా వీటిని తయారుజేయడం జరుగుతున్నది ఆర్థికవేత్త ఎప్పుడూ చాలా దూరదృష్టితో ఈవిషయాలను గమనించవలసివుంటుందని మనవిజేస్తున్నాను బడ్జెటులో చూపిన అంకెలు, ఐటమ్స్ రివైజ్డుబడ్జెటులో కనబడవు. బడ్జెటులోలేని కొత్త ఐటమ్స్ రివైజ్డుబడ్జెటులో కనబడడం జరుగుతుంది ముందుచూపిన మొత్తానికి తర్వాతచూస్తే మొత్తానికి అసలు సంబంధమేవుండదు అనేక ప్రాజెక్టులున్నాయి వాటికై కేటాయించిన మొత్తాలు అసలు ఖర్చుపెట్టకపోవడం జరుగుతున్నది ఉదాహరణలు అనేకం చెప్పవచ్చును కర్నూలు ప్రాంతంలో గాదిలి బండ ప్రాజెక్టు తీసుకోండి , మూసి ప్రాజెక్టును తీసుకోండి. చూపించిన మొత్తాలు ఖర్చుచేయడంలేదు ఇది చాలా పొరబాటైన విధానం బడ్జెటులో చూపించిన మేరకు, కొంతను అయిన మొత్తాలు వాటిక్రింద తప్పకుండా ఖర్చుచేసేటట్లు చూడాలి అలాగే నాలుగు ప్రాజెక్టులలో కాస్తకాస్త పనులు చేయడంకాకుండా ఒక్కొక్కప్రాజెక్టుపై కేంద్రీకరించుకుంటూపోతే త్వరగా ప్రతిఫలం రావడానికి అవకాశముంటుంది ఆవిధముగా చేసినప్పుడే మన ఆర్థిక పరిస్థితులు చక్కబడడం, అదనపుపన్నులు వేయవలసిన అవసరంలేకపోవడం, ప్రణాళికలను సక్రమంగా అమలుజరపడానికి అవకాశం కలగడం జరుగుతుందని మనవిజేస్తూ నా సూచనలను దృష్టియందుంచుకొనవలసిందిగా ప్రభుత్వానికి తమద్వారా తెలియజేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ టి సన్యాసినాయుడు (గజపతినగరం) —అధ్యక్ష మహాశయా, ఆర్థికమంత్రి బ్రహ్మానంద రెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని సూచనలుచేస్తూన్నాను ఇది ప్రణాళికా కాలం, మనం 305 కోట్ల రూపాయలకు మూడవ పంచవర్ష ప్రణాళికను ఏర్పాటుచేసుకున్నాము. నీటివసర్లు, విద్యుచ్ఛక్తి మున్నగువాటికోసం ఎక్కువడబ్బు ఖర్చుచేయడం బాగానేవున్నదికాని, ఆఖర్చుచేసేడబ్బు వెనుకబడిన జిల్లాలకు, పేద ప్రజానీకానికి సక్రమంగా ఉపయోగపడడంలేదని నాకు అనిపిస్తోంది. దేశంలో అనేకమైన పెద్దపెద్ద ప్రాజెక్టులను ఏర్పాటుచేసుకొంటున్నాము ఏవోకొన్ని కారణాలవల్ల పనులు చురుకుగా సాగక పోయినా సాగించాలనేకోరిక ప్రభుత్వానికున్నది, ప్రయత్నంచేస్తున్నది విశాఖపట్టణముజిల్లాకు సంబంధించినంతవరకు తడికూడి, గంటికొండ ప్రాజెక్టులున్నవి. అక్కడ చంపావతి, వరహా, తాండవ, గోస్తనీ మున్నగు చిన్ననదులున్నాయి. అవి జీవనదులుకాదు. కాలవలవలేవున్నాయి. వాటిలోని నీరు వ్యవసాయానికి ఉపయోగపడకుండా విశాఖపట్టణానికి నీటిసప్లయిచేయడంకోసం తీసుకుపోవడం మంచిదికాదనిపిస్తోంది, పట్టణానికి తీసుకువెళ్ళకూడదనేది నాఉద్దేశంకాదు కాని, ఆనీటిని వ్యవసాయానికి ఉపయోగపడేటట్లు చేయాలనేది నాకోరిక, వేరేనీటి ఆధారంలేని ఆప్రాంతాలకు నీటిసౌకర్యంయిచ్చి, ఆతర్వాత పట్టణానికి ఉపయోగపడేటట్లు

చేయాలని ఈసందర్భములో చెప్పకతప్పదు Revenue Collectors విషయంలో చాలా ఆందోళనగావున్నది ప్రతిపక్షాల విమర్శలుకూడ ఎక్కువగావున్నాయి పన్నులు వేస్తున్నాము Collect చేస్తున్నాము కాని, వెనుకబడ్డప్రాంతాలకు నీటివనరులు కల్పించకపోతే ఆప్రాంతాలప్రజల అభిమానాన్ని ఈప్రభుత్వము పొందలేదనిపిస్తోంది విశాఖపట్టణంజిల్లాలో 20,000 minor Irrigation tanks వున్నాయి 1947 కు పూర్వము జమీందారీ పరిపాలనలోవున్న ప్రాంతంఅది మనకు స్వరాజ్యమువచ్చి 15 సంవత్సరాలైనా ఆప్రాంతంలోని చెరువులు మరమ్మతులులేకుండా వున్నాయి ప్రభుత్వం పన్నులుమాత్రం పుచ్చుకుంటుంది పనులుమాత్రం చేయడంలేదు ప్రభుత్వానికి రైతాంగానికి సౌకర్యాలు కల్గించవలసిన బాధ్యతవున్నది Crop security లేదు Security కావలసిన అవసరం వున్నది. పన్నులు రెట్టించి చేస్తామంటున్నారుకాని, security విషయంలేదు నీరువుందా, లేదా, వుంటే ఎంతకాలము పారుతోంది అనేది చూడవలసియున్నది Crop insurance పెట్టితే బాగుంటుంది దీనినైనా అమలుచేయాలి, లేకపోతే నీరువచ్చేమార్గం అయినా చూపించాలి రెండింటిలో ఏదో ఒకటి చూపించి, ఆ తరువాత పన్నులు వసూలుచేయడం మంచిదని ఈసందర్భములో నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను మాప్రాంతంలో జనుము, వేరుసెనగ మున్నగు మెట్టపంటలున్నాయి ఎంటలక్కువగా వున్న సంవత్సరం పుట్టి ఖరీదు 400-500 రూపాయలు వుంటుంది. సెనగకాయబస్తా 40-50 రూపాయలు అమ్ముతుంది రైతులు 100-50 రూపాయలు కలిసివస్తాయిని ఆశపెట్టుకుంటే ఆ సంవత్సరము 100 రూపాయలకే దిగిపోతుంది రైతాంగము మదుపులకు ఖర్చుచేసినదికూడారాదు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు పరిపంట, వేరుసెనగ వరుసగా 3 సంవత్సరాలు, చాలా తాలూకాలలో పోయింది మెట్టలో ఫలసాయముకలిసివస్తే ధరలు తగ్గిపోయాయి తినడానికి ఆహార పదార్థాలు లభించలేదు మెట్టపంటలమ్ముకొని ఆహారపదార్థాలు కొనుక్కుందామనుకుంటే మెట్టపంటలధరలు తగ్గిపోయాయి పంటలు పోయినప్పుడు రెమిషను యివ్వాలి నీరుసరఫరాచేయడానికి శ్రద్ధతీసుకోవాలి చంపావతీ, గడిగడ్డ, గోస్తనీ మున్నగు కాల్వలద్వారా చెరువులకు నీరిచ్చే ఏర్పాటుచేయాలి అట్లాచేస్తే ప్రజలకు నీటి సౌకర్యము కలుగుతుంది. వారు పన్నులు భరించడానికి అవకాశం వుంటుంది ఏకార్యక్రమంలేకుండా proportionateగా ఖర్చుచేయకుండా పన్నులు వసూలు చేస్తాననడం సరైనదికాదు.

జీవనదులు లేనిప్రాంతాల్లో, irrigation sources లేనిప్రాంతాలలో కనీసం ఒక సమితికి ఒక చిన్న తరహా పరిశ్రమ అయినా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది అక్కడ పండే పంటలు ఆపరిశ్రమకు పనికివస్తే ఆకార్మికులకు వృత్తికల్పించినట్లవుతుంది వ్యవసాయదార్లకు శక్తిసామర్థ్యాలు చేకూర్చడానికి కూడ తోడ్పడుతుంది. ఈవిధముగా చేయవలసిందని ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తిచేస్తున్నాను.

నానియోజకవర్గములోని ఒక బ్రిడ్జిసమస్యగానే వుండిపోయింది. అది చంపావతి నదిపై గజపతినగరంవద్ద బ్రిడ్జి నెలకొల్పేవిషయము. కేంద్రప్రభుత్వం ఈస్కీము approve చేసిందన్నారు. 2 లక్షల 60 వేలు కేంటాయించేశామని ఇక్కడ ప్రశ్నల సందర్భములో చెప్పడం జరిగింది. ఈ బ్రిడ్జిలేకపోవడంవల్ల అనేక వాహనాలు, ఎడ్లు, బండ్లు ప్రమాదములో చిక్కుకొంటున్న సంగతి ప్రభుత్వానికి తెలిసేవుంటుంది. ఐరను, స్టీలుకూడ వస్తే ఇంకొకబ్రిడ్జికి తరలించడం జరిగింది. కేంద్రప్రభుత్వము ఇచ్చిన డబ్బు వినియోగించి Inter-provincial road అయిన ఒరిస్సా, ఆంధ్రరాష్ట్రాలకు మధ్య గజపతినగరంమీదుగాపోయే రోడ్డును ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతున్నాను విజయనగరంనుంచి సింహాచలం పోయేరోడ్డులో గుడిమావిగడ్డ బ్రిడ్జి ౬ సంవత్సరాల్కితం కూలిపోయింది. ఒక నూతన వధూవరులుకూడ ప్రమాదములో చిక్కుకున్నారు

అది Grand Trunk Road. అక్కడ ఖానాకట్టడానికి ఏవిధమైనచర్య తీసుకోవడంలేదు, జాప్యంచేస్తున్నారు ఈవిషయమై ఉద్యోగులు ప్రభుత్వానికి తెలియచేశారో లేదోకూడ తెలియదు. సకాలంలో పనిచేయవలసినదిగా కోరుతున్నాను.

విద్యకోసం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొంటున్నాము Mid-day Meals Scheme వున్నది స్కాలర్‌షిప్పులు యిస్తున్నాము అనేక స్కూల్సుపెట్టి అధికధనం వ్యయంచేస్తున్నాము Schools కు భవనాలున్నాయో, లేక లవి sheds లో వుంటున్నాయో గమనించకుండా చేస్తున్నాము వర్షాలు వస్తే, సరైన బిల్డింగ్సు లేనందువల్ల విద్యార్థులు వుండడానికి అవకాశంలేదు వెనుక బడ్డ ప్రాంతాలలో ప్రజలు డబ్బు యివ్వలేరు కాబట్టి contributions అనే పద్ధతిలేకుండాచేయాలి 3/4 వంతు ప్రభుత్వంగాని, జిల్లాపరిషత్తుగాని భరించి 1/4 వంతు గ్రామస్థులకు భరించమనిచెప్పి ఆ భవనాలను అభివృద్ధిచేయాలని కోరుతున్నాను

వైద్యంకోసం primary health centres open చేస్తున్నాము Rural dispensaries పెట్టుతున్నాము కాని డాక్టరులు వుండుటలేదు డాక్టరులు కొరతగా ఉన్నప్పుడు హాస్పిటల్సు ఏర్పాటుచేయడంతగ్గించి వున్నటువంటి హాస్పిటల్సులో డాక్టరులు, మందులూ వుండేటట్లు చేయడం మంచిది దేశాన్నిఅభివృద్ధిచేసేయాలనే దృష్టితో హాస్పిటల్సు open చేసి, డాక్టర్లు, మందులు లేని పరిస్థితులు ప్రజలకు కల్పించడంమంచిదికాదు గజపతినగరంలో క్రిందటి సంవత్సరమే Local Fund Hospital ను గవర్నమెంటు ఆస్పత్రిగా upgrade చేశారు అచుట్టుప్రక్కల 20 మైళ్లలో వేరే ఆస్పత్రిలేదు ఉన్న ఈఆస్పత్రిలో 6 మంచాలకు provision వున్నది గాని మంచాలు విరిగిపోయాయి పేదరోగులు పలికి బాధపడుతున్నారు Hospitals కు తగురీతిగా మంచాలు, మందులు సప్లయిచేయించవలసిందిగా కోరుతున్నాను

విజయనగరం తాలూకా చాలపెద్దది మూడున్నరలక్షల జనాభాగలది ఈతాలూకాయే పూర్వం రెండు తాలూకాలుగా విభజించబడినది ఒకటి గజపతినగరం, రెండవది విజయనగరం, సాలూరు, బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలలోని కొన్ని గ్రామాలుకలిపి గజపతినగరం తాలూకాగా ఏర్పాటుచేశారు. దురదృష్టవశాత్తు శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు విడిపోయిన తర్వాత కొన్ని గ్రామాలను 50, 60 మైళ్ళ ప్రయాణంచేయవలసినరీతిగా సాలూరులోకలపడం జరిగింది ఆంధ్రప్రాంతాన్ని సాలూరులో కలిపారు. 50, 60 మైళ్ళు చుట్టుతిరిగి తాలూకా Headquarters కు పోవలసిఉంటుంది, అందుచేత పాత గజపతినగరం తాలూకాను restore చేయాలని కోరుతున్నాను.

Sri B. Venkatalakshminarayana (*Ongole*) :—Mr. Speaker, Sir, the hon. Member Sri Bhanoji Rao said that many Members have criticised saying that the Government have done nothing. It pained me to hear that. I agree with him when he says that the Government have done something ; but I am only asking with what results and at whose expense they have done something ? As long as we are having money we are doing something. But what are the achievements ? In his budget speech, the Finance Minister said 'I shall content myself with

mentioning the salient features of our achievements in the different fields' and he started with agriculture, giving details. He went on saying that so many wells are dug and so many subsidies are given. When these figures are given in the budget, I call it nothing but jugglery of mathematics. As far as the public are concerned, the achievements are nothing , as a matter of fact, 5,995 wells are dug , I myself know how many wells are dug in Ongole and how the money is misused , there are wells which have no use at all, and all those wells are sought to be repaired ! Debts are given to those people and those people in turn help the Government in this way , the people get a loan from the Government and pay in return Rs. 100 or Rs. 200 as small savings ; this, the Government calls their co-operation in mobilizing small savings ; but actually it is in appreciation of the loans the Government have given to them. This is the way the Government has spent money by way of loans to the ryots and so many wells have been dug, only to increase the number. At the same time, the Government are saying that people are coming forward. Therefore, we know the achievements of Government and how these figures are given. Therefore, I call it jugglery of mathematics. This is the way the whole thing is running

As regards animal husbandry, we find that so many artificial insemination centres have been opened But what are the results ; to improve the Ongole breed, sub-centres also have been opened for artificial insemination. But, it is very, very essential that adequate transport facilities should be provided at the main centres. Because the semen which is stored has to be supplied to the small centres, the main centres should be given quick transport ; when there is no quick transport this semen will get spoiled. People have been repeatedly asking the Government to provide these main centres with jeeps. When we consider the results, it is true that sub-centres have been established, but the desired results are not there. I am bringing this to the notice of the House and of the Government so that the latter may think of these centres from the practical point of view.

There is mention in the budget speech about the Integrated Milk Supply Scheme for Hyderabad and Secunderabad towns. When I see this scheme, one thing comes to my memory, *i.e.*, with regard to the Ongole Milk Supply Society. This society was started in the year 1948, later it was maintained and run by some of the Congress people and when it was not working well

the Government took it up. Later the Communist party people have taken it up and worked it out with profit. At the present moment it is running with a capital of Rs. 4,000 and it is supplying about 500 seers of milk to Ongole Hospital, to the Railway Station and to other Government institutions also Instead of encouraging such societies, what is happening is this The Government have asked starting of more societies and promised to give Rs. 30,000 for this purpose This is an opportunity for some people to grab this money and utilize it for other purposes The whole story of this has appeared in the issue of *Visalandhra* dated 4th June, how some societies are floated on paper and a union registered only on paper just to take charge of this assistance of Rs. 30,000. This is the way how the present Milk Supply Union is being crushed, which has been working very satisfactorily for so many years. I am bringing this fact to the notice of the House because in this particular case the Deputy Registrar used to act very liberally, this gentleman was transferred and the new officer has promised that he would register all these societies within a week and make them into a union , on that condition he was retained there and he did this job within a short period of one week. I would request the Government to take note of this and take necessary action in the matter.

Then, Sir, we are talking of corruption. When we are speaking of corruption, generally we mean a small officer or a peon taking money. Is this only corruption ? When we give permits on the eve of elections for Rs. 10,000 or Rs. 15,000 don't we call it corruption ? If we call it corruption at the lower levels, it is not enough , corruption is mainly with the people in the top administration. When we do these things and utilize the whole thing for the purpose of achieving our objectives, the net result is zero We have been noticing that our State has been going down in many respects and the Deputy Leader of Opposition has already given the details of our progress. I will give one instance. In Ongole there is one factory where a certain powder is being prepared and a licence is given for the preparation of some mixtures ; now no mixtures are prepared and nothing is sold and all the money is being utilized for other purposes. This is how we are teaching corruption to people and yet call the small officers as being corrupt. Just now, Sri Vavilala Gopalakrisnaiah has told the House regarding a District Collector not doing a particular thing Similarly, there is another instance of a Divisional Engineer who was working very honestly and

who was very strict with the contractors. When some contractors wanted my interference in the matter of getting him transferred, I had to refuse to interfere Now that officer was transferred and a new man was posted there This particular man was helping in the elections and I can prove this because there was a phone call to the Minister and the transfer was cancelled I am only saying this to show how officers are being used for personal ends.

As far as Harijan Uplift is concerned, I can cite the instance of one village where house-sites have been given to Harijans, house-sites have been granted so many years back, but so far no pattas have been given to them Besides, there is one more instance in my Ongole constituency Just before general elections the Government took measurements of tanks, prepared estimates to the tune of Rs 3 0 lakhs for supply of water. But the tanks are dry today. All this is to make the people vote for their own party.

As regards Prohibition, I would like to say one point. Because of this, people are losing their health. I am not saying this from the point of view of revenue. I am saying this from the point of view of the general health of the people. Toddy generally has less percentage of alcohol. Now that toddy is prevented, people are resorting to illicit arrack which contains all varieties of alcohol. So, in the interests of public health of the people, I request the Government to reconsider the policy and try to scrap Prohibition.

*శ్రీ జి సి వెంకన్న (ఉరవకొండ).—అధ్యక్షా, బడ్జెటుగురించి ప్రభుత్వసభ్యులు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు ప్రస్తుత బడ్జెటు బీదవారిని ఇంకా బీదవారిగాను ధనవంతులను రానురాను ఎక్కువ ధనవంతులుగాను చేయడానికి ఆస్కారండున్న బడ్జెటుగా తయారైనది. గ్రామములోని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యాచూస్తే Land Revenue Additional Assessment ప్రజానీకం మెడలో గుదిబండగా తయారైనది ఈబడ్జెటులో వ్యవసాయము, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి మొదలగు అన్నిరంగాలలో తిరోగమనమేగాని పురోగమనములేదని. ఇదివరకు శాసనసభ్యులు లెక్కలద్వారా ఋజువుచేసినారు. దేశం మొత్తంమీద అన్నిరాష్ట్రాలలోకన్న మనరాష్ట్రములో భూమిపైన పన్ను విధించడం అధికంగా ఉందనిచెప్పారు. అధికముగాఉన్నదానికైన ఇంకా అధికంగా పన్నువేయడం విచారకరం. బడ్జెటులో చెప్పబడినది రు 5 కోట్లు మాత్రమే అయితే సెస్సుపోను రు 6½ కోట్లు వస్తుందని రివిన్యూమంత్రిగారే చెప్పారు. ఇంక సెస్సుతోకలుపుకొంటే ఎదికోట్లవరకువస్తుందని నాఅభిప్రాయం. ఎందుకంటే 3½ కోట్లు సెస్సువల్ల వస్తుందని చాలమంది చెబుతున్నారు. ఇక additional assessment ఎందుకు వేస్తున్నారంటే అధికోత్పత్తి పంటపెరుగుదల, భూమిరేటు పెరుగుదల కారణాలుగా చెప్పారు.

అధికోత్పత్తి జరిగిందనేది వాస్తవం ఎక్కడ జరిగింది? రాష్ట్రం మొత్తానికి అన్నితరగతుల భూములలోను జరిగిందా లేదా అని ఆలోచిస్తే నీటివసరులు కలిగిన భూములలో అధికోత్పత్తి జరిగిందనేది వాస్తవం. నీటి వసరులులేని మెట్టభూములలో పెద్దగా అభివృద్ధి జరగలేదు అని అందరికీ తెలిసినదే ఇక పంటపెరిగిందని చెప్పారు పంటపెరిగినమాట వాస్తవం దానితోపాటు భూమిసేద్యం చేయడానికయ్యే ఖర్చులుకూడా పెరిగినాయి మనుష్యుల జీవితావసరవస్తువుల రేట్లు పెరిగినవి సిమెంటు, ఇనుము బ్లాకు మార్కెట్టులో విపరీత ధరలకు కొనుక్కోవలసివచ్చింది ఆపెరుగుదలకు ఈపెరుగుదలకు లెక్కవేస్తే మిగిలేదియేమీఉండదు. భూమిరేట్లు పెరిగినమాట వాస్తవం అయితే ఆభూములను అమ్మినప్పుడే ఆదాయమువస్తుందిగాని ఆభూమిని అలాగే పెట్టుకుంటేరాదు భూములను అమ్ముకొని పట్టణాలలో ఇండ్లస్థలాలను కొని ఆదాయం పొందడానికి అవకాశముంది అమ్మకుండా ఉంచుకునే భూములరేట్లు పెరుగుదలను లెక్కలోనికి తీసుకొనడానికి అవకాశంలేదు మొత్తం దేశానికి రైతాంగము వెన్నెముకని మంత్రిగారు అంటున్నారు సంతోషము వెన్నెముకయిన రైతాంగాన్ని అభివృద్ధిచేయాలనే దృష్టితో కాకుండా రైతాంగానికి దెబ్బకొడుతూ మంచిమాటలు మాటలాడడంవల్ల ఏమి లాభమని ప్రశ్నిస్తున్నాను అయితే రైతులు ఎవరు? మనదేశంలో ఎంతమంది రైతాంగముఉన్నారు? మనరాష్ట్రములో ఎంత జనాభాఉంది? ఎవరైతే మేడిపట్టుకొని పనిచేస్తున్నారో వారే రైతులని నాలభిప్రాయము వందలాది వ్యవసాయ కూలీలను పెట్టుకొని జీవించేవారిని రైతాంగం అనడానికి వీలులేదు మంత్రివర్గంలో భూస్వామితత్వం కలిగిన మంత్రులు ఎవరైతే వ్యవసాయకూలీలను పెట్టుకొని పనిచేస్తున్నారో వారందరినీ రైతులుగా పరిగణిస్తున్నారు కాంగ్రెసు సిద్ధాంతం ప్రకారము గాంధీజీసిద్ధాంతం ప్రకారం భూమిదున్నేవారే రైతులని మనవి చేస్తున్నాను అటువంటివారు ఒక ఎకరంనుంచి పది ఎకరాలలోపు భూమి ఉండేవారు నూటికి 80 మంది ఉన్నారు ఇంక నూటికి 20 మందిచేతులలో 80% ఎకరాల భూమిఉంది పన్నువేయకపోతే అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతాయని మంత్రిగారు అడిగారు ప్రణాళికల ద్వారా అదనపు సౌకర్యాలనుపొంది అభివృద్ధినందిన వారిపైన అదనపుపన్నులను వేయడం ఎవరు వద్దన్నారు? నూటికి 80 ఎకరాలు ఎవరి చేతులలో ఉన్నాయో వారిపై అదనపుపన్ను వేయడానికి అభ్యంతరం ఏమీలేదు. ప్రతిపక్షంవారు క్రమాభివృద్ధి పన్నువేయవలసినదని మనవిచేశారు క్రమాభివృద్ధిపన్ను వేయడం చాల కష్టమనీ, అందరికీ వరుసగా వేసుకుంటూపోవడమే న్యాయమనీ మంత్రిగారు చెబుతున్నారు ఈ సమాధానమువింటే నాకు ఒక కథ జ్ఞాపకానికివస్తోంది. ఒక డాక్టరువద్దకు మలేరియా ఉన్నవాడు, Tuberculosis ఉన్నవాడు, మరికొన్ని జబ్బులున్నవారు, భేదికాక బాధపడినవాడు పోయినారట అందరినీ పరీక్షచేసి చూడడము చాలకష్టము, భేది పేషెంటును చూడడం సులభము కనుక అందరికీ భేదిమందుఇస్తే సరిపోతుందని పరిష్కారముచేశాడట

ఎకరము మొదలు 1000 ఎకరాలువున్నవారివరకు అందరికి నూటికి నూరుపాళ్లు పెంచడము న్యాయము కాదని మనవిచేస్తున్నాను ఈప్రణాళికా కార్యక్రమాలవల్ల లాభముపొందేవారు పెద్దభూస్వాములే నూటికి 80 మందిగావున్న చిన్నభూస్వాముల పరిస్థితి ఎలావున్నదని ఆలోచిస్తే కాంగ్రెసు ప్రభుత్వాలువచ్చినప్పటినుంచి ఏమీమార్పులేదని చెప్పవలసివుంటుంది తినడానికి తిండిలేదు కట్టుకోడానికి బట్టలేదు. వుండడానికి ఇల్లు లేక పేదప్రజలు బాధపడుతున్నారు ఎక్కడవేసిన గొంగళి అక్కడనేవున్నట్లుగా వీరి పరిస్థితి వున్నది అటువంటి వారిపైన పన్నులు అధికముగా వేయడము న్యాయముకాదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి వెంకయ్య —అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన 1962–63 సంవత్సరపు బడ్జెటును ఆమోదించుచున్నాను. మంత్రిగారు తమ ప్రసంగములో Social Welfare

Department ను జిల్లాపరిషత్తులునుంచి వేరుచేయవలసినదిగా సూచనలువచ్చినవని సెలవు ఇచ్చారు సమితులద్వారాను, పరిషత్తులద్వారాను Social Welfare Department నుంచి జరిగేసహాయము బాగాజరుగుతున్నది కాబట్టి ఇది పునరాలోచించవలసినదిగా కోరుతున్నాను తెలంగాణాలోని తాలూకాలలో ఎవరైతే Social Welfare Organisers గా వున్నారో వారిని ఆతాలూకాలోవున్న సమితికి allot చేస్తూ మిగతా సమితులచార్జి additional గా వారికి అప్పగిస్తే బాగుంటుంది అని మనవిచేస్తూన్నాను. గ్రామాలకు current ఇచ్చినప్పుడు దానిని ఉపయోగించుకోడానికి గ్రామాలలో తగిన ఆర్థికపరిస్థితులులేవు కనుక సహకారసంఘాలు స్థాపించుకొనడానికి అనుమతిఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో మార్కెటు కమిటీలు సక్రమముగాపని చేయడములేదు. అవి సక్రమముగా పనిచేసేటట్లు, రైతులకు సరియైన ధర అందుబాటులోవుండేవిధముగాను చేయాలని మనవిచేస్తున్నాను తెలంగాణా reserve funds తో వేసిన roads గాని, bridges గాని మరమ్మత్తులు చేయడానికి పరిషత్తులకు provision లేదు కాబట్టి P.W Department ద్వారానే మరమ్మత్తులు చేయిస్తే బాగుంటుంది రు 300 ల లోపు ఆదాయమువున్నవారి పిల్లలకు ఉన్నత విద్యనుచెప్పించడానికి ప్రభుత్వము యోచిస్తున్నదని ఆర్థికశాఖామాత్యులు సెలవుఇచ్చారు ఇది చాల చక్కని సదవకాశము. తక్కువ ఆస్తిపరులుకూడ ఉన్నతవిద్యను అభ్యసించడానికి చక్కని అవకాశముకల్గింది. మానియోజకవర్గము హైదరాబాదురాష్ట్రానికి చివరిభాగములో వుండేది మద్రాసురాష్ట్రమునకుకూడ కృష్ణాజిల్లా చివరి భాగములోవుంది. అటు మద్రాసు ప్రభుత్వముగాని నిజాము ప్రభుత్వముగాని రోడ్డు, వంతెనలు ఏమీ కట్టించలేదు 10 మైళ్ళ P.W.D. రోడ్డుకూడ అక్కడి జనము ఎక్కితిరిగిన పాపానపోలేదు లోగడ సమావేశములో చెప్పాను చింతకాని, బొమ్మకల్లుమీదుగా ఆరోడ్డు వేయాలని ప్రజలు ఆందోళనచేశారు రైతులు పండించిన పంటలను అమ్ముకొనడానికి తగిన వసతులులేవు. ఈరోడ్డు వేసినట్లయితే బెజవాడ ఖమ్మంమెట్టుకు చాలదగ్గరగా వుంటుంది. కాకినాడ డెప్యూటీ డెవలప్‌మెంటు కమీషనరుగారి సమక్షములో కృష్ణాజిల్లా, ఖమ్మంజిల్లా M.L.A. లు, పంచాయితీసమితి ప్రెసిడెంట్లు, జిల్లా పరిషత్తుల చైర్‌మన్ల సమావేశములో బెజవాడలో ఏర్పాటుచేయబడింది ఆసమావేశములో ఈసూచనలు ఇచ్చాము వారు ప్రభుత్వముయొక్క దృష్టికితెచ్చేవాటిలో ఇదికూడవున్నది. మానియోజకవర్గములో చిన్న నీటివనరులుతప్ప పెద్దప్రాజెక్టులు ఏమీలేవు. వైరానదివున్నది ఈమధ్య వ్యవసాయశాఖామాత్యులు, ఇరిగేషన్ శాఖామాత్యులు ఆప్రాంతాన్ని దర్శించడము జరిగింది అక్కడిప్రజలు గుమిగూడి వారికష్టాలు చెప్పుకొన్నారు ఇక మెట్టప్రాంతమునంగతి. 5,6 సంవత్సరాలనుండి పంటలుబాధపడుతున్నారు శిస్తులు కట్టడానికి వారు వెనుదీయరు కాబట్టి చిన్ననీటివనరుల సౌకర్యము కల్పగచేయాలని మనవిచేస్తున్నాను. ఖమ్మంజిల్లానుంచి చాల middle schools కోరినాము కోరిన middle schools లన్నీ ఇవ్వడానికి సాధ్యపడదని ప్రభుత్వముయొక్క ఉత్తరువస్తోందని అనుకొంటున్నాము. ఖమ్మంజిల్లాలో 70, 80 హైస్కూల్సువున్నవి. నిర్బంధ ప్రాథమికవిద్యను అమలుజరుపుతున్నాము కాబట్టి మేము కోరిన middle schools తప్పక ఇస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ యన్ జగన్నాథము (నరసన్నపేట)—అధ్యక్షా, ప్రతిసంవత్సరముకూడ ఈ అసెంబ్లీ సమావేశము జరుపుకొనడము ఇందులో బడ్జెటును ప్రవేశపెట్టడము, దానిపై చర్చజరుగుతూ వుండడము చూస్తూవుంటే నాకు దేవుని కళ్యాణము జ్ఞాపకమువస్తూంది. గ్రామములో ఒక పుణ్యాత్ముడు ఒకచిన్న కోవెల కడతాడు. ఒక విగ్రహాన్ని ప్రతిష్ఠచేస్తాడు. ప్రతిరోజు నిత్యము దూపదీపనైవేద్యాలు జరుగుతున్నప్పటికి సంవత్సర

మయ్యేసరికి కళ్యాణము వేయడానికి ప్రయత్నముచేస్తాడు ఇంటిలోడబ్బువుంటే తనడబ్బుతోచేస్తాడు లేకపోతే చందాలు వసూలుచేసి ఏదోవిధముగా కళ్యాణము పూర్తిచేస్తాడు అదేవిధముగా ప్రతిసంవత్సరము ఈబడ్జెటు సమావేశము జరుపుకొంటున్నాము కొత్తపనులు ఏమైనచేస్తేగా గొప్పలుచెప్పుకొనడం, చేసేపనులకు డబ్బు అడగడము జరుగుతున్నది సభ్యులు వారిగోలను వారుచెప్పుకొనడము జరుగుతోంది. ఆగోలగోలగానే వుండి పోతోంది. ఈ బడ్జెటు pass అయిపోతోంది. ఏమైనప్పటికి ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు సామాన్యప్రజానీకానికి లాభముచేకూరుస్తుందని అనుకొన్నాము కాని నిరుత్సాహముగావున్నదని చెప్పాలి. ఈ 15 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో లక్షాదికారులు లక్షాదికారులు అవుతున్నారు పేద ప్రజలు పేదవారిగానేవుండిపోతున్నారు వీధులలో చిప్పపట్టుకొని తిరుగుతున్నారు ఇంటువంటి పరిస్థితులలో దేశమువుంది వారిస్థాయిపెరుగుతుందనే ఆశలు ఏమాత్రము కనుపించడములేదు అలాంటి పరిస్థితులలో పన్నులు అనేకసమయాలలో అనేకవిధాలుగావేస్తున్నాము ఇప్పుడువేస్తున్న additional assessment వల్ల సామాన్యరైతాంగానికి తీరనిదెబ్బతగులుతుందని మనవిచేస్తున్నాను ఎందుకంటే ఇప్పటికే పన్నులభారం ఎక్కువ అయింది. పన్నులు చెల్లించలేక సతమతమవుతున్నారు. ఇంకా ఇప్పుడు land revenue ఎక్కువ చేస్తే ఇంకారైతుకు ఎంతబాద కల్గుతుందో వేరే చెప్పనవసరంలేదు దేశములో పెద్దభూఖామందులు వున్నారు. క్యాపిలిస్టులువున్నారు Hotel keepers వున్నారు. వీరిమీద ఏవిధమైనపన్నువడుతున్నది Hotel keeper రోజుకు వేయిరూపాయిల అమ్మకంచేస్తాడు రూ 1కి 0–4/7 అతనికి లాభంవుంటుంది అతను మేడలపై మేడలు, మిద్దెలపై మిద్దెలు కడుతున్నాడు అతనిపై Sales Tax వేస్తేగా అతను ఇడ్లీధర కాఫీధర పెంచుతున్నాడు ప్రభుత్వము అటువంటివారినుండి ఏవిదముగా కూడాపన్నువసూలు చేయలేకుండా వున్నది వడ్డీ వ్యాపారస్థులు రోజుకు 100, 200 రూపాయిలు వడ్డీ సంపాదిస్తుంటే అతనిమీద ఏలాంటి పన్నువిధిస్తున్నారు అటువంటివారిపై పన్నులులేకుండా కేవలము రైతుమీదనే మాటిమాటికి పన్నులువేయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను ఒకప్రక్క పన్నులు పెంచుతున్నామేకాని వారికి కావలసిన సౌకర్యాలేవీ కల్గించటంలేదు Estates రద్దుచేశారు రైతు బాగుపడతాడని అనుకొన్నాము కాని కంబర్సమ్ ప్రొసీజర్ పెట్టటమువల్ల రైతు అలాభంపొందలేకుండావున్నాడు ముందు విచారణ పిదప ట్రిబ్యునల్ తర్వాత హైకోర్టుకు వెళ్లతారు డిక్లరేషన్ దావా అయితే సబ్ కోర్టుకు వెళ్లటం, దానిపై అప్పీలు——దానిపై రిట్ వీటన్నింటి బట్టి రైతు తనకు ఉన్నది పోగొట్టు కొంటున్నాడు రైతులకు రక్షణ కలుగు వేస్తామని చెప్పి టెనన్సీయాక్టు తీసుకు వచ్చారు దానిని బట్టి రక్షణ కలుగక పోగా భక్షణ కల్గుతున్నది ఇటువంటి చట్టాలు తెచ్చేటప్పుడు గ్రామాలలో వున్న పరిస్థితులను బాగా ఆలోచించాలి. పూర్వం భూఖామందుల, రైతుల మధ్య ఎంతో సన్నిహితత్వం వుండేది భూమిని పండించినంత కాలం భూఖామందు రైతుకు తోచినంత ఇస్తూ ఒకరికి ఇబ్బందులు వచ్చినప్పుడు మరియొకరు ఆదుకొంటూ వుండేవారు టెనన్సీయాక్టు వచ్చిన తరువాత ఒకరి మొఖం ఒకరు చూసుకోకుండా వున్నారు రైతు ఇచ్చిన దానికి భూఖామందు తనే భూమి పోతుందనే ఉద్దేశంలో రసీదు ఇవ్వటం మానేశాడు రసీదులు లేకపోవటంవల్ల అబద్ధాలుకూడా ఆడవలసి వస్తోంది. ప్రభుత్వం ఎందుకు కొన్ని జి.వో.లు సృష్టిస్తుందో తెలియదు. ఈ ప్రభుత్వం 300 మంది శాసన సభ్యుల చేత లేనిపోని అబద్ధాలును ఎందుకు ఆడిస్తున్నదో అర్థంకాదు. ఎన్నికల ఖర్చు 8 వేల రూపాయలకు మించకూడదన్నారు. కాని ఎంత మంది 8 వేలకు మించకుండా ఖర్చు పెట్టి returns ఇస్తున్నారు? అటువంటి G.O. ను ఎందుకు ఇవ్వాలని అడుగుతున్నాము? ఎన్నికలలో 2 లక్షలు, 3 లక్షలు ఖర్చు పెట్టి 8 వేల రూపాయలకంటె ఎక్కువ కాలేదనే అబద్ధాన్ని ఎందుకు చెప్పిస్తున్నారు. ఆ జి వో వల్ల? ఆ G.O చేస్తున్న ఉపకారం ఏమిటి? లేనిపోని అబద్ధాలను ఆడించటం కంటే,

ఆ G.O. ను ఎందుకు రద్దు చేయరని అడుగుతున్నాను లాండ్ సేవింగ్ బిల్లు తీసుకువచ్చారు దానివల్ల భూమి ఏమైనా మిగిలిందా ? భూమిలేని వారికి పంచటానికి ఏమైనావుందా ? ఏమీలేదని అప్పటి రెవెన్యూ మంత్రిగారు చెప్పారు అటువంటప్పుడు ఆ బిల్లును ఎందుకు తీసుకు రావాలి ? ప్రజలకు ఉపయోగంలేని చట్టాలు తెచ్చి డబ్బు ఎందుకు అనవసరంగా ఖర్చు చేయాలి ? రైతు తన పిల్లవాడికి M B.B.S. చెప్పించాలంటే సంవత్సరానికి 1,800 రూపాయలు అవుతుంది అటువంటప్పుడు యింకో పిల్లవాడికి చదువు చెప్పించే అవకాశమే వుండదు, 3,600 రూపాయలు నికరాదాయం వుండాలని చెప్పటంవల్ల వారి పిల్లలు చదువుకొనే పరిస్థితులు లేనప్పుడు వారిపై అధిక భారాన్ని వేయడం ఏమి న్యాయమని అడుగుతున్నాను. రైతుల పరిస్థితి బాగు చేయటానికి ప్రభుత్వం మారటోరియం ప్రకటించాలని అనుకొని ఎందుకు ఇంతవరకూ ప్రకటించలేదో అర్థం కావటంలేదు. రైతులు చాలా ఇక్కట్లలో వున్నారు, అప్పులలోవున్నారు కనుక వెంటనే ప్రకటించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను

Joint farming అని, Co-operative farming అని ప్రభుత్వం చెబుతున్నది వాటిని ఎంతవరకు అమలు పెట్టగల్గిందని అడుగుతున్నాను ఒకపక్క joint farming కు బలవంతం లేదంటూ మరో ప్రక్క దానిలోవున్నవారికి అన్ని సౌకర్యాలు కలుగ చేస్తామని అంటున్నారు. ఇది వింటుంటే నాకో చిన్నవిషయం జ్ఞాపకం వస్తున్నది ఒక తండ్రి ఒక కురూపి అమ్మాయిని తీసుకువచ్చి తన అబ్బాయితో నువ్వు ఆమెను పెండ్లి చేసుకోవలసింది, ఆమెను పెండ్లాడితే 25 వేల రూపాయలు కట్నం ఇస్తారు నీకు ఇష్టంలేకపోతే బలవంతం లేదు కాని నా ఆస్థిలో దమ్మిడీ నీకు రాదు నీవు ఆమెను పెండ్లి చేసుకొంటేనే నా ఆస్థి నీకు ఇస్తాను లేకపోతే ఇవ్వను " అని చెప్పేటట అట్లావుంది ప్రభుత్వం చెప్పేది, ఒక ప్రక్క బలవంతం లేదంటూనే మరో ప్రక్క దానిలో చేరినవారికి కావలసిన సౌకర్యాలన్నీ కలుగచేస్తామని చెప్పటం చేరిన వారికి అప్పులు ఇస్తాం, ఎరువులు ఇస్తాం, అని చెబుతున్నారు ఆశ వున్నవాడు చేరతాడు. కాని కాంగ్రెస్ కార్యకర్తలు, మంత్రులలో చాలామందికి భూములు వున్నాయి కదా ఎంత మంది Joint farming పెడుతున్నారని అడుగుతున్నాను ముందు మంత్రులు ఆచరించి, కాంగ్రెస్ కార్యకర్తల చేత ఆచరింపచేసి ఆ పిదప ప్రజలకు చెప్పాలి చేసిన చట్టాలను సక్రమంగా అమలులో పెట్టాలి. ప్రొహిబిషన్ చట్టం తీసుకు వచ్చాము దానికి ఒక శాఖను ఏర్పాటు చేశాము. దానివల్ల ఫలితం లేకపోయే సరికి దానిని పోలీసు శాఖకు అప్పగించారు అక్కడ కూడా ఫలితం లేకపోయే సరికి తిరిగి ప్రొహిబిషన్ శాఖను ఏర్పాటు చేశారు ఆ చట్టం జయప్రదం కాలేదని తెలిసినప్పుడు ఆ చట్టాన్ని ఎందుకు రద్దు చేయరని అడుగుతున్నాను ప్లానింగ్‌కు స్వతంత్రపార్టీ వ్యతిరేకం అనే నినాదం తెస్తున్నారు. స్వతంత్రపార్టీకి, ఎప్పుడూ దానికి వ్యతిరేకం కాదు. ప్లానింగ్ సక్రమంగా చేయండి అని చెబుతుంది కాని ప్లానింగ్ వద్దని చెప్పడంలేదు.

ఈనాడు ఈ plan అంతా waste అవుతున్నది. అది waste కాకుండా సక్రమంగా ఖర్చుపెట్టి సామాన్యప్రజానీకానికి దాని లాభము ఉండేటట్లు చేయండని చెప్పుతున్నాను గాని స్వతంత్రపార్టీ planకు విరుద్ధమని మాత్రం చెప్పలేదు.

శ్రీ పి పవనరామన్న (అనపర్తి) :—అధ్యక్షా, Socialist నమూనా రాజ్యాన్ని స్థాపిస్తామని ఎప్పుడూ చెప్పేటటువంటి ప్రభుత్వము తీసుకరావలసిన బడ్జెటుకాదు ఇది. ఇది ప్రజలమీద ప్రధానంగా సామాన్యమైనటువంటి రైతాంగముమీద ఎక్కువ బరువువేసేటటువంటిదిగా ఉన్నది. ఈబడ్జెటు ఇంతకు

ముందు Central Government పన్నులు అధికంగా పెంచడం జరిగింది Indirect taxes అనేకము ఈరైతాంగం ఇదివరకు చెల్లిస్తూనే ఉన్నది Sales tax, motor buses మీద tax మొదలైనటువంటివన్నీ indirect గా రైతుమీద పడుతున్నటువంటివే వీటన్నింటితో ఇప్పటికే రైతాంగం మోయలేని బరువు మోస్తున్నది రైతాంగం పన్నులు ఇచ్చుకోలేనిస్థితిలో ఉన్నందువలననే వారి అప్పులుపెరిగిపోయినాయి ప్రభుత్వము తనకు రావలసిన బకాయిలను బలవంతముగా వసూలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది అనేటటువంటిది కన్పడుతూనే ఉన్నది వారు ఇవ్వగలిగిన పరిస్థితేఉంటే, తమఆస్తులు వేలమువేయించుకోవలసిన పరిస్థితి ఎందుకు ఉంటుంది? ప్రభుత్వముచేత బలవంతము చేయించుకోవలసిన పరిస్థితి ఎందుకు ఉంటుంది? ఇటువంటి పరిస్థితులు ఉన్నప్పుడు మరల పన్నులు పెంచడము అనేది ఏవిధముగా సబబని ప్రభుత్వము ఆలోచించిందో నాకు అర్థము కావడంలేదు అంతేకాదు ఈరోజున ప్రభుత్వపక్షము యొక్క సభ్యులవైఖరిచూచినప్పటికినీ, వారు పైకిమాత్రము "మేముబడ్జెటును ఆమోదిస్తున్నాము" అని చెప్పినా, వారు ఉపన్యాసంలోకివెళ్ళేటప్పటికి ఇదంతా అసంతృప్తికరంగా ఉన్నదనేవ్యక్తం చేస్తున్నారు ఇక Revenue మంత్రిగారివద్దనుంచి, ప్రభుత్వసభ్యులనుంచి ఒకటే ఒకవాదన వస్తుంది—ప్రతిపక్ష సభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు చేయడంలేదని మరి మేము చెప్పేది వారు వింటున్నారో లేదో తెలియడం లేదు ప్రతిపక్షసభ్యులు ఎన్నో నిర్మాణాత్మకమైన సూచనలుచేయడం జరిగింది ఆదాయాన్నిబట్టి పన్నులు వేయండి అనేటటువంటిది నిర్మాణాత్మకమైన సూచనకాదా? ఒకటి, రెండు ఎకరాలు ఉండే బీదరైతాంగానికి, దానిమీద వచ్చేటటువంటి ఆదాయముతోటి తన కుటుంబాన్నికూడా గడుపుకోలేనటువంటి పరిస్థితి ఉంటుంది కాబట్టి అటువంటి బీదరైతాంగంమీద పన్నులువేయడం సరియైనదికాదు, కనీసం, 1500—రూపాయలు సంవత్సరానికి ఆదాయం, అంతకులోపుగా వచ్చేవారిమీదపన్నులు విధించకుండా, అంతకంటే అధికముగా ఆదాయమువచ్చేవారిమీద వారిఆదాయాన్నిబట్టి graded గా tax వేయమని చెప్పడం అనేటటువంటిది నిర్మాణాత్మకమైన సూచనకాదా? అంతేకాదు, ఈనాడు మద్యపాననిషేధమువల్ల 15 కోట్లు రూపాయలు నష్టము మనకువస్తున్నది పోనీ దీనివల్ల త్రాగుడు తగ్గిందా అంటే తగ్గలేదు. అది ఒక కుటీరపరిశ్రమగాపెరిగి పోయింది కనుక దానివల్ల మనకు ఏవిధముగాను ఉపయోగంలేనప్పుడు దానివల్ల డబ్బుదండుగమాత్రం జరుగుతున్నప్పుడు ఎందుకు ఈనిషేధం అని ప్రతిపక్షము చెప్పుతున్నది ఆసూచనను ప్రభుత్వము ఎందుకు గమనించడంలేదు? అది వాస్తవమైన పరిస్థితికాదా? ఈనాడు నిషేధంవల్ల ఏమీ ఉపయోగంలేదు లేకపోగా కాపు సారాయివల్ల ప్రజల ఆరోగ్యం చెడుతున్నది కనుక అటువంటి నిరుపయోగమైన దానివల్ల నష్టపడడ మెందుకు దానివల్ల రాగలిగినటువంటి ఆదాయాన్ని అనవసరంగా కోల్పోవడమెందుకని చెప్పుతూ ఉంటే, ప్రభుత్వము ఎందుకు అటువంటి సూచనను నిరాకరిస్తున్నది? "అయ్యో దానిని మాత్రం ముట్టుకోము" అంటున్నారే, పాపము దానిని మాత్రము ముట్టుకొనడానికి వారికి బాధగాఉన్నదిగాని చెల్లించలేనటువంటి పన్నుభారంతో కృంగిపోతున్నటువంటి రైతాంగముమీద ఇంకా పన్నులువేసి వారి రక్తాన్ని పీల్చివేసేదానికి మాత్రం వారికి బాధలేదుగాబోలు, దానికిమాత్రం వారు సిద్ధంగాఉన్నారు; వాస్తవ పరిస్థితిని గమనించకుంటే మేమే ఆకాశంనుంచి దిగివచ్చాము అని వారు చెప్పేటటువంటి నీతికబురుకు వారు చేసేటటువంటి పనులకు ఏమాత్రం సంబంధములేదు అంతేకాదు, దుబారాఖర్చుతగ్గించమని జాగీర్దార్లకు, జమీందార్లకు ఇచ్చే టటువంటిది వాయిదావేయమని చెప్పేటటువంటిది వాస్తవిక పరిస్థితులదృష్ట్యా చెప్పేటటువంటి సూచనకాదా? అది నిర్మాణాత్మకమైన సూచనకాదా? పాపము రివిన్యూమంత్రిగారు ఏదోకొద్దిమందిగా ఉన్నటువంటి widows ను సాకుపెట్టుకొని అందరిని ఒకేగాటికి కట్టివేసేటటువంటి సిద్ధాంతాన్ని అవలంబిస్తున్నారు. అటువంటివారు ఎవరో ఒకరిద్దరు ఉంటే ఉండవచ్చు, కాని, కొద్దిని సాకుగా తీసుకొని మొత్తం అందరికి అదేపద్ధతిని

అవలంబించడమంటే అందులో అర్థముఉన్నదేమో ఆలోచించండని అంటున్నాను అందుచేత వారు చెప్పేటటువంటి కబుర్లమాత్రం Socialism ను సూచిస్తాముగాని ఆచరణలోమాత్రం జమీందార్లను, భూస్వాములను పెంచేటటువంటిదిగా ఉన్నది ప్రభుత్వము అని మనకు అర్థము అవుతుంది అందుచేత "మీరు ఏదైతే చెప్పతున్నారో, దానిని ఆచరణలోచేయడానికి ప్రయత్నించండి, ప్రజలను ఎంతోకాలము మభ్యపెట్టలేరు, మోసపుచ్చలేరు" అని వారికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను అందుచేత ఈరకముగా ప్రతిపక్షసభ్యులు చేసేటటువంటి సూచనలలో పసలేదని చెప్పేటటువంటి విధానములో అర్థములేదు అందుచేత నిర్మాణాత్మకసూచనలు ఎవరు చేసినప్పటికినీ వాటిని చాలా జాగ్రత్తగా ఆలోచించండని వారిని కోరుతున్నాను ఈవిధముగా సామాన్య రైతాంగంమీద పన్నులభారమువేయడం సబబుకాదని, దీనిని తిరిగి ఆలోచించండని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక మా తాలూకాకు సంబంధించినంతవరకు వరదలు అనేటటువంటివి ఒక భయోత్పాదకమైన విషయముగా ఉన్నది. దీనినిగురించి ప్రతిసంవత్సరము ప్రజలు ఆందోళనచెందుతున్నారు దీనిమీద ఒక ప్రధానమైనటువంటి నిర్ణయము ప్రభుత్వము చేయకుండా తాత్కాలికమైనపనులు చేయడమువల్ల ఇది పరిష్కారముకాదు. ఏదోగట్లు వెడల్పుచేయడం, ఎత్తుచేయడమువల్ల ఇది పరిష్కారముకాదు ఎందుచేతనంటే, అవి వెడల్పు చేసినప్పటికినీ, బలంగా ఉండడంలేదు, ఇది 16, 17 మైళ్లమధ్య కపిలేశ్వరంవద్ద దిగిపోయే పరిస్థితి ఏర్పడింది ఇది ప్రజలకు చాలా ఆందోళనకరముగా ఉన్నది దాదాపు 36 సంవత్సరములక్రితం అటువంటివరదలు వచ్చినప్పుడు ఇసుకమేట్లునుంచి, లంకలనుంచి కాలవలను ఏర్పాటుచేసి, ఆకాలవల కరంటు గట్టుకుకొట్టుకోకుండా ఉండేపద్ధతి ఒకసారి ఏర్పాటుచేశారు కాని తర్వాత అటువంటి ఏర్పాట్లుచేయడంలేదు. ప్రధానంగా కపిలేశ్వరపురం మాజీ జమీందారి కుటుంబముయొక్క చెయ్యి ఇందులో ఉన్నందువల్లనే ఆవిధంగా ఏర్పాటు చేయకపోవడం అనేటటువంటిది జరిగింది దానివల్ల లంకలు దెబ్బతింటాయనే ఉద్దేశంతోటి ఆవిధముగా ఏర్పాటు చేయడంలేదు కాని, దానివల్ల ఆనీటి కరెంటు గట్టును కొట్టడంవల్ల, 1953 లో వరదలువచ్చినప్పుడు చాలా నష్టము సంభవించింది దానికి తాత్కాలిక మైన ఏర్పాట్లుచేసినప్పటికీ నిరుపయోగముగాఉన్నది ఇది ప్రజలకు చాలా భాధకరంగాఉన్నవి. మరల 1959 లో వరదలువచ్చి నష్టము సంభవించింది. ఇప్పుడు మరల ఆ గట్టు 16, 17 మైళ్లమధ్యదిగిపోయినటువంటి పరిస్థితి ఉన్నది దీనివల్ల అక్కడ ప్రజలు చాలా ఆందోళనచెందుతున్నారు. అందుచేత ఆరకంగా కాలవలను ఏర్పాటుచేసి ఆకరెంటు గట్టును కొట్టకుండా ఏర్పాటుచేయవలసియున్నది లేదా ఆ ఒకమైలుకూడా గోదావరిలోకి ఏటవాలుగా అక్కడక్కడ అడ్డముకట్టేటటువంటి ప్రయత్నమైనా చేయండి, అంతేకాదు, తాత్కాలికంగా ఏదోగట్లుమీద మట్టిపోసినామని చెప్పి అవిధంగాచేస్తే ఏమీ ఉపయోగము లేదు. ఈవిషయంలో ప్రజలు చాలా ఆందోళనచెందుతున్నారు కాబట్టి దానికి ఒక శాశ్వతమైనటువంటి ఏర్పాటుచేయండని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ కె. సూర్యనారాయణ (అమలాపురం) — అధ్యక్షా, ఎన్నడూకనివిని ఎరుగని పన్నుల పెంపుదలతో అంతూపొంతూలేని ఈభారంతో మునిగియున్న ఒక్కరైతులను, పేదప్రజలనుపీల్చి పిప్పిచేసే చరిత్రాత్మకమైనటువంటి బడ్జెటును ప్రతిపాదింపగలిగినటువంటి ఆర్థికమంత్రిగారి నైపుణ్యాన్ని అభినందిస్తూ, జనసామాన్యముయొక్క సుఖదుఃఖాలను రూపుమాపే ఈబడ్జెటును ప్రతిఘటిస్తున్నాను. ఎన్నికలముందు మాత్రప్రాయంగానైనా ఈమనాతం చెప్పకుండ ముసుగులోపెట్టి ఎన్నికలుఅయిన వెనువెంటనే పన్నుల హెచ్చింపు ప్రజాశ్రేయస్సుకు అనేసాకుతో పన్నులు ఇచ్చుకొనేవారి శక్తిసామర్థ్యాలను విచారించటానికి తగిన అవకాశము ఇవ్వకుండగనే జబర్దస్తీగా పేదప్రజలపై ఈపన్నులు రుద్దటము అనేది హర్షింపదగినదికాదు. కాబట్టి భూమిశిస్తు పెంపకము బిల్లును ప్రజాభిప్రాయముకొరకు సర్క్యులేట్ చేయటానికైన అంగీకరించాలి,

లేదా సన్నకారు రైతులకు తగిన రిలీఫ్ ఇచ్చే విధంగా సవరించనైనా సవరించాలి ప్రభుత్వానికి సేల్సుటాక్సు అనేది కామధేనువులా దొరికింది మొట్టమొదట ఉమ్మడి మద్రాసురాష్ట్రములో సేల్సుటేక్సుబిల్లు ప్రవేశ పెట్టినప్పుడు, అది మధ్యపాన నిషేధచట్టం అమలుజరుపుటవల్ల కలిగే నష్టాన్ని భర్తీచేయటానికి ప్రవేశ పెట్టినామని చెప్పినారు కాని, డబ్బుకావలసివచ్చినప్పుడల్లా, ఈకామధేనువైన సేల్సుటేక్సును పెంచటం కోసము ప్రయత్నిస్తున్నారు ఇది ఒక సైంటిఫిక్ బేసిస్‌పైన పెంచుటకు ప్రయత్నంచేస్తున్నట్లు కనబడుట లేదు N.G.O. ఈ ఉద్యోగస్థులకు ఏమైనా కొంచెము ఎక్కువయిస్తే, అది సేల్సుటేక్సుద్వారా మరొక విధముగా లాక్కొంటున్నారు అందుచేత వారికి ఇచ్చిన రిలీఫ్ ఏవిధముగానూ వారికి ఉపయోగపడకుండా ఉన్నది ఈవిధముగా ప్రభుత్వము జనసామాన్యన్నిబాధపెట్టకుండ, ఆదాయాన్ని అభివృద్ధి చేసుకొనుటకు అనువైనమార్గాలు అన్వేషించాలి మధ్య పాననిషేధచట్టం గురించి ఇంతకుముందు చాలమంది గౌరవసభ్యులు మాట్లాడారు. తిరిగి నేను మాట్లాడటం చర్వితచర్వముగా ఉంటుంది వాస్తవపరిస్థితులను దృష్టిలోకి తీసుకుంటే ఈమధ్యపాననిషేధచట్టము పూర్తిగా విఫలమైనదని ఋజువైనది ఏదైన ఒకచట్టాన్ని అమలు పరుస్తున్నామంటే అది సమాజముయొక్క క్షేమానికి ఉపయోగపడాలి మధ్యపాననిషేధచట్టం మంచిపవిత్ర ఉద్దేశముతోచేశారు అది అమలుపరచవలసినదని ఆందోళనచేసినవారిలో నేనుకూడ ఒకడిని అది అమలు పరిస్తే దేశంలో ప్రజలు సుఖిస్తారని ఉన్నడబ్బు కూడబెట్టుకొని కుటుంబాలను పోషించుకొంటూ సుఖ సంతోషాలతో జీవిస్తారని ఆశించాము అయితే మధ్యపాన నిషేధచట్టము అమలుజరవటానికి ముందు ఉండే సంఖ్యకంటే, అమలుజరిపిన తర్వాత త్రాగుబోతులసంఖ్య నాలుగైదురెట్లు పెరిగిపోయింది. ముఖ్యంగా ఈకాపు సారావచ్చిన తర్వాత అది ఇళ్లల్లో అందుబాటులో ఉన్నందువల్ల దానికి ఆడవాళ్లు, పిల్లలుకూడ అలవాటుపడ్డారు. ఈసంఖ్య తగ్గటానికి బదులు నానాటికీ పెరుగుచుండుటవల్ల ఏపవిత్ర ఉద్దేశముతో ఇది అమలుజరపటానికి పూనుకున్నారో, అది నెరవేరకపోవటమేగాక, ప్రభుత్వానికి చాల ఆదాయము నష్టమవుతోంది అమ్మోనియా సారా త్రాగుటవల్ల అనేకమందిచచ్చిపోతున్నారు నేషన్‌యొక్క ఆరోగ్యం దెబ్బతింటోంది ఈవిధంగానే నేషన్‌యొక్క హెల్త్ దెబ్బతింటే ఆనేరానికి ముమ్ముందు మీరంతా బాధ్యులుగా చేయబడతారని ప్రభుత్వాన్ని నేను హెచ్చరిస్తూ, ఆచట్టాన్ని రద్దుచేసి దానివల్లవచ్చే ఆదాయముతో లోటుబడ్జెటును పూర్తిచేయవలసిందని, ఇప్పుడు అదనంగా వేసే భూమిశిస్తును పూర్తిగా రూపుమావవలసిందని నేను కోరుతున్నాను

చుట్టూనీరేగాని, త్రాగడానికి మంచినీరులేదన్నట్లు అమలాపురం మునిసిపాలిటీ డెల్టాప్రదేశంలోఉన్నా అక్కడ త్రాగటానికి మంచినీరులేదు పైగా అది ఫైలేరియాప్రదేశం, బోదకాళ్లు బృహత్తులు ఎక్కువగు తున్నాయి అందువల్ల ఒక్కసారి ఫైలేరియాజ్వరంవస్తే దానిని క్యూర్‌చేయటానికి అవకాశంలేదు. ఆమనిషియొక్కజీవితం సర్వవిధాలా నాశనం అయిపోతుంది అమలాపురం మునిసిపాలిటీ ఇదివరకు ఒక మంచినీటి సరఫరాపథకాన్ని రు 18,600 లు ఖర్చుపెట్టి తయారుచేయించి గవర్నమెంటుకు పంపింది మంచినీటి సరఫరాపథకంక్రింద 13·82 లక్షలు, డ్రైనేజిక్రింద 11·60 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా అది ప్రభుత్వం ద్వితీయపంచవర్ష ప్రణాళికా కాలంలో అమలుజరుపుతామని తెలియజేశారు. మరల మూడవప్రణాళికా కాలములో అమలుజరుపుతామని వాయిదావేశారు కాని ఈమూడవ ప్రణాళికలోకూడ దానిని అమలుజరప టానికి పూనుకొనుటలేదు. అయితే ఈమధ్య లైఫ్ ఇన్సూరెన్సు కార్పోరేషన్‌వారు అప్పుఇచ్చేటట్లయితే అమలు జరుపుకోవచ్చునని, అప్పుగురించి తీర్మానం పంపవలసినదని వ్రాశారు దానిమీద 10 లక్షలుపైగా L. I. C. నుంచి అప్పు ఇప్పించమని కోరుతూ అమలాపురం మునిసిపల్ కౌన్సిల్ ఒక తీర్మానము

ప్యాన్‌చేసి పంపించింది ఆ అప్పారావటానికి తగువిధముగా ప్రభుత్వము దోహదముఇచ్చి సహాయపడతారని ఆశిస్తున్నాను—

శ్రీ జి సూర్యనారాయణ —అధ్యక్షా, ఈబడ్జెట్‌ను నేను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను దేశములో ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. ప్రభుత్వము ఆహారధాన్యాలధరలు నిర్ణయించి, వ్యవసాయకూలీలకు, పేదప్రజలకు ఆహారధాన్యాలు చౌకధరలకు అందేటట్లు చేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను గ్రామలెవెల్‌లో గ్రామాధికారులే అన్ని విషయాలలో ఎక్కువ కష్టపడవలసి వస్తోంది వారు చిరకాలమునుండి గ్రామాలను కనిపెట్టిచూస్తూఉండి, గవర్నమెంట్‌కు లాండ్ రెవిన్యూ కలెక్ట్‌చేసిపెడుతున్నారు ఈనాడు వారిపని ఎక్కువైనది అయినప్పటికీ వారి జీతంపెంచే ఆలోచన ప్రభుత్వానికిలేదు చిరకాలంనుండి గ్రామాలను కనిపెట్టిచూస్తూ, రెవిన్యూ కలెక్ట్‌చేసేవారికి తినటానికి తిండిలేకుండా చేయటంమంచిదికాదు కనుక, గ్రామాధికారుల జీతాలుపెంచండి వేలకొలది జీతాలు తీసుకొనే పెద్దపెద్ద ఉద్యోగస్థులజీతాలు ఇంకా పెంచటం భావ్యంకాదు తక్కువజీతాలవాళ్ల జీతాలు పెంచండి వారి జీవనప్రమాణం హెచ్చుచేయాలని కోరుతున్నాను విజయనగిరం తాలూకాలో తొమ్మిదిమంది తహసీల్‌దార్లు ఉన్నారు అక్కడ ఈ 9 మంది తహసీల్‌దార్లు చేయవలసిన పని ఏమిటో అగుపడటంలేదు ఇంకా వారికి అదనంగా స్టాఫ్‌వేశారు ప్రత్యేకముగా రెవిన్యూకలెక్షన్‌కు 80 మంది రెవిన్యూ ఇన్స్‌పెక్టర్స్‌నువేశారు ఆవిధముగా హెచ్చుఖర్చుచేసేబదులు, గ్రామాధికారులకు తిండిఉండేటట్లు చూడాలని, వారి జీతం పెంచాలని కోరుతున్నాను. దేశజనాభాలో నూటికి 75 మంది పేదవారున్నారు వారు జీవించటానికి వృత్తిలేకుండా బాధలుపడుతున్నారు. ప్రభుత్వము వారికి దీర్ఘకాల ఋణాలుఇచ్చి, వారిచేతివృత్తులకు, వర్తక వ్యాపారాలకు పూర్తిగా సహాయపడాలి. దేశములోఉన్న బీదతనం పోగొట్టి, ప్రభుత్వము సోషలిస్టుసమాజాన్ని నిర్మించటానికి పూనుకోవాలి విశాఖపట్టణము జిల్లాలో ఇరిగేషన్ విషయములో—తాండవనది, చంపావతి, గంటికొండ కడకొండ ఉన్నవి 8 లక్షల రు ఖర్చుచేసి అక్కడ గడిగడ ప్రాజెక్టు నిర్మిస్తే 12 వేల ఎకరాలకు నీరు లభిస్తుంది. తక్కువఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఎడల ప్రభుత్వము హెచ్చుశ్రద్ధ చూపించి, నిర్మించాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మిస్తే, తక్కువ ఖర్చుతో ఆవి పూర్తిఅవటమేగాక, చాలా తక్కువటైమ్‌లో పూర్తవటానికి అవకాశాలున్నవి తక్కువడబ్బుతో వాటి క్రింద ఎక్కువపంట పండించే అవకాశంఉంది కాబట్టి ప్రభుత్వం ముందు చిన్నచిన్న ప్రాజెక్టులుకట్టాలి. పెద్ద ప్రాజెక్టులు కట్టకూడదనికాదు పెద్దప్రాజెక్టులక్రింద ఫలితం రావటానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది 30 లక్షలలోపు ఖర్చయ్యే మైనర్‌ప్రాజెక్టులను ప్రభుత్వంవెంటనే కట్టాలి. అప్పుడే దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరగటానికి అవకాశం లభిస్తుంది రైతులకు వ్యవసాయ ఎరువులు సకాలములో అందటంలేదు భీమునిపట్టణము తాలూకాలో పంటలుపోయినాయి, విత్తనాలు సప్లయిచేయవలసిందిగా అక్కడి రైతులు దరఖాస్తులు పెట్టారు. అక్కడ వరినాట్లు చేయవలసిన సమయమువచ్చింది ఇంతవరకు అక్కడ రైతులకు విత్తనాల సప్లయిజరగలేదు రైతులకు చిన్నచిన్నపనులు చేసుకోవాలన్న సిమెంట్ లభించటం లేదు. సిమెంట్‌కు లైసెన్సుఇచ్చే అధికారము కలెక్టర్‌కు ఉన్నది జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఇంజనీర్‌ను కన్‌సల్ట్‌చేయాలి. పేదరైతులు సిమెంట్‌కు స్వయముగా కలెక్టర్‌కు అప్లికేషన్ ఇచ్చుకోటానికి అవకాశంలేదు. ఇంజనీర్‌ద్వారా దరఖాస్తుపెట్టాలి. పూర్వము సిమెంట్ ఇవ్వడమనేది తహశీల్‌దార్ అధ్వర్యమున ఉండేది. ఇప్పుడు ఆ అధికారము కలెక్టర్‌కు ఇచ్చారు ఇప్పుడు సిమెంట్ బ్లాక్‌మార్కెట్‌చేసే వర్తకులకు ఇస్తున్నారు. వారు సిమెంట్‌లో బూడిదకలిపి, హెచ్చుధరకు అమ్ముతున్నారు. పూర్వంలాగానే తాలూకా లెవెల్‌లో తహశీల్

డార్ ద్వారా రైతులకు సిమెంట్ అందుబాటులో ఉండేటట్లు చేయాలని కోరుతున్నాను విద్యారంగములోమనంచాలా ముందుకు పోతున్నాము, సంతోషము కాని సామాన్యరైతులకెవరికీ తమబిడ్డలను డాక్టర్, ఇంజనీరింగ్ కోర్సులను చదివించేశక్తిలేకుండా ఉన్నది డాక్టర్, ఇంజనీర్స్‌లో పేదరైతులబిడ్డలుగాని, వ్యవసాయకూలీల బిడ్డలుగాని ఎవరూలేరు. పెద్దభూస్వాముల బిడ్డలే ఇంజనీర్స్, డాక్టర్స్ అవుతున్నారు. వారికే హాస్టల్ సౌకర్యాలు లభిస్తున్నవి తిండి, బట్ట ఉన్నవారికే ఉద్యోగాలు దొరుకుతున్నవి తిండి, బట్టలేనివారికి ఉద్యోగాలు దొరకటంలేదు భూఖామందు అబ్బాయే ఇంజనీర్, డాక్టర్ అవుతున్నాడు దానివల్ల మన వ్యవసాయము కుంటుపడుతున్నది విద్యవల్ల నవనాగరికతవచ్చింది పల్లెటూళ్ళువదలి పట్టణాలలో కాపురాలు పెట్టటానికి ఇష్టపడుతున్నారు తనకున్న భూమి అమ్ముకోవటమో, లేక ఏ పాలికాపునో పెడితే సగానికి సగంపంట పండించటమో జరుగుతున్నది కేవలం ఉద్యోగముతప్ప వేరే అధారం లేనివారికే ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలి కమ్మరులు, కుమ్మరులు, వడ్రంగులకు ప్రభుత్వము సహాయముచేయాలి వారు తయారుచేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యాలులేవు వారికి తినటానికి తిండిలేక బాధపడుతున్నారు. వారికి ప్రభుత్వము కో-ఆపరేటివ్ సొసైటీలుపెట్టి దీర్ఘకాల ఋణాలుఇచ్చి, వారి వృత్తులను అభివృద్ధిపరచి, వారు తయారు చేసేవస్తువులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తిచేస్తున్నాను

*శ్రీ కె యస్ నారాయణ (సికందరాబాదు)—అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ప్రతిపాదనలను బలపరుస్తూ, కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను మన మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ " (బోల్డ్ అండ్ ఇమాజినేటివ్ బడ్జెట్) bold and imaginative " అని మనవిచేస్తున్నాను థర్డ్‌ప్లాన్‌లో రెండవసంవత్సరం ప్రారంభమైనది గత సంవత్సరం మనంఏమీటాక్సులు వేసుకోలేదు ఈ ఐదుసంవత్సరాలలో మన రిసోర్సెస్ ఎంత పెంచుకోవాలనేది దృష్టిలోపెట్టుకొని మన ఆర్థికమంత్రిగారు సర్‌ప్లస్‌బడ్జెట్‌ను ప్రెజంట్‌చేశారు అర్హతగల విద్యార్థులకు హయ్యర్‌స్టడీస్ చదివించటానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని కొత్త ప్రతిపాదన ఒకటి చేశారు అలాగే ఓల్డ్‌ఏజ్ పెన్షన్‌స్కీము కంటిన్యూచేస్తున్నామన్నారు అయితే ఆ వయస్సు 75 సంవత్సరములనుండి 60 సంవత్సరాలకు చేస్తున్నామన్నారు 60 సంవత్సరాలుకూడ ఎక్కువే 50, 55 సంవత్సరాల వయస్సుగల దిక్కులేని వయోవృద్ధులకు సహాయపడేటట్లుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను రెండులక్షలమంది పేదవిద్యార్థులకు మిడ్‌డే మీల్స్‌పెట్టే స్కీముకూడ ప్రవేశపెడుతున్నారు ఇది చాలా గొప్పవిషయము ఇటువంటి కొత్తప్రతిపాదనలతో సర్‌ప్లస్‌బడ్జెట్ ప్రతిపాదించిన ఈప్రభుత్వాన్ని, ఆర్థికమంత్రిగారిని అభినందించక తప్పదు

ఒకప్లాన్‌ను ముందుపెట్టుకొని, ఒక ఆశయాన్ని ముందుపెట్టుకొని, సోషలిస్టు సమాజనిర్మాణము కోసం కృషిచేస్తున్నామని election manifesto లో వ్రాసుకొని budget ప్రవేశపెడుతున్నప్పుడు దాని implementation కు తగినవసతి ఏర్పాటుచేసుకోవలసిన అవసరం ఎంతైన ఉన్నది. ఈరోజు ఈ budget మంజూరు అవుతున్నది. దీని implementation బాధ్యతఅంతా administrative machinery పైన ఆధారపడి ఉన్నది పరదేశీయులు ఇంగ్లీషువారు ఉన్నప్పుడు వారికి అనుకూలంగా ఉండడంకోసం వారి సామ్రాజ్యం సుస్థిరంగా ఉండాలనే మనస్తత్వంతో ఏర్పాటుచేసుకొన్నటువంటి administrative set up లో ఈరోజు ఈవిధముగా విప్లవాత్మకరమైన మార్పు, అదికూడ శాంతియుతుంగా సోషలిస్టు సమాజాన్ని నిర్మాణముచేయాలనే ఉద్దేశ్యానికి అనుగుణముగా, చేసుకోకపోతే ఇదంతా వృధాఅవుతుంది అది చేసుకోకపోతే ఎంత తొందరగా మనలక్ష్యాన్ని మనగమ్యస్థానాన్ని చేరుకోవాలి అనుకుంటున్నామో అంత తొందరగా చేరుకోలేకుండా పోతాము అది చాల ముఖ్యమైన విషయం

అని మనవిచేస్తున్నాను Administrative reforms ఎస్తున్నాయి దానిలో ప్రభుత్వం ఈవిషయానికి priority యిచ్చి చాల radical గా ఆలోచించి చేయాలి ఇంతకుముందు మాట్లాడి సభ్యులు ఏవో grievances చెప్పతూనే ఉన్నారు. ప్రతి Department కు సంబంధించి ఏదో grievance చూస్తూనే ఉన్నాము నా constituency కి సంబంధించి సికింద్రాబాద్ విషయము నేను చెప్పగలను సికింద్రాబాద్‌లో water problem ఉన్నది సీతాఫలమండిలో త్రాగడానికి మంచినీళ్ళులేక 40, 50 వేలమంది బాధపడుతున్నారు Capital city లో ఒక భాగంగాఉన్నది మునిసిపల్ కార్పొరేషన్‌వారు స్కీము మంజూరుచేసి ప్రభుత్వానికి పంపించినారు అది ప్రభుత్వానికివచ్చి 4,5 సంవత్సరాలు అయింది ఇంతవరకు ఏమికాలేదు ఇది మునిసిపాలిటీకి సంబంధించినదని water works వారు అంటారు మాకు సంబంధించినదికాదు Water Works department చేయువలసింవని Municipal Corporation వారు అంటారు. వీరిదగ్గరకుపోతే వారి దగ్గరకుపంపుతారు వారిదగ్గరకుపోతే వీరిదగ్గరకు పంపుతారు ఆఖరికి Minister గారి దగ్గరకు వెళ్లి చెపితే ఆయన officials ను పిలిపించి ఏమితేలింది అని అడిగితే Municipal Corporation చేయవలసిందని చెప్పారు తర్వాత మేము డిపార్టుమెంటుకువెళ్లి ఆ G.O.'s లన్నితీసి ఎవరిది ఈబాధ్యత అనిచూస్తే Water Works Department బాధ్యత లని తేలింది. మినిస్టరుగారిముందు ఆయన ఆఫీసులో ఈవిధముగా బాధ్యతలేకుండా officers మాట్లాడుతారు. మాకు సంబంధించినదికాదు అని త్రోసివేసే మనస్తత్వం administrative officials లో ఉన్నప్పుడు ఏవిషయమైనా కష్టముఅవుతుంది త్రాగడానికి మంచినీరు అడుగుతూ ఉంటే 4, 5 సంవత్సరాలు నుంచి ప్రతిసంవత్సరం lapse అవుతున్నది ఆ amount మళ్లి యివ్వడం మళ్ళి lapse కావడం జరుగుతోంది Slum Clearance Scheme ఒకటి తీసుకున్నారు అమ్ముగూడ settlers colony లో Central Government Sponsored Scheme ఇప్పటికి 6, 7 సంవత్సరాలు అయింది స్కీము మంజూరు అయింది Land acquisition చేస్తున్నాము అంటారు. ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో? ఈవిధముగా slum clearance చేస్తే city లో ఉన్నటువంటి slums ను, urban areas లో ఉన్న slums ను తీసివేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో ఎన్ని plans కావలసి వస్తుందో ఆలోచించుకోవాలి ఉదాహరణకు ఈరెండుకేసులు మనవిచేస్తున్నాను

Food prices దినదినానికి చాలపెరిగిపోతున్నాయి ఆ prices ను control చేయడంకోసం ప్రభుత్వము గట్టిగా ప్రయత్నంచేయాలని మనవిచేస్తున్నాను. ఈసంవత్సరం ఇంకా వర్షాలు లేకపోవడంచేత దాన్యంధరలు యిప్పడే పెరిగిపోయి ఉన్నాయి. వర్షాలు రాలేదు పంట ఏమి అవుతుందో క్లిష్టపరిస్థితి ఏర్పడుతుందనే అభిప్రాయముతో ధరలు ఇప్పడే పెంచబడ్డమాట వాస్తవం ఎంత జీతాలు ఎక్కువచేసినా Non-gazetted staff కు 5 రూపాయలు, 10 రూపాయలు యిస్తాము ఒక item మీద ఆడబ్బుపోతుంది వారికి తృప్తి ఉండదు Plan కు ఖర్చు పెట్టకుండా services కు యిస్తున్నామని మనంబాధపడుతూ ఉంటాము ప్రభుత్వం ఈవిషయము ఆలోచించాలని మనవిచేస్తున్నాను

Industrialisation గురించి ఎక్కువశ్రద్ధచూపుతున్నాము. అటువంటప్పుడు power shortage ఉండడడంచాల శోచనీయము. ఏకారణంచేతవచ్చిందోగాని త్వరితంగా ఈ power

shortage ని తీసివేయకపోతే చాలఇబ్బందివస్తుంది Industries పెరగాలి, Industrialists ముందుకురావాలి అని అంటున్నప్పుడు power లేకుండా ఏవిధముగావస్తాయి Rationing పెడుతున్నాము మీరు యింతే వాడుకోవాలి అంటున్నప్పుడు contradictory ఉంటుంది శ్రీశైలం పోచంపాడు river water dispute లో ఆగిపోయినాయి. అవి ఎప్పుడువస్తాయో, ప్రతిసంవత్సరం ఇప్పుడేవస్తుంది మంజూరి అనుకుంటున్నాము కాని రావడంలేదు వాటితోనే సరిపెట్టకుండా గవర్నమెంటు priority యిచ్చి power shortage లేకుండా చేయడానికి ప్రయత్నం చేయాలి. Allwyns సిరిపూర్ public sector లో ఉన్నవాటిని private sector కు ఎందుకు యిచ్చారు అనే criticism వచ్చినది ఒకసారి Estimates Committee recommend చేసినది Allwyns ను public sector లోకి తీసుకురావాలని. అటువంటప్పుడు రాజమండ్రి మిల్సులో public participation ఏకారణంచేత invite చేసినాము ? సోషలిస్టు సమాజ నిర్మాణానికి ఇది అనుగుణంగా ఉన్నదా అనే విషయాన్నికూడ ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను Central Railway కు సికింద్రాబాద్ headquarters గా ఇక్కడ zone ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను క్రొత్తగా railways రాకపోతే ఏమాత్రం అభివృద్ధిఉండదు. ఎప్పుడైతే కొత్త railways వస్తాయో అప్పుడు చాలత్వరితముగా అభివృద్ధికావడానికి లవకాశం ఉంది కొత్త lines మన State లో వేయడంలేదు South-Eastern Railway, Central Railway, Southern Railway ఇంకా ఎన్నో Railways మన state కు విభాగించి ఉన్నవి Southern Railways కు, Madras headquarters అయితే అక్కడ Tamilians యొక్క interest గమనిస్తారుగాని మనకు మామూలుగా కావలసిన amenities కూడ వారు చూడడంలేదు ఇంత అన్యాయమైన పరిస్థితి ఉన్నది మా State కు ఒక zonc యివ్వమని అడగవలసిన అవసరంలేకుండానే Central Zone divide చేసి ఇతర States భాగాలనుకూడకలిపి ఇక్కడ ఒక zone చేయాలి Bombay లో రెండు headquarters ఉన్నాయి Western Railway, Central Railway. Central Railway ను సికింద్రాబాద్‌కు మారిస్తే బాగుంటుంది అన్ని సౌకర్యాలు సికింద్రాబాద్‌లో ఉన్నాయి. ఇది headquarters లో ఉన్న place. ఈవిషయములో మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంమీద ఒత్తిడితీసుకువచ్చి ఏవిధంగానైన వారిని ఒప్పించి చేయాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను

*శ్రీ ఎన్ అమరనాథరెడ్డి (వాయల్‌పాడ్) —అధ్యక్షా, 62–63 సంవత్సరానికి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన budget ను ఎలపరచ లేకపోయినందుకు చాల విచారిస్తున్నాను భూమిపై ఎక్కువ శిస్తు విధించి ప్రవేశ పెట్టిన బిల్లు రైతులను చాలవరకు కలవర పెట్టింది. రాయలసీమలో 10 సంవత్సరాలనుండి వర్షంలేక చాల గడ్డు పరిస్థితులు రైతాంగం ఎదుర్కొన వలసి వస్తున్నది. ఇంతకుముందు గంజికూడ దొరకని పరిస్థితి ఏర్పడినది. ఇప్పటికి కూడ కరువు ప్రాంతంగా ప్రకటించబడి కరువుతో బాధపడే ఈ రైతాంగం పైన, కట్టవలసిన పన్నులే కట్టలేక రెమిషన్ కోరుతూ ఉండే పరిస్థితులలో మరల అధిక పన్నులు వేయడం మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు ఉంటుందని మనవి చేస్తున్నాను. మద్యపాన నిషేధం గురించి ప్రతి ఒక సభ్యుడు ప్రభుత్వానికి తెలియజేశారు. కోట్లాది రూపాయలు మనకు వచ్చే ఆదాయం అడుగంటి పోయింది ఈ పథకం నూటికి నూరు పాళ్ళు అమలు జరగలేదని చెప్పక తప్పదు ఇది Cottage Industry

తయారైంది. ఈ చట్టం అమలు జరపకముందు 100కి 30 మంది త్రాగుతూ ఉండేవారు ఈ నాడు నూటికి 95 మంది త్రాగేవాళ్లు తయారైనారు Sulphate కొరత ఉన్నది అంటే అది మద్యపాన నిషేధంవల్లనే అని నేను తెలియ చేయగలను. బెల్లం తుమ్మ చెక్కలో అయితే 8 దినాలలో సారా తయారు అవుతుంది. Sulphate వేస్తే రెండు దినాలలో అతి త్వరగా సారా తయారు అవుతుంది. Scientific method లో సారా చేసేదానికి sulphate ఉపయోగించడంవల్ల వాస్తవంగా sulphate అవసరం ఉండేవాళ్లకు దొరకనీయకుండా సారాయి ఉత్పత్తి దారులు sulphate ను black market లో కొంటున్నారు. అమలు జరపలేని, ఉపయోగంలేని ఈ మద్యపాన నిషేధ చట్టాన్ని రద్దు చేస్తే మనకు చాల ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాను

ఈ పైలట్ ప్రాజెక్టులో వాయల్పాడు తాలూకా, మాయనిపల్లి తాలూకాలను చేర్చినందుకు నా సంతోషాన్ని ప్రకటిస్తున్నాను ఇది శాశ్వత కరువు నివారణ కొరకు ఏర్పాటు చేసిన పథకం ఇందులో కాటిల్ డెవలప్‌మెంటు, షిప్‌కీపింగ్, బీ కీపింగ్, పౌల్ట్రీ డెవలప్‌మెంట్, సాయిల్ కన్‌సర్వేషన్ మొదలగునవి అనిమల్ హస్‌బెండరీ క్రింద పదహారు లక్షల ముప్ఫైయ్యారు వేల రూపాయిలవరకు కేటాయించారు. అంతే గాక చేల గట్లులు వేయడానికి కూడా కేటాయించారు వర్షాలు పడితేగదా గట్లు వేయడానికి వీలుండేది. ఇంక వర్షాలే లేకపోతే గట్లు ఏ విధంగా వేస్తారు? అడవులను అభివృద్ధి చేయడానికి 60, 70 లక్షల వరకు కేటాయించినట్లున్నారు ఒక ప్రక్కన బొగ్గు పర్మిట్లు విపరీతంగా యిస్తూ మరొకప్రక్క అడవులను అభివృద్ధి పరచడానికి అంటూ శాశ్వత కరువు నివారణ పథకంలో కేటాయించడం ఏవిధంగా సమంజసంగా వుంటుందో అర్థం కావడం లేదు శాశ్వత కరువు నివారణ పథకం క్రింద బీ కీపింగ్ మొదలైనవాటికి కేటాయించడం కూడా సమంజసంగా లేదు ఇందులోనేగాక, ప్రత్యేకంగా అనిమల్ హస్‌బెండరీకి కేటాయించడం కూడ బాగాలేదు ఈ మొత్తాలను విద్యుచ్ఛక్తికి, మైనర్ ఇరిగేషన్ వంటి రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగమును కలిగించే వాటి నిమిత్తం ఖర్చు పెడితే బాగుంటుంది. మనం అనుకున్న వాటిని సాధించడానికి కూడా అవకాశం కలుగుతుంది. ఆ విధంగా చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

హైడ్రోగ్రాఫిక్ సర్వేయొక్క అవసరం కూడా ఈనాడు ఎంతో వున్నది ఈ సర్వేవలన అయిదువందల అడుగుల లోతున కూడా నీరు వున్నదీ, లేనిదీ తెలుస్తుంది ప్రస్తుతం పంజాబు రాష్ట్రంలో వారు దీనిని అమలు జరుపుతున్నారు దానివలన ఎక్కడ నీరు వున్నది, ఎంతలోతున వున్నది సులభంగా తెలుస్తుంది. కోళ్లకు, కుక్కలకు ఖర్చుపెట్టడంకన్నా యిటువంటి వాటి క్రింద ఖర్చు పెట్టడం ఎంతయినా అవసరం. ఆ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

నా నియోజకవర్గములో కలిగిరిమహల్ విద్యుచ్ఛక్తి పథకమున్నది ఇది ఎనిమిది లక్షల ఎనభై వేల వంద రూపాయిలకు టెక్నికల్‌గా అప్రూవ్ అయిన పథకం. శాంక్షను అయినప్పటికి, యింతవరకు ఆ పని జరగడం లేదు. దానికి సంబంధించి మేము మెమొరాండం యివ్వడం కూడ జరిగింది. ఈ బడ్జెటులో దాని క్రింద ఏమీ కేటాయించలేదు. విద్యుచ్ఛక్తి వస్తుంది, మోటార్లు పెట్టి సాగుచేసుకొనవచ్చునని అక్కడి రైతులు ఎద్దులను కూడ అమ్ముకున్నారు మూడు నెలలలో వస్తుందన్నారు. ఇంతవరకు ఆ స్కీమును చేపట్టలేదు. ఇదిచాలా విచారకరమైన విషయం. తక్షణమే దీనిని చేపట్టవలసిందిగా కోరుతున్నాను 1953–54లో నెమ్మలపల్లి ప్రాజెక్టుకు సంబంధించి 26 లక్షల రూపాయిలతో ఎస్టిమేషన్ తయారు చేశారు దానికి సగం మొత్తం కేంద్రం మండి గ్రాంటుగా వచ్చే అవకాశం కూడా వుంది. ఆ గ్రాంటును బావులకు మళ్లించినట్లుగా

తెలుస్తున్నది ఈ నిమ్మలపల్లి ప్రాజెక్టువలన పదివేల ఎకరాలు అదనంగా సాగులోనికి రావడానికి అవకాశముంది కనుక, వెంటనే ప్రభుత్వం దీనికి సంబంధించిన గ్రాంటును దీని క్రిందనే ఖర్చుపెట్టే ఏర్పాటుచేస్తూ వెంటనే పనిని ఆరంభించడానికి చర్యలు గైకొనవలసిందిగా కోరుతూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి కె నారాయణరెడ్డి (పైలేరు)—అధ్యక్షా, ఈనాడు చిత్తూరు జిల్లాలో పోలీసు సహాయంతో నిర్బంధంగా పన్నులు వసూలుచేయడం జరుగుతున్నది. ఇక్కడ మన రెవిన్యూమంత్రిగారు రెవిన్యూ నిర్బంధంగా వసూలుచేయవద్దని కలెక్టర్లుకు ఆర్డర్లు పంపించామంటారు కలెక్టరును అడిగితే మేము నిర్బంధంగా వసూలుచేయడంలేదు అంటారు ఇందులో ఏదో నాటకం వుందని నేను అనుకుంటున్నాను ఎందుకంటే—వ్యవసాయదారులకు విత్తనాలకు, వ్యవసాయఖర్చులకు చాలాడబ్బు అవసరమయ్యే సమయములో రైతునుండి పన్నును వసూలుచేస్తున్నారంటే—అది నిర్బంధంగా గాక యింకేమవుతుందని అడుగుతున్నాను రైతులు 'నాగు' పద్ధతిపై అప్పులుతెచ్చుకుంటున్నారు వారినుండి ప్రభుత్వం నిర్బంధంగా పన్ను పోలీసుసహాయంతో వసూలుచేస్తున్నది. చెరుకువారిపల్లి మొదలగు గ్రామాలకు సంబంధించి నేను కొన్ని మహజరులు కలెక్టరుకు ఇచ్చాను అవి ఇచ్చిన మూడవనాడే చంగలరాయ శెట్టి అనే స్పెషల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ పోలీసు సహాయముతో నిర్బంధంగా వసూళ్లకు పూనుకున్నారు దీనినిబట్టిచూస్తే మంత్రివర్గానికి, కలెక్టర్లుకు మధ్య లాలూచీవున్నదేమోనని పిస్తున్నది మంత్రులు మాత్రం నిర్బంధంగా వసూలుచేయరు అని ఇక్కడ చెబుతున్నారు నిర్బంధంగా వసూలుచేయడంలేదని కలెక్టర్లుచెబుతూ వుంటారు ఆచరణలోమాత్రం చాలా నిర్బంధంగా, పోలీసు సహాయముతో వసూళ్లు జరుగుతున్నాయి అందువలన దీనిలో ఏదోనాటకం వున్నదని అనుకొనవలసి వస్తున్నది అంతేగాక, ఏ సమయములో ఏకార్యక్రమం నిర్వహించవలయునో ఆసమయములో దానిని నిర్వహించడంలేదు ఒక కార్యక్రమం నిర్వహించవలసిన సమయములో మరొక కార్యక్రమం నిర్వహించడంజరుగుతున్నది అందువలన వాటివల్లకలిగే ఫలితాలు సక్రమముగావుండకపోవడం జరుగుతుంది వసూళ్లసమయములో వసూళ్ల కార్యక్రమంతీసుకొనరు పట్టాలు ఇవ్వవలసిన సమయములో పట్టాలు యివ్వరు కనుక ఏసమయములో ఏకార్యక్రమము నిర్వహించవలయునో ఆసమయములోనే దానిని చేపట్టేందుకు శ్రద్ధవహించవలసిందిగా ఉమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను 'నాగు' వడ్డీపై రైతులు అప్పులుతెచ్చుకొనే జూన్, జూలై, ఆగస్టునెలల్లో వసూళ్లుప్రారంభించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఈనెలలలో పట్టాలు ఇచ్చేకార్యక్రమం జరగాలి ప్రభుత్వము దీనిని గమనించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను

ఈసమయములో పోలీసు శాఖనుగూర్చి కూడ రెండుమాటలు చెప్పదలచుకున్నాను. వారు సక్రమంగా తమ బాధ్యతలను నెరవేర్చడంలేదు పులిచెర్ల అనే గ్రామములో బి వి రెడ్డి అనే ఒక పెద్ద భూస్వామి వున్నాడు అతను రైతాంగముపై దాడిచేస్తూంటాడు ఆనాడు అనుకూలమైన పోలీసు అధికారులుండిన ఆదాడులను అరికట్టగలిగాము ఈనాడు పోలీసు అధికారులు అతనితో లాలూచీఅయి రైతాంగంపై విపరీతమైన దాడులుచేస్తున్నారు. ఇంక వారికి రక్షణలేకుండాపోయినది. పులిచర్ల, కల్లూరు ప్రాంతాలలో కాంగ్రెసువారిని కూడ వీరు వదిలిపెట్టడంలేదు కల్లూరులో వంకాయలపాటి మునిస్వామి నాయుడు అనే ప్రముఖ కాంగ్రెసువాది వున్నారు ఆయన జిల్లాకాంగ్రెసుమండలి మాజీ సెక్రెటరీ. వారినికూడ కొట్టించడం జరిగింది. అంతేగాక, ఆగ్రామముపై పోలీసులు దాడిచేశ్లారు. అల్హాబాద్ హైకోర్టులో శ్రీముల్లాగారుఇచ్చిన జడ్జిమెంటు జ్ఞాపకంచూసేవుంటారు దానిప్రకారం మాప్రాంతంలో ప్రత్యక్షముగా జరుగుతున్నది పోలీసులు నా

ప్రాంతములో ఆవిధముగా ప్రవరిస్తున్నారు అదేవిధముగా, పీలేరులో ఒక ఎడిషినల్ సబు–ఇన్‌స్పెక్టరున్నాడు అతను ఒక ప్రైవేట్‌హౌస్‌లో వుంటున్నాడు సకాలములో ఎలక్ట్రిసిటీబిల్లు చెల్లించకపోవడంవలన కనెక్షన్‌తీసివేశారు ఆఉద్యోగిని పిలిచి ' నువ్వు ఆవిధముగా తీసివేయకూడదు ' అని సబు–ఇనస్పెక్టర్ అన్నాడు. అందుకా ఉద్యోగి ' నావిధి నేను నిర్వర్తించకపోతే నాఉద్యోగం వూడిపోతుంది' అన్నాడు ఆతర్వాత రెండు పార్లు ఆవిధముగా జరిగింది రెండవసారి ఇనస్పెక్టర్ అతనినిపిలిచి కొట్టడం జరిగింది ఈవిధముగా జరుగుతున్నాయి. ప్రభుత్వము ఈవిషయాలన్నీ గమనించి పరిపాలనావిధానాన్ని సవరించడానికి ప్రయత్నించ వలసిందని కోరుతున్నాను.

విద్యుచ్ఛక్తిగూర్చికూడ ఈసమయములో రెండుమాటలు చెబుతాను వెల్లూరులో ధర్మల్‌స్టేషన్ ఏర్పాటుచేస్తామన్నారు తుంగభద్ర పవర్‌స్కీము ఒకటిరెండు సంవత్సరాలలో పూర్తిఅవుతుందని అన్నారు వెనుకబడిన ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయిచేయడములో ప్రాముఖ్యమిస్తామన్నారు. అదేవిధముగా, పైలట్ స్కీములోకూడ ఎలక్ట్రిసిటీ ఎక్స్‌టెన్‌షన్‌స్కీములు చేర్చబడ్డాయి అయితే ఆచరణలోమాత్రం వేరొక విధముగా జరుగుతున్నది చిత్తూరు, అనంతపురం జిల్లాలలోవున్న కన్‌స్ట్రక్షన్ డివిజన్ ఎత్తివేయబడింది. గుంతకల్లు స్టోర్‌నుండి రెండున్నరలక్షల రూపాయిలు విలువగల మెటీరియల్ తగ్గించారు అంతేగాకుండా, గుంతకల్లువర్క్‌షాపునుండి కొంతమెషినరీ తగ్గించడం జరిగింది. గుంతకల్లువర్క్‌షాపు మూసివేసే పరిస్థితి ఏర్పడింది కరువుతో బాధపడుతున్న రాయలసీమప్రాంతములోని కన్‌స్ట్రక్షన్ డివిజన్‌ను ఎత్తివేయడం మాత్రం చాలా విచారకరమైన విషయం. కనుక, దానిని వెంటనే తిరిగి ఏర్పాటుచేసి కార్మికుల నిరుద్యోగాన్ని పోగొట్టవలసిందిగా కోరుతున్నాను. ఈసందర్భములో మరొక ముఖ్యవిషయముకూడ చెప్పవలసివుంది పాకాల సబు–స్టేషన్‌కు సంబంధించి లో వోల్టేజ్ చేయడంవలన ఈరెండునెలలలో అయిదువందల మోటర్స్ కాలి పోయినవి ఒకసారి గనుక కాలిపోతే దానికి 150 రూపాయిలవరకు ఖర్చుపెట్టవలసి వుంటుంది Animal Husbandry వున్నది క్రిందటి సంవత్సరం ఒక " జబ్బువాపు " పశువులు చాలాచచ్చిపోయాయి. రైతాంగం చాలనష్టపడింది అక్కడి డాక్టర్లు " మందులేదు, హైదరాబాదుకు Telegrams ఇచ్చాము, యింకారాలేదు " అంటున్నారు ఇటువంటి సమయములో పన్నులువేస్తున్నారు దీనిని అందరూ ప్రతిఘటిస్తారు. ఈప్రభుత్వానికి అధిక పన్నులు వేయడానికి ఏవిధమైన moral responsibility వున్నదో నాకు తెలియడంలేదు.

శ్రీ పి సత్యనారాయణ (పాల్వంచ) — అధ్యక్షా, ఈసంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెటును సమర్ధించలేకుండావున్నానని చెప్పడానికి చాల విచారముగావుంది రైతాంగాన్ని కలవరపెట్టి ఆందోళనకు గురిచేసే భూమిశిస్తు పెంపకంబిల్లు ఈ బడ్జెటువెంటవచ్చి ఎవ్వరూకూడ సానుభూతితో ఆలోచించే పరిస్థితి లేకుండా చేసింది. అందువల్ల నేను ఈబడ్జెటుకు వ్యతిరేకిస్తున్నాను ఒక గౌరవసభ్యుడు దేశాభి వృద్ధికావాలంటే కోటీశ్వరులుకావాలి, మనకు లేరు అన్నారు. బొంబాయి, కలకత్తా మున్నగుచోట్ల కోటీశ్వరులు [illegible] మనకుకూడ కోటీశ్వరులు వస్తేబాగుండును అన్నారు. అది ఖండినిముళ్ళా వెనుకకు త్రిప్పడమే [illegible] కొంటున్నాను. కోటీశ్వరులువస్తేనే దేశము అభివృద్ధిచెందుతుందనుకోవడం చాల [illegible] ఆది కవిత్వం, గానం, పోషింపబడాలంటే వెనుకటివలె మహారాజులు వస్తేనే సాధ్యం అవుతుంది [illegible] [illegible] ఇరుగుపొరుగుదేశాలతోకంటే ఇరుగుపొరుగురాష్ట్రాలతో పోల్చుకొని తగురీతిగా [illegible] [illegible], [illegible] తప్పు పట్టవలసిన అవసరంలేదు. ఆర్థికమంత్రిగారి బడ్జెట్ను

స్పీచ్ చూస్తేవారికి ఆత్మసంతృప్తి ఎక్కువగానున్నట్లు కనుపిస్తోంది విద్యుచ్ఛక్తి విషయములో చాలకోత కనుపిస్తున్నది అయినా ప్రభుత్వము ఆత్మసంతృప్తిని వెలిబుచ్చుతున్నది ప్రణాళికలో తక్కువ లక్ష్యాలు పెట్టుకొని అవి సాధించగలిగామని సంతృప్తిపడుతున్నట్లు కనుపిస్తోంది ఇవి ఒక స్కూలునుంచి 3 మంది విద్యార్థులు పరీక్షకువెళ్ళి ముగ్గురూ pass అయితే 100% success అను కొన్నట్లుగావున్నది తక్కువ లక్ష్యాలుపెట్టుకొని, రాష్ట్రావసరాలు, అభివృద్ధిదృష్టిలో పెట్టుకోకుండా సాధించామనుకొని ఆత్మసంతృప్తిని ప్రదర్శించడం మంచిదికాదు విద్యుశ్శక్తి లోటువల్ల అనేక పరిశ్రమలు దెబ్బతింటున్నాయి మనరాష్ట్రములో ప్రధానమైన బొగ్గు పరిశ్రమనష్టపోతోంది కరీంనగరం జిల్లా రామగుండంనుంచి గోదావరిదగ్గర బొగ్గుగనులకు 4 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తియిస్తామని చెప్పి, ఇప్పుడు 500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిమాత్రమే ఇస్తామంటున్నారు దీనినిబట్టి విస్తరణ కార్యక్రమం కుంటుపడు తోంది రామగుండంనుంచి విద్యుచ్ఛక్తి వస్తుందని ఆశపెట్టుకొని బెల్లంపల్లిలోవున్న turbines ను కొత్తగూడెమునకు తరలించారు తీరా విద్యుచ్ఛక్తి సరఫరాకాదనేసరికి కొత్తగూడెంనుంచి ఆ turbines మార్చారు అక్కడి Power House ను అభివృద్ధిచేసుకోడానికి చిక్కులువస్తున్నాయి ప్రణాళిక వేసుకోవడంలో భవిష్యత్తును గురించిన ఆలోచన లేకపోవడమే దీనికి కారణము.

ప్రభుత్వ పరిపాలనలో వివిధ డిపార్టుమెంటులమధ్య సమన్వయము సరిగాలేదు Coal Mines Welfare Fund Scheme క్రింద కొత్తగూడెంలో రుద్రంపూడి వెల్ఫేరు సెంటరు construct చేయాలి స్కీము మంజూరు అయినది రాష్ట్రప్రభుత్వము భూమి కేటాయించడములో చిక్కులు రావడమువల్ల ఆర్థిక వనరుల్నవుండి, స్కీము మంజూరుఅయి 3, 4 సంవత్స రాలనుంచీ ఆకేంద్రము అట్లానే వుండిపోయింది ఆ కంపెనీ జెర్నల్ మేనేజరుకు ఫారెస్టు డిపార్టుమెంటువారు " నిన్ను ఎందుకు prosecute చేయకూడదు " అని ఒక సమను జారీచేశారు ఆయన చేసిన మహాపాపం ఏమిటంటే—3, 4 ఏండ్లక్రితం ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు అక్కడి steel plant కు ప్రారంభోత్సవంచేసే సందర్భములో ఫారెస్టు డిపార్టుమెంటుకు చెందిన భూమిని 10, 20 అడుగులు encroach చేయడం జరిగిందిట ఎని తొందరలోచేసిన ఆమహానేరానికి ఫారెస్టు డిపార్టుమెంటు వారు ఆయనను prosecute చేస్తామని notice జారీచేశారు ఇది స్టేటు గవర్నమెంటుకు సంబంధించిన పరిశ్రమ అని తెలుసు ఒక డిపార్టుమెంటుకూ ఇంకొక డిపార్టుమెంటుకు మధ్య సమన్వయము లేకపోవడంవల్ల ఇలాంటి లోపాలు జరుగుతున్నాయి. సంక్షేమ కార్యక్రమాలక్రింద బడిపిల్లలకు మధ్యాహ్నం ఉచిత భోజనాలుపెట్టే స్కీమువున్నది. 3,52,000 మంది బడిపిల్లలకు మధ్యాహ్నం ఉచిత భోజనం పెడతాము అంటున్నారు ఈసంవత్సరం బడ్జెటులో 2 లక్షల 84 వేల రూపాయలు కేటాయించారు. ఈసొమ్మును 3 లక్షల 52 వేలమంది విద్యార్థులకు పంచాలంటే ఒక్కొక్కరికీ సంవత్సరానికి 81 నయా పైసలు మాత్రమే వస్తుంది ఒక బడిపిల్లవానికి ఒక పూటకు 9 నయాపైసలు మాత్రం వుంటుంది. బడ్జెటు స్పీచ్‌లో ఒకపేరా సంక్షేమ కార్యక్రమాలగురించివున్నది మంచిదే, సంక్షేమకార్యక్రమాలు జరుగవలసినదే. కాని సంవత్సరములో 9 పూటలు, అవికూడ 9 నయాపైసలతో భోజన సప్లయిచేసే స్కీము ఇది దీనిని గురించి ఘనముగా చెప్పుకోవడము సమంజసంగాలేదు ఈస్కీము బడిపిల్లలను పాఠశాలలకు ఆకర్షించడానికి ఉపయోగపడుతుందా? పేదరికములోవున్న తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడానికి తోడ్పడు తుందా? ఇలాంటిదేమీ లేదని మనవి చేస్తున్నాను. ఇస్తే తగినంత financial sanctions యివ్వాలి. లేకపోతే దీనిని దురుపయోగంచేసేకంటే ఇంకొకస్కీముకు ఈసొమ్ము కెటాయిస్తే బాగుంటుంది.

మన ప్రభుత్వ Labour policy గురించి అనేకమందిసభ్యులు మనవిచేశారు చట్టాలను ధిక్కరించే సాంప్రదాయము మన ప్రభుత్వానికి వున్నది ప్రభుత్వమే ఇట్టి వ్యవహారాలు చేస్తుంటే ఏమొహం పెట్టుకొని private employees ను అడుగగలదని అడుగుతున్నాను ప్రభుత్వమే చట్టాలు ధిక్కరించడంవల్ల ప్రయివేటువారిని ప్రశ్నించడానికి నైతికహక్కును కోల్పోతున్నది ప్రభుత్వము క్రింద లక్షల సంఖ్యలో పనిచేసేవారిని NMR క్రింద treat చేస్తున్నారు చట్టముద్వారా వారికి రావలసిన హక్కులు, సౌకర్యాలు కలుగచేయడంలేదు అంతగా కావాలంటే continuity of service లేకుండా 2, 3 నెలలకొకసారి సర్వీసులలో బ్రేక్‌వున్నట్లు చూపిస్తారు ఇది ప్రభుత్వమువారు తెలిసిచేసేపని ప్రభుత్వమే ఈవిధముగా చట్టాన్ని ధిక్కరిస్తే ప్రయివేటురంగాన్ని ఏవిధముగా మందలించ గలుగుతుంది?

ఎరువుల పంపకములో దుబారా జరుగుతోంది నానియోజకవర్గములో కొత్తగూడెం తాలూకాలోని ఒకగ్రామములో 5 మంది రైతులకు ఎరువులు యివ్వలేదు కాని, వారు ఎరువులు తీసుకున్నట్లు ప్రభుత్వ రికార్డులో నమోదు అయింది ప్రభుత్వానికి వారు బకాయివున్నారన్నారు మొన్న special drive లో వారిని చెల్లిస్తారా, లేదా, లేకపోతే బండి, ఎడ్లను వేలంవేస్తామని ఒత్తిడితేవడం జరిగింది అడవి ప్రాంతాలలో అభివృద్ధికావాలంటే మిగతా ప్రాంతాలలోవలెనే సగం కంట్రిబ్యుషను ఇస్తేనే చేస్తామంటున్నారు. అడవిజాతి ప్రజలకు మిగతావారికీ ఏలాంటితేడా చూపించడంలేదు Contribution ఇవ్వాలనే నిబంధన అడవిజాతి ప్రజలకు వర్తింపచేయకూడదని మనవిచేస్తున్నాను

1-30 p.m. The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 2nd July, 1962.